24-5-63
25 నయాపైస

ఆంధ్రసచిత్రవార పత్రిక



పొదుపులోనే భద్రత వుంది
మీదీ, మీ దేశానిదీ కూడా!

ఉత్తరాలు

ముఖచిత్రం

మా అభిమాన తార కుమారి కృష్ణకుమారి ముఖచిత్రం చూడ ముచ్చటగా నున్నది.

ఓ. యస్. నాగేశ్వరరావు (అంబాజీపేట)

* * *

కుమారి కృష్ణకుమారి చిత్రం వివిధవర్ణ సమూహాములతోను— మిక్కిలి ఆకర్షణీయము గాను— వెలువడినది.

మీన నేత్రమును బోలు ఈమె కళ్ళు ఎన్ని సార్లు చూచినను ముచ్చట గొలుపుచున్నవి సుమా ! !

సి. హెచ్. రామమోహన్‌రావు (తాడేపల్లిగూడెం)

కథలు

శ్రీధర్ ఎక్స్‌పెరిమెంటల్ పిక్చర్‌లాగా, కథ లేకుండా హిట్టయ్యే హిందీ సినిమాలాగా, తెలుగు సాంఘికంలాగా, తమిళ పౌరాణికంలాగా హిట్టయ్యే 'తెలుగు' కథలు కొన్ని వాటిలో 'రెండు చక్రాలు' చేర్చవచ్చు.

'వాహన యోగం' పట్టిన తర్వాత, 'రెండు చక్రాల'పై ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆఫీస్‌కి వచ్చేసి, అచ్చయి, మమ్మల్నానందింప చేసిన ఆ కథకి ఇదే మా మెచ్చుకోలు. మిస్టర్వాకాటికి మా అభినందనలు తెలియజేయండి.

ఎం. వాణీశేషు, ఎం. వీణాశేషు (నూజివీడు)

* * *

'సత్యంవద' అనే కథ నాకు నిజంగా చాలా బాగుంది. జీవితంలో మనం ఆదర్శాల పేరిట ఒక టనుకుంటే, దానికి సరిగా వ్యతిరేకంగా ఫలితాలు కనబడుతాయి. ఇటువంటి వాస్తవికతను దృష్టిలో పెట్టుకుని పరితల సాకర్షించిన రచయిత శ్రీ న్యాయపతి రాజగోపాలంగారికి నా ధన్యవాదాలు.

లక్ష్మి (భువనేశ్వర్)

* * *

"రెండు చక్రాలు" రచయిత "మెమో" యొక్క ఏది.... పవర్ ఉంది చూశారు—అది చాలా చక్కగా మిగతా వాళ్ళకు తెలిపి అజ్ఞానులను జ్ఞానులుగా చేసినందులకు శ్రీ వాకాటి పాండు రంగారావుగారికి నా హృదయపూర్వకాభివందనములు.

తాత— సాంబశివరావ్ (కాకినాడ)

తెరమీద—తెరవెనుక

అభిమాన నటీమణి శ్రీమతి సావిత్రి గణేశ్ గారిని గూర్చి వి. విరాజీగారి ఇంటర్‌వ్యూ నన్నెంతో ఆకర్షించినది వారి నటన వర్ణనాతీతము.

బి. పి. వి. (విజయవాడ)


* * *

ఇటీవల 'తెరమీద—తెర వెనుక' శీర్షికలో పరిచయం చేసిన వ్యక్తు లందరి పేర్లు పూర్తిగా తెల్పి, 19—4—63 వ తేదీ సంచికలో సి. ఎస్. రావుగార్ని 'శ్రీ రావు' గారుగానే ఉంచి, ఆయన పూర్తిపేరు తెలుసుకోగోరే నాలాంటివారందర్ని నిరాశలో ముంచేశారు. ఇంకెప్పుడూ ఇలా చేయ కోరని ఆశిస్తాను.

పి. వె. రా. (నర్సయ్య అగ్రహారం)

చిత్తజల్లు శ్రీనివాసరావు ★

ప్రతి కుటుంబము కోసగలిగే ఒక ఉత్తమమైన టాల్కం పౌడరు!



పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

చల్లనైనది • సువాసనగలది • నవోత్సాహము కలిగించేది

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ కుటుంబములోని వారందరూ అన్ని కాలములలోను వాడదగిన ఉత్తమమైన టాల్కం పౌడరు. ఎండలు మండుతున్నప్పుడు మృదువైన, ఉపశమనము కలిగించే పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ రోజంతా మిమ్మల్ని సౌఖ్యముగా ఉంచుతుంది. ఉక్కగా ఉన్న వాతావరణములో చెమటను పీల్చే మరియు తేలికైన సువాసనగల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ రోజంతా మిమ్మల్ని సువాసన వెదజల్లుతూ, హాయిగా ఉండేలా ఉంచుతుంది! నేడే ఒక పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ డబ్బాను కొనండి — ఇప్పుడు ఇది 3 సైజులలో లభిస్తోంది!

చీస్‌బ్రో - పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపితము) JWT-P 1296

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం : **24—5—63**
శోభకృన్నామ సం॥ జ్యేష్ఠ మాసం॥ శుద్ధ॥ పాడ్యమి
సంపుటము : **55** సంచిక : **38**

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు .
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా రూ. 13.00 ఇతర దేశాలు . ఓడమీద Sea Mail రూ. 20.00. (విమానం ద్వార (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176 50. ఆస్ట్రేలియా 135.00.)

*

విడి ప్రతి : **25 న.పై.**
సంవత్సర చందా : **13-0-0.**

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-**1**



శ్రీ రేలంగి. (ఫోటో: ప్రభాకర్)

మనలోమాట

అనివార్యకారణాలవల్ల ముఖ చిత్రము పోటీ ఫలితాలు ఇప్పుడు ప్రచురించలేకపోతున్నాము. ఇవి జూలై 5వ తేదీ సంచికలో ప్రకటిస్తాము

*   *   *

'హిప్నాటిజమ్' వ్యాసం రచయిత శ్రీ వి. నటరాజన్ మనశ్శాస్త్రంలో యం.ఏ. పట్టభద్రులు వీరి మాతృభాష తెలుగు కాకిపోయినా కాలేజులో తెలుగే చదువుకున్నారు. వీరు వ్రాసిన మనశ్శాస్త్రానికి సంబంధించిన వ్యాసాలు మరికొన్ని ప్రచురిస్తాము

*   *   *

వనితాలోకంలో కొంచెం కొత్త రకం వ్యాసం ఒకటి వేశాము. ఈ అత్యవసర పరిస్థితిలో 'పెరటితోట పెంపకం' ఉపయోగకరంగా ఉండవచ్చు!

*   *   *

చాలామంది పాఠకులు రచయితల చిరునామాలు తెల్పమని ఉత్తరాలు వ్రాస్తున్నారు. చిరునామాలు తెల్పుటకు వీలుపడదు. కనుక, 'కేరాఫ్' మా చిరునామాకు పంపితే వాటిని రచయితలకు త్రిప్పి పంపుతాము


శ్రీ గుమ్మడి చదువుతున్న ఆంధ్ర సచిత్ర వారపత్రిక కొంచెం పాత సంచికేగాని ఫోటో అది వెలువడిన వారంలో తీయలేదు ! ఎందుకో గాని ఇంటర్‌వ్యూ జరుగుతున్నప్పుడు శ్రీ వెంకటేశ్వరరావుగారి చేతుల్లో ఆ సంచిక ఉండిపోయింది.

లోకంపోకడ



''కాంగ్రెస్ అధ్యక్షుల కోసం సమావేశాలు ఏర్పాటు చేసి, ఆయన మెళ్లో మాలవేసి, ఆయన గౌరవార్థం జరిగిన విందులు వినోదాలకు హాజరయి ఎ. పి. సి. సి లోని అధికార్లకు కోపకారణమయ్యావుట! నీ మీద తగినచర్య ఎందుకు తీసుకోకూడదో చెప్పు!''

విషయానుక్రమణిక



అమ్మయ్య! అది చచ్చిందిలే
అబ్బే! అదంతా ఉట్టి నటన!
మనదేశంలో కమ్యూనిస్టు ప్రమాదం
పెద్దన్నయ్య
కమ్యూనిస్టు పార్టీలో కుట్ర
పార్టీకి డాంగే నాయకత్వం
పార్టీలోని పెకింగు పక్షీయులు
ఛీ! ఛీ! మీరు నా కడుపున చెడబుట్టార్రా!
సామ్యవాదం
సోషలిస్టు

అభివృద్ధి పొందుతున్న ఔత్సాహిక నాటకరంగం!

పగలల్లా మండి ఎండిన భూమి చల్లబడి పోయింది. కాని, ఉక్కపోతూనే ఉంది. కాస్త యెక్కడో చెట్ల ఆకులు అట్లా కదులుతున్నట్లు కనిపిస్తున్నాయి అంతే! ఆ గాలి అప్పై నెక్కడో ఊగిసలాడక పోతే, కొంచెం కింద కొస్తే ఏమవుతుందో అన్నాడు శ్రీనివాస్, తల పైకెత్తి. అప్పటికప్పుడే పగటి వెలుతురు కనిపించకుండా పోతోంది. దట్టమైన చీకట్లు ముసురుకునే లోపలే, చందమామ చల్లటి వెన్నెల కిరణాలు భూమిమీదకు పాక్కుంటూ వస్తున్నాయి. ఆరుబైట కుర్చీల్లో కూర్చున్నాం. క్షణాల్లో నల్లటి మేఘాలు వంతులు వేసుకుంటూ వచ్చినాయి; చంద్రబింబంతో దోబూచు లాడుతున్నాయి. వెలుగు చీకట్లు తెరలు తెరలుగా వస్తున్నాయి. ఆకాశంలోకి చూస్తూ చినుకు—పడితే బాగానే ఉంటుంది అనుకున్నా. కాని, చూస్తూ చూస్తుండగానే మేఘాలన్నీ విచ్చిపోయి, అదృశ్యమయినాయి. వాటిని చూస్తూ, అతను నిరుత్సాహ పడిపోయాడు. అయితే మాత్రం యేం! హైదరాబాదులో ఓ సుగుణం ఉంది. పగలెంత ఎండ కాచినా సాయంత్రం అయ్యేటప్పటికి, వేడిగాడ్పు లుండవు. ప్రాణాలు తేరుకుంటాయ్. మేమిద్దరమూ ఎదరెదురుగా కూర్చున్నామే గాని, ఎవరి ఆలోచనల్లో వాళ్లమయిపోయినాము. అందులోనూ అతను ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్టు కూర్చున్నాడు. సంభాషణ ప్రారంభం చేద్దామనుకుని, ఈయేడు ఎండలు మహా మండిపోతున్నాయి అన్నా. 'ఏవి మండిపోలేదు కనుక,'' రాయిలాగ వచ్చిపడింది సమాధానం. ఏమి టివ్వాళ ఇట్లా ఉన్నాడని, అతని మొహంలోకి చూశా. 'అసలు ఆ మాట కొస్తే, ఏది తలుచుకున్నా, నాకు ఒళ్లు మండి పోతోం దనుకో' అన్నాడు తీవ్రంగా. ఇప్పుడే విషయం జ్ఞాపకం వచ్చిందీ అన్నాను. 'నేను ఏ విషయం మరిచేపోయాననీ?' అన్నాడు. ప్రారంభంలోనే ఏదో పొరపాటు వచ్చింది; మాట తప్పించి, అతని మనస్సు మరల్చుదామని అనుకున్నా.

అతనికి సర్దార్ వల్లభాయి పటేలంటే ప్రాణం. ఆయన—మాట ఎప్పు డెత్తినా, రెండు చేతులు జోడించి నమస్కారం చేస్తాడు. హిందూదేశం మొత్తానికి నాయకత్వం వహించి, బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోట్లాడుతూ, స్వాతంత్ర్యోద్యమం నడిపినవాడు గాంధీజీ అయితే, చిటికలో 'హైదరాబాదు రాష్ట్రం' ప్రజలకు విమోచన కలిగించినవాడు సర్దార్ పటేల్. మన ఆంధ్రులకు మద్రాసు వెళ్లటమంటే మంచినీళ్ల ప్రాయం. మరి హైదరాబాదు—ప్రయాణమంటే అమ్మ బాబో అనిపించేది. మద్రాసు మన దనుకుని మురిసిపోతూ ఉండేవాళ్లమే కాని మూడోవంతు 'మన వాళ్లు' యిక్కడ హైదరాబాదులో ఉంటే, యెంతో దూరంగానే ఉండిపోవాల్సివచ్చింది. ఆ ధర్మమా అంటూ, మొట్టమొదటిసారిగా ఇప్పుడు మనం అతి సన్నిహితుల మయ్యాం. 'నైజాం రాష్ట్రం ఎక్కటమంటే కూడా సులువయిపోయింది. ఇవన్నీ అప్పటి మాటలు. ఇప్పటి మాట సరేసరి! ఇంతకీ పటేల్ కాంస్య—విగ్రహానికి అసెంబ్లీ హాలు దరిదాపుల్లో, నాలుగు రాస్తాలు కలిసే, విశాలమైన స్థలంలో ప్రతిష్ఠాపన జరిగిన విషయం ప్రస్తావించా. శ్రీనివాస్ మొహం వెడల్పయింది. చిరునవ్వులు పెదిమలమీదికి ఇట్టే వచ్చి పడ్డాయి. ఆ మహానుభావుడు ఈనాడు ఉంటేనా, దేశం ఈ తీరుగా ఉండేదే కాదు. ఆయన కార్యశూరుడు. మాటలతో మనస్సులు నింపే రకం కాదు. నాలుగు పనులు చేసి చూపించి ఒక మాట మాట్లాడతాడు. మన దేశానికి అలాంటి నాయకులు అవసరం—కాని, ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే నాయకులు కాదు అంటూ మొదలు పెట్టాడు తీవ్రంగా. మాటవుతే తప్పించగలిగాను గాని, మనస్సు మరల్చలేక పోయానేమో! అతనివ్వాళ ఉద్రిక్తతలో ఉన్నట్టే కనిపించాడు. ఇట్లా కాదనుకుని ఇంకో విషయంలోకి తీసుకువెళ్లా.

కవిసామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణగారంటే అతనికి పెద్ద అభిమానమూ, గౌరవమూనూ. వారిమధ్య రాజధానీ నగరం విచ్చేసినప్పుడు వారిని అభినందించేందుకుగాను ఓ సభ జరిపారు. ఇంతకీ అభినందన యెందుకు! వారికి అయిదు వేల రూపాయల బహుమానం లభించింది. అయితే ఇది కేవలం 'మధ్యాక్కరలకు' ఇచ్చిందైనా, సాహిత్య ఎకాడమీవారు కవియొక్క సాహిత్య 'వ్యక్తిత్వం' మొత్తం అంతటినీ పరిశీలించి, బహుమతి నిర్ణయించారుట. తర్వాత భారత ప్రభుత్వ ప్రచార విభాగంవారు కవి సమ్మేళనం కూడా ఏర్పాటు చేశారు. ఈ సభలకు తప్పనిసరిగా హాజరయి, మొదటి నుంచి చివరిదాకా అతి శ్రద్ధగా తిలకించిన ప్రేక్షక మహాశయులలో శ్రీనివాస్ ఒకడు. విశ్వనాధవారి మాట ఎత్తేటప్పటికి అతనికి ఎక్కడలేని ఆనందం కలిగింది. కేంద్ర సాహిత్య ఎకాడమీ వారు విశ్వనాధవారికి ఈ బహుమతివ్వటం ఓ పెద్ద విశేషం కాదు. ఇలాంటిది, ఎకాడమీవారు ఎప్పుడో చేసి ఉండాల్సిందీ అన్నాడు. నిజమే కాని, ఈ బహుమతి వారి కెప్పు డిచ్చినా, నువ్వీమాట అంటావని నాకు తెలుసులే అన్నాను. అదీ నిజమే అని అతనూ ఒప్పుకున్నాడు.. ఢిల్లీ, కలకత్తా, అలహాబాదుల వంటి ప్రసిద్ధ నగరాల్లో అన్యభాషా కవుల ముందరే, మెప్పులు పొంది, తన వ్యక్తిత్వాన్ని, ప్రతి సాహిత్య ప్రక్రియలోనూ సుస్థిరంగా నెలకొల్పుకున్న ఈ కవి సామ్రాట్‌కు, ఈపాటి సన్మానం ఓ గొప్ప విషయం కాదని, అతని అభిప్రాయం. నిజమే మరి? ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు ప్రచురించిన పుస్తకాలను ఆవిష్కరిస్తూ, సత్యనారాయణగారే అన్నారు: 'నాకు 'పెన్షన్' అంటూ లేదు. దావర్థం పెన్ కలము, షన్ ఆగిపోవటం అన్నమాట అని. శ్రీనివాస్ నోరు మూతపడలేదు. ఆయన్ను గురించి చెప్పుకుపోతూనే ఉన్నాడు.

అది సరే గాని, అన్నట్టు మరిచేపోయినా, నాటకాలంటే జ్ఞాపకం వచ్చింది; 'నువ్వేమన్నా నాటకం రాశావా' అని అడిగా. లేదంటూ తల ఊపాడు. నువ్వేమో చూసిన నాటకా లన్నింటిని విమర్శ చేస్తూనే ఉంటావుగదా! ఏ విమర్శ రాసికండా ఓ చక్కటి నాటకం రాసి ప్రదర్శించరాదు? నీ మార్గదర్శకత్వ మేమిటో తెలుస్తుందీ అన్నాను. విమర్శించినవాళ్లంతా, గొప్ప నాటకాలు రాస్తారనుకోవటం పొరపాటు. చూచినవాటిలో బాగోగులు ఎత్తి చూపించటంలో ఆక్షేపణేముంటుంది. ఎన్నో నాటకాలు చూశాను. అన్నీ నచ్చుతాయా మరి అన్నివిధాల బాగున్న నాటకాలు, మచ్చుకు లేకపోలేదు. అయితే వాటి స్థాయి యింకా పెరగాలని మాత్రం కోరుకుంటూ ఉంటా; అంటూనే ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ ఎసోసియేషన్ల వారు ప్రదర్శించిన నాటకాల విషయం ప్రస్తావించాడు. నాలుగు రోజులపాటు చిన్నపాటి డిపార్టుమెంటల్ పోటీలు జరిగినాయి. ఆత్మీయులు, స్నేహితులు స్టేజిమీద ఉన్నప్పుడు చూడాలనే ఉబలాటంతో పిల్లలతో సహా, ప్రేక్షకులు విరగబడి విచ్చేశారు. ఉపన్యాసాలతోనూ, కులాసా కబుర్లతోనూ సరదాగా నాటకాలు సాగిపోయినాయి. ఔత్సాహకుల్ని యింకా ప్రోత్సహించేందుకుగాను బహుమతుల ప్రదానం కూడా జరిగింది. పగటిలో ఎక్కువ భాగం ఆఫీసు ఫైళ్లతో హెూరాహెూరి పోట్లాడుతూ, రాత్రుళ్లు కూడా చాలా భాగం మానసిక ఆందోళనలతో సతమతమయిపోయే ఈ ఉద్యోగస్థులు యీవిధంగా సాంస్కృతిక రంగంలోకి కూడా రావటం చాలా సంతోషం. వారి నాటకాల్లో పట్టుదల, వాకచక్యం, కళా—పిపాస బాగానే ద్యోతక మయినాయి. ఆర్థికంగా, ఈ ఎసోసియేషన్‌వారు యింకోరిమీద భారీ ఎత్తున ఆధారపడ నవసరంలేదని తెలుస్తోంది. ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకుని, ఉత్తమ నాటక ప్రదర్శనకృషికి పూనుకుంటారని ఆశించవచ్చు.

మొత్తంమీద శ్రీనివాస్ మామూలు ధోరణిలోకి వచ్చేసినట్టే కనబడ్డాడు. కోపతాపాలు సమసిపోయినట్టు గ్రహించి, ఏమి టిందాకా మండిపోతున్నాయన్నావ్! అన్నాను. పక్కున నవ్వి నాకు ఒళ్లు మండింది చెప్పద్దూ అన్నాడు. సమాచార శాఖ వారు, రెండు నాటకాల్ని రవీంద్ర భారతిలో ప్రదర్శించారుగా. వాటికి టిక్కెట్లంటూ పెట్టారు 2 రూపాయిలు, ఒక రూపాయి. ఈ టిక్కెట్టు అమ్మగా వచ్చిన డబ్బును రక్షణ నిధి కిస్తారుట! ఊళ్లో ఇన్ని సినిమాహాళ్లుంటే, అవన్నీ వదిలి పెట్టుకుని, యీ నాటకాలు చూడటానికి ఏ బుద్ధిమంతుడు వస్తాడంట! పోనీ, అంత రక్షణనిధి కివ్వాలని, విలవిల లాడిపోతుంటే పది రూపాయిలు, పదిహేను రూపాయిలు టిక్కెట్టు పెట్టి అదివరకు సినిమాతారలు వచ్చినప్పుడు చేసినట్టు 'అంటగట్టేసి' వసూలు చేశారా అంటే ఆ తెలివి తేటలూ లేవు. పోనీ, ఈ టిక్కెట్లయినా గట్టిగా అమ్మారా అంటే, అదీ లేదుట! ఇంకో భాగమేమిటంటే, ఈ నాటకాలకు తగిన ప్రచారగ పూజ్యం. అంటే రాసిందెవరో, వేసే దెవరో,

53—వ పేజీ చూడండి



“కాబూలీఖాన్” ఈస్టమన్ కలర్ చిత్రంలో హెలెన్.

అవీ - ఇవీ - అన్నీ

సెట్టుమీద “అనుబంధాలు”

“ఇదేమిటమ్మా! ఇట్లా వచ్చావ్! ఒక్కదానివే ఎట్లా వచ్చావమ్మా! అర్ధరాత్రి పూట.”

“నువ్వు గుడ్డివాడివైపోయావుగా తాతయ్యా! నేను లేకపోతే, నీ చేయి పట్టుకొని ఎవరు నడిపిస్తారు నిన్ను .... అందుకని ఎవరికీ చెప్పకుండా పారిపోయి వచ్చేశాను.”

“గుడ్డివాణ్ణా! .... నేనా! .... నా కళ్ళు శుభ్రంగా మూగా ఉంటేను ...., చూడు!”

“నిజంగా!”

“ఊఁ!”

“ఐతే ఎన్నివేళ్ళో చెప్పు.”

“నువ్వు నాక్కూడా మంచిపిల్లకని చూపుతావే అన్ని వేళ్ళు .... మూడు .... !!”

“ఇప్పుడు ....”

“భోజనానికి చూపుతావే అన్ని. ఐదు...”

“తాతయ్య గుడ్డివాడు కాదు .... మా తాతయ్య గుడ్డివాడు కాదు .... !”

“పిచ్చిపిల్ల .... కలగన్నావమ్మా!”

“ఊఁ! మరి నీకు రాలేదా తాతయ్యా కల...!”

“లేదమ్మా!”

“అయితే నన్ను మరిచిపోయావన్నమాట.”

“కాదమ్మా! అదికాదు .... కలలు నిద్రపోయే వాళ్ళకు వస్తాయి .... నువ్వెళ్ళిన తరువాత నేను నిద్రపోలేదు తల్లీ ....! రా తల్లీ! ఇటు రా! ... నీ తాతయ్యకొక ముద్దు పెట్టమ్మా .... !”

“ఊహూ! నిన్ను నేను ముద్దుపెట్టుకోను. నువ్వు మంచివాడివి కాదు. నన్ను నేడలో వదిలేసి, ఎప్పుడూ చూడ్డానికి రాలేదు కాని, నేను వచ్చిపోతే, ఏం చేసేవాడివి....”

“తప్పమ్మా! .... అలా అనకూడదు—నిజంగానే నీ తాతయ్య మంచివాడు కాదమ్మా! అన్నీ తెలిసే ఆయోమయంలో పడిపోయాడమ్మా .... ! సిరి సంపదలుంటే చాలు; సుఖపడతా అనుకున్నా! ఇక పేరాశకు తలొగ్గను. ఒక్క నిముషం కూడ కనుమరుగు కాకుండా కాపాడుకుంటాను తల్లీ నిన్ను ... ఎక్కడికి వెళ్తే అక్కడికి వెంటబెట్టుకు వెళ్తాను. పద తల్లీ .... !”

“ఎక్కడికి తాతయ్యా .... !”

“నాకు తెలిస్తేనా తల్లీ నీకు చెప్పడానికి—”

ఈ సన్నివేశం వాసవీ వారి “అనుబంధాలు” చిత్రంలోనిది. తాతయ్యగా గుమ్మడి, ఉమాబాలగా బేబి పద్మిని నటించారు. చిత్రంలో స్వయంగా తాతా మనుమరాలు అయినప్పటికీ ఒకరికొకరు సంబంధం తెలియకుండా రైలుపెట్టెలో దొరికిన బిడ్డను తీసుకువచ్చి పెంచుతుంటాడు బ్రతికిచెడ్డ ధర్మయ్య. ఏ లోటూ రాకుండా పెరిగే ఆ అమ్మాయిని ఆ వూరిలో దానధర్మాలలోనూ ఇతరత్రా పేరు—ప్రఖ్యాతులు గాంచిన యువతి పెంపకంనకు కోరగా, సిరిసంపదలుంటే చాలు; బిడ్డకు ఏ లోటూ రాదని భావించి ధర్మయ్య బిడ్డను ఆ

యువతికి ఇష్టం లేకపోయినా ఇస్తాడు. కళ్ళు లేని ముసలివాణ్ని అమ్మాయి చేయిపట్టి దారిని చూపిస్తుంది. ఉమాబాల చూస్తుంది. తాతయ్య జ్ఞాపకం వస్తాడు. అదే తలంపుతో ఆ రాత్రి నిద్రపోతుంది ఉమాబాల. కల వస్తుంది. లేస్తుంది. ఎవరికీ తెలియకుండా తాతయ్య దగ్గరకు వచ్చేస్తుంది.

ఉమాబాలను పెంపకంనకు అడిగిన యువతి ధర్మయ్య కూతురే. ఆ యువతికి తెలుసు ఉమాబాల కూతురని; ధర్మయ్య తన తండ్రి అని. ధర్మయ్యకు తెలియదు ఆ యువతి తన కుమార్తె యని, ఉమాబాల తన మనుమరాలని. ఉమాబాలకు ధర్మయ్య, ఆ యువతి ఏమయ్యేది తెలియదు— కాని, ధర్మయ్య దగ్గర మాత్రం చిన్నప్పటినుండి పెరుగుతూన్నందువలన తాతయ్య అని మాత్రం తెలుస్తుంది. ఉమాబాలకు తాతయ్యే సర్వస్వమూను ఈ విధంగా అనేక బిగువైన సన్నివేశాల్ని చిత్రీకరించారు

కొడైకెనాల్‌లో ఔట్‌డోర్

వాసవి యూనిట్ ఈ నెలాఖరులోగా కొడైకెనాల్‌లో సి. నారాయణరెడ్డి వ్రాసిన—

"నా పేరు సెలయేరు
నన్నెవ్వ రాపలేరు ... ;"

పాటను జగ్గయ్య, నాగరత్నంలతో చిత్రీకరిస్తారు. రచన— పిచ్చేశ్వరరావు; పాటలు— సి. నారాయణరెడ్డి, కొసరాజు, దాశరధి, సముద్రాల (సీనియర్), సంగీతం — యం. బి. శ్రీనివాస్, ఛాయ— వెంకట్; కూర్పు— రాజన్; స్టూడియో . వీనస్, దర్శకుడు— రామకృష్ణ (భరణి), నిర్మాత— కె. వెంకటేశ్వరరావు

ఈ చిత్రంలో గుమ్మడి, కృష్ణకుమారి రమణారెడ్డి, పద్మనాభం, చదలవాడ, కె. వి. యస్ శర్మ, సూర్యకాంతం, స్వర్ణ, బేబి పద్మిని మొదలగువారు నటిస్తున్నారు.

కొత్తచిత్రాలు ప్రారంభోత్సవం: కలవారి కోడలు

రఘురాం ఫిలింస్‌వారి ద్వితీయ చిత్రం "కలవారి కోడలు" ఈ నెల 9వ తేదీని నెప్ట్యూన్ స్టూడియోలో షూటింగ్ ప్రారంభించారు. 7వ తేదీని అరుణాచల స్టూడియోలో ఒక పాటను రికార్డుచేశారు. ఈ చిత్రంలో యన్. టి. రామారావు, కృష్ణకుమారి, చలం, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, మొదలగువారు నటిస్తున్నారు. సంగీతం . టి. వి. చలపతిరావు; ఛాయ : పి. నాగేశ్వరరావు, మాటలు : నార్ల చిరంజీవి, నిర్మాత—దర్శకుడు : కె. హేమాంబరధరావు, అసోసియేట్ ప్రొడ్యూసర్ అట్లూరి పూర్ణచంద్రరావు.


జూపిటర్‌లో బి. ఎ. సుబ్బారావు

జూపిటర్‌వారి తెలుగుచిత్రం "మర్మయోగి" ఈ నెల 10వ తేదీ న్యూటోన్ స్టూడియోలో షూటింగ్ ప్రారంభం అయింది. ఈ చిత్రానికి దర్శకుడుగా బి. ఎ. ఎస్. అధినేత, నిర్మాత, దర్శకుడు అయిన బి. ఎ. సుబ్బారావు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో తీస్తున్నారు.

ఈ చిత్రంలో యన్. టి. రామారావు, కాంతారావు, రమణారెడ్డి, ఎ. వి. సుబ్బారావు (జూ), లంకసత్యం, కుప్పురాజ్, కృష్ణకుమారి, లీలావతి మీనాకుమారి మొదలగువారు నటిస్తున్నారు.

కథ, మాటలు : ముద్దుకృష్ణ, సంగీతం : ఘంటసాల; ఛాయ : రహమాన్; దర్శకుడు : బి. ఎ. సుబ్బారావు.

నామరూపాలు - 2



ఈ వారం నామరూపాల్లో మూలరూపం 'వారసత్వం'లోనిది

పౌరాణిక చిత్రాలపై మోజు

ఎన్. ఎ. టి. వారి "సీతారామకల్యాణం", లలితా శివజ్యోతివారి "లవకుశ" చిత్రాలు ప్రజాదరణ పొందడంతో, నిర్మాతలు పౌరాణిక చిత్రాల వైపు పరుగెత్తున్నారు.

కీచకవధ

అజంతా ఆర్ట్స పిక్చర్సువారు "కీచకవధ" అను చిత్రాన్ని మహాభారతంనుండి చిత్రీకరించాలని స్క్రిప్టు వర్కు పూర్తిచేశారు

ఈ చిత్రంలో జి. వరలక్ష్మి, గిరిజ, కాంతారావు, నాగయ్య, హరనాథ్, చలం, మహంకాళి వెంకయ్య, రామకృష్ణ, నాగేశ్వరరావు, ఎ. వి. సుబ్బారావు(జూ), కుమారి శశికళ, విజయకుమారి, ఉదయచంద్రిక మొదలగువారు నటిస్తున్నారు. క్రొత్త నటులు యన్. గోపాల్, యన్. రామలింగయ్య, యు. కె. రాజులకు ఈ చిత్రంలో అవకాశ మిస్తున్నారు.

రచన : అనిశెట్టి; సంగీతం . పెండ్యాల; కళ : గోఖలే; ఛాయ : మర్లీ యిరానీ; స్టూడియోస్: విజయా, వాహినీ; దర్శకత్వం : సార్వభౌమ అండ్ అమానుల్లా.

శ్రీకృష్ణభక్తి

రచయిత అనిశెట్టి సుబ్బారావు "కృష్ణభక్తి" అనుపేరుతో మలయాళ చిత్రం "కృష్ణకుచేల" తెలుగులోనికి డబ్‌చేసి ఆంధ్ర ప్రజలకు సమర్పించనున్నాడు. యీ చిత్రంలో సి. యస్. ఆర్. కాంతారావు, కుమారి, తిక్కురిసి, కుచలకుమారి మొదలగువారున్నారు.

పూజాఫలం

శంభూ ఫిలింస్ వారు "పూజాఫలం" అనే సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్ర నిర్మాణం జోరుగా సాగుతోంది. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, జగ్గయ్య, సావిత్రి, జమున మొదలగువారు నటిస్తున్నారు. మాటలు: డి. వి. నరసరాజు; కళ : శేఖర్; సంగీతం : యస్. రాజేశ్వరరావు దర్శకుడు : బి. యన్. రెడ్డి సంగీత దర్శకుడు

—47 వ పేజీ చూడండి



మూలం: త్రివేణి అనువాదం: శర్వాణి

జ రి గి న క థ

ఆఫీస్ ఉద్యోగి కృష్ణమూర్తి, అతని తమ్ముడు రమేశ్ వైద్యవిద్యార్థి. భార్యపేరు శాంత. బాగా పెరిగిన చనువువల్ల రమేశ్ వదిన శాంతను వేళాకోళం చేయటం, కపటంలేని దురుసుతనంతో కూడిన ఆతని మాటలకు శాంత ఒక్కొక్కప్పుడు నొచ్చుకోవటం అలవాటు. శాంతకు తలనొప్పి బాధకలుగుతుంది. ఎన్నిమందు లిచ్చినా తగ్గదు చివరికి ఆమె ఆస్పత్రిలో మరణిస్తుంది. రమేశ్ పిచ్చిపట్టినంతగా ఆవేదన పొందుతాడు. అన్న బలవంతం మీద రమేశ్ బొంబాయిలో ఉంటున్న డా. శేషగిరి దగ్గరికి వెళ్తాడు.

....

7

శేషగిరి కాంపౌండర్‌ని తోడిచ్చి వాళ్లిద్దరినీ ఇంటికి పంపాడు. రమేశ్, ఆశా ఇంత తొందరగా ఇంటికి వస్తారని రత్న అనుకోలేదు. రాత్రి వంట పూర్తి చేసుకుని రేడియో వింటూ కూర్చుంది.

"అమ్మా ..... "

ఆశ గొంతు విని, రత్న: "ఏమిటి ఇంత తొందరగా వచ్చేశారు ?" అంది.

"ఆశకు అక్కడేమీ తోచలేదు. ఇంటికి వెళ్ళిపోదామంటే, వచ్చేశాం" అంటూ రమేశ్ అక్కడే ఉన్న ఓ కుర్చీలో కూర్చున్నాడు. ఆశ తన మరాఠీ స్నేహితురాలికోసమని పరిగెత్తింది.

రమేశ్ మౌనంగా కూర్చున్నాడు. ఆ నిశ్శబ్దతను భరించలేక రత్న:

"మీరు చాలా చిక్కిపోయారు" అంది.

"లేదు."

"నే నామాత్రం తెలుసుకోలేనా ఏం ? మీరు ఇక్కడినుండి వెళ్ళేలోపల మామూలుగా కావాలి."

"వీల్లేదు ! అసంభవం...." రమేశ్ గట్టిగా అరిచాడు.

రత్న చిరునవ్వు నవ్వింది.

"మనసుకు మించిందిలేదు. మనం అవుతుందనుకుంటేఅవుతుంది. కాదనుకుంటే కాదు.అంతే."

"నేను నమ్మను."

"మీరు కాబోయే డాక్టరు. ఇలా అన్నిటికీ వీల్లేదు; అబద్ధం అంటే ఎలా ? చనిపోతున్న రోగిలో కూడా ఆశాభావాన్ని రేకెత్తించడం మీ కర్తవ్యం. అలాంటప్పుడు మీ స్వవిషయంలోనే ఇలా నిరాశ చెందడం న్యాయంకాదు."

"నేను డాక్టర్ని కాను."

"నిజం ? నేను మైసూరు వచ్చినప్పుడు మీరు ఫైనల్ ఇయర్, ఎం. బి. లో ఉన్నారనే విన్నానే."

"నిజమే కాని, నేను ఇపుడు చదవటంలా. చదువు పూర్తి చేస్తానన్న నమ్మకం కూడా లేదు."

"ఏం ?"

"ఈ డాక్టరీ కేవలం వటన. బ్రహ్మ మనకు ఇవ్వని ఆయుష్షు మాత్రం ఏ డాక్టరూ పోయలేడు. ఈ వృత్తి, మందులూ, సర్జరీ — అంతా వట్టి బూటకం."

తన మాటలకు తనే ఆశ్చర్యపోయాడు రమేశ్. తను ఇన్ని మాటలు మాట్లాడింది తన స్నేహితుల ముందు కాదు. ఇంచుమించు అపరిచితురాలయిన స్త్రీ ముందు ! అతడికే ఆశ్చర్యంవేసింది. తనేనా ఇన్ని మాటలు మాట్లాడింది ?

"నిజంగా ?" అంటూ రత్న కళ్ళు పెద్దగా చేసుకుని నవ్వింది.

"నా మాటల్లో నమ్మకం లేదా మీకు ? ఉన్నదున్నట్టే చెప్పాను."

"నిజంగా ? కాని, ఇంత తొందరగా ఏ నిర్ణయానికి రాకండి."

"నే నలా తొందరపడి నిర్ణయానికి వచ్చే మనిషిని కాను. ఇది స్వానుభవంతో చెప్తున్న విషయం."

రత్న పరీక్షగా రమేశుడి వైపుకు చూసింది. పొడుగ్గా పెరిగాడు రమేశ్ నిజమే; కాని మొహంలో మునుపటి అందమూ, తీపి లేవు. మునుపటిలా తన డ్రస్సు విషయంలో శ్రద్ధకూడా లేదు. సరిగ్గా దువ్వుకోని ఉంగరాలజుట్టు నుదుటి మీదకు పడుతోంది. వయసుకు మించిన గాంభీర్యం అతడికి వింతకాంతి నిచ్చింది.

"అనుభవమా ! ఇంత చిన్న—వయస్సులో మీకెలాంటి అనుభవం ?"

"అనుభవానికి వయస్సే కావాలా ?" రమేశ్ ఎదురుప్రశ్న వేశాడు.

"ఎలాంటి అనుభవం అన్నది వయస్సునుబట్టే ఉంటుంది. ఇపుడు మీకు కాలేజి—అనుభవాలు తప్ప మరేమీ అయ్యే అవకాశంలేదు. కాని మీ నాన్నగారికి విషాదకరమైన అనుభవాలు అయి ఉండవచ్చు...."

"పొరపడుతున్నారు మీరు. చిన్న—వయస్సయినంత మాత్రాన విషాదకరమైన అనుభవాలు అయి ఉండరాదా? ఎందుక్కాకూడదు?...." ఉద్వేగంతో నోట మాటపెగల్లేదు రమేశుడికి.

"కాని......"

"దయచేసి ఈ విషయం ఇహ మాట్లాడకండి ప్లీజ్..." రమేశ్ బ్రతిమాలుకుంటున్నట్టు అన్నాడు.

రత్న మాట ఆపేసి అతనివంక చూసింది.

ఉద్వేగంతో అతడి మొహం ఎఱ్ఱబడింది. పెదిమలు అదురుతున్నాయి. అతడు ఇంత ఉద్వేగపడతాడని రత్న ఊహించలేదు.

"మిమ్మల్ని నొప్పించానా ? క్షమించండి" అంది రత్న పశ్చాత్తాపంతో.

"క్షమించాల్సినంత పెద్ద తప్పేమీ చెయ్యలేదు మీరు" అంటూనే రమేశ్ లేచినిల్చుని:

"అలా తిరిగివస్తాను" అంటూ బయటికి వెళ్లి

పోయాడు. రత్న అతని వెనుకనే గబగబా మెట్లు దిగి వచ్చి:

"మాట...." అంది.

చకచకా మెట్లు దిగుతున్న రమేశ్ వెనుదిరిగి ఏమిటన్నట్టు చూశాడు.

"మీకు ఈ ఊరి ట్రాఫిక్‌తో పరిచయం లేదు. ఒక్కొక్కసారు మేమే తికమకపడిపోతాం రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్త సుమండీ."

రమేశ్ మాట్లాడకుండా దిగి వెళ్ళిపోయాడు.

రత్న యోచనాక్రాంతురాలై ఇంట్లోకి వచ్చింది

రమేశుడి పరధ్యానాన్ని రత్న సూక్ష్మమైన కళ్ళు గమనించాయి. కనుకనే అతను వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండమని హెచ్చరించటం మరిచిపోలేదు.

అనవసరంగా అతడి మనసు నొప్పించానేమోనని బాధపడుతోంది రత్న మనసు. అలాగే కూర్చుండిపోయింది

ఆశా ఇంటికి వచ్చి పలకరించినపుడే ఆమె ఈ ప్రపంచంలో పడింది లేచి, ఆశకు అన్నంపెట్టి పడుకోబెట్టింది. తను పుస్తకం చేతికి తీసుకుని కూర్చుంది

రాత్రి తొమ్మిదిన్నర దాటినా, రమేశ్ రాక పోయేసరికి రత్న కంగారుపడింది.

తన మాటలతో అతడి మనస్సు అల్లకల్లోలమయి ఉంటుంది. ఇహ— ట్రాములు, బస్సులు తిరిగే ఆ మెయిన్‌రోడ్డు గుర్తుకొచ్చేసరికి భయంతో ఆమె హృదయం కంపించింది.

రమేశ్ ఇంకా ఇంటికి రాకపోవటానికి కారణమేమిటి ?

రత్న బాల్కనీలో నిల్చుని బయటకు చూసింది. రాత్రి తొమ్మిదిన్నర దాటినా, సందడి ఏమాత్రం తగ్గలేదు

ట్రాములూ, బస్సులు నిలకడ లేకుండా తిరుగుతున్నాయనిపించింది. రత్నకు ఎదురుగా ఉన్న మద్రాసీ హోటలులోని మేనేజర్ "పాన్" వేసుకుంటూ, కూర్చున్నాడు

రత్న లోపలికి వచ్చింది తను వచ్చిన అయిదు నిముషాల్లోనే రమేశ్ కూడా వచ్చాడు.

"అబ్బ, వచ్చారా ! మీరు ఎంతకీ రాకపోయేసరికి ఎంత కంగారుపడ్డానని..."

"కంగారెందుకు ?"

"ఈ ట్రాఫిక్ సందడీ అదీ మీకంతగా అలవాటులేదు "

"అంత సులువుగా నేను చావనులెండి."

మళ్ళీ మాటలు ఆ విషయం వైపుకే వెడుతున్నట్టు కనిపించింది రత్నకు. మాట మారుస్తూ:

"ఎందాకా వెళ్ళారు ?" అంది.

"మాతుంగా మార్కెట్‌కు వెళ్ళి వచ్చాను" అంటూ, జేబులోంచి బిస్కట్—ప్యాకెట్ తీసి:

"ఆశా ఏదీ ?" అన్నాడు.

"పడుకుంది."

"తరువాత ఇదివ్వండి."

రత్న ప్యాకెట్టు విప్పి రెండు బిస్కట్లు రమేశుడి కిచ్చింది

"ఆశకు బదులు ఇప్పుడు మీరు తినండి."

వద్దనలేకపోయాడు రమేశ్.

"భోంచేస్తారా?"

"డాక్టర్‌గారిని కూడా రానివ్వండి" అన్నాడు రమేశ్.

శేషగిరి రాగానే అందరి భోజనాలూ అయ్యాయి. శేషగిరి రమేశుడితో కబుర్లకు దిగాడు.

"ఏం చేస్తావయ్యా ఇకముందు ? వచ్చే సంవత్సరం పరీక్షకు కడతావా ?"

రమేశుడికి ఏ విషయమైతే అక్కర్లేదో, అదే విషయం మాటల్లోకి వచ్చింది.

"చూడాలి; నే నింకా ఏదీ నిశ్చయించుకోలేదు."

"ఒద్దులే. అదేం బెంగపెట్టుకోకు. కొన్ని రోజులు ఇక్కడ హాయిగా ఉండు. నేనూ మీ అన్నయ్యే అనుకో. నా పనుల ఒత్తిడివల్ల నేను నీతో ఎక్కువసేపు గడపలేకపోవచ్చు. కాని, రత్న ఉంటుంది. ఏం సంకోచమూ పెట్టుకోకు."

రమేశ్ ఏం చెప్పాలో తోచక ఊరుకున్నాడు.

శేషగిరి ఇక పడుకుందామనుకునేసరికి డోర్ బెల్ మ్రోగింది. తనే వెళ్ళి తలుపు తీశాడు. వాళ్ళతో మాట్లాడి లోపలకు వచ్చి:

"రత్నా! నేను డాంగే—ఇంటికి వెళ్ళివస్తాను. తలుపేసుకో" అని చెప్పి రమేశుడితో:

"పడుకోవయ్యా; నాకోసం కాచుక్కూర్చోకు" అని చెప్పి, తన మందులపెట్టె తీసుకుని వెళ్ళిపోయాడు

"నిద్రవస్తోంటే పడుకోండి" అంది రత్న.

"మధ్యాహ్నం బాగా నిద్రపోయానేమో; ఇప్పుడు నిద్రరావటంలా. మీరు పడుకోండి. డాక్టర్ వస్తే నేను తలుపు తీస్తాను."

రత్న వెళ్ళిపోయింది. రమేశుడు లైటు ఆర్పేసి బాల్కనీలో నిల్చుని నక్షత్రాలు లెక్కపెట్టసాగాడు

శేషగిరి వచ్చేవరకు అలాగే రాతిబొమ్మలా ఆకాశం వైపుకు చూస్తూ నిల్చున్నాడు రమేశ్. శేషగిరి రాగానే తలుపు తీసి తన గదికి వెళ్ళి పడుకున్నాడు. అతడి మనసు ఆలోచనలతో ఊగిపోతోంది.

"నేను ఎందుకు వచ్చానిక్కడికి ? ఊరు విడిచి పారిపోతే, మనసులో అగ్ని చల్లారుతుందా ? ఎంత పొరబాటు— ఆలోచనలతోనే తెల్లవారింది.

ఉదయం కాఫీ తాగేటప్పుడు శేషగిరితో అన్నాడు:

"నేను ఈ రోజు వెళ్ళిపోతాను."

బ్రెడ్డు తింటున్న శేషగిరి ఆశ్చర్యంతో తలెత్తి చూసి "ఏమిటీ ?" అన్నాడు.

"నేను.. ఊరికి వెళ్ళిపోదామని...."

"నిన్ననే వచ్చావ్, ఈ రోజు వెళ్ళిపోతావా?"

"ఆఁ."

"బొంబాయి చూడవా ?"

"ఏముంది చూడటానికి ? ఒకటే సందడి."

"నువ్వు ఇప్పుడప్పుడే వెళ్ళలేవు" ఖచ్చితంగా చెప్పాడు శేషగిరి.

"ఏం?"

"మళ్ళీ నేను వెళ్ళమనేవరకూ ప్రయాణం మాట తలపెట్టకు" — అంటూ వెళ్ళిపోయాడు శేషగిరి

రమేశ్ నిస్సహాయంగా రత్నవైపు తిరిగాడు. ఆమె ఏమీ మాట్లాడలేదు

"నేను వెడతాను."

"ఇంత త్వరగానా ? మీ కిక్కడ కష్టంగా ఉందా ?"

దీని కేమని జవాబు చెప్పాలో తోచలేదు రమేశుడికి.

"కష్టమనికాదు, నేను మీకంతా 'న్యూసె

-42 వ పేజీ చూడండి

నీ కోస మే ...

"ఏ. వి. కే."

నీ కోసమే నా జీవితం
నీ కోసమే నా గీతం
ఎచటనుండి వచ్చావో,
ఎపుడు మదిలో దూరావో,

ఎక్కడున్నా నీ తలపే,
ఎటు చూచిన నీ రూపే!
నీలాకాశంలో మేఘంలా,
పచ్చని బయల్లో పచ్చికలా,

పసిపాపల దరహాసంలా,
కనిపించే నీ కోసమే నా జీవితం.
నువ్వెలిగించిన ఈ జ్యోతి;
చిరకాలం వెలుగుతుంది.

ఈ జ్యోతికి ఆజ్యం నా ప్రేమే.
నీకోసమేసృజియించానొకలోకం
దుర్నీతి, అవమానం ఉండవు.
నిందలేని ఆ లోకం,

చూస్తేనే నీ కాశ్చర్యం.
ఈ లోకం కట్లు విదిల్చి,
నా లోకంలో వాలి,
స్వేచ్ఛావాయువులు పీల్చి,

కలసి ఉందాం, రా, రా,
నీ కోసమే ఈ గీతం.
నే చాచిన ఈ హస్తం
అందుకో వేవేగమె.

పెరటితోటల పెంపకం

శ్రీమతి కోట్ల సత్యనారాయణ

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా పెరటి తోటల పెంపకం యొక్క ప్రాధాన్యతనుగూర్చి పలువురు పెద్దలు ప్రతినిత్యం ప్రముఖ పత్రికలలో ప్రకటిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని, పెరటి తోట్ల పెంపకంలోని కొన్ని ప్రధాన పద్ధతులను ఈ క్రింద చిన్న వ్యాసంగా పొందు పరుస్తున్నాను. కాబట్టి సోదరీమణులెల్లరూ, తెలిసిన ధర్మం ఐనప్పటికీ పలుమార్లు తెలుసుకొనుటకు, సానుభూతితో చదివి సాధ్యమైనంత వరకు అమలుపరచి ఈ అత్యవసర పరిస్థితిలో ఆర్థికాభివృద్ధికి దోహదం చెయ్యగలరని ఆశిస్తున్నాను.

కుటుంబంలో ఏ ఒక్కరో పని చేయడం, మిగిలిన సభ్యులు అతనిపై ఆధారపడి జీవించి, ఆత్మగౌరవాన్ని కాపాడుకొంటున్నామని అనుకోవడం అనాదిగా మన దేశపు మధ్యతరగతి కుటుంబాలలో వస్తున్న ఆచారం. కాని, ఇప్పటి అత్యవసర పరిస్థితుల మూలంగా ప్రతిపౌరుడు జార, చోరత్వం వంటి సంఘ విచ్ఛిన్నకర శక్తులను చెలరేగనీయక, శరీర—కష్టమైన ఏ పని చేయుడానికీ ఆత్మగౌరవం పేరిట వెనుదీయక, పాటుపడి పనిచేసి తొలుత కుంటుపడిన తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని; తరువాత, దేశ ఆర్థిక పరిస్థితిని అభివృద్ధిపరచి, తద్వారా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రతిజ్ఞ పూనాలి.

ఈ పెరటి తోట్ల పెంపకంవలన విరామ కాలాన్ని సద్వినియోగపరచడమే కాకుండా, నిరుద్యోగ సమస్యను కూడా కొంతవరకు నిర్మూలించవచ్చును. దినంలో ఎక్కువభాగం ఇంటివద్దనున్నటువంటి స్త్రీలే పెరటి తోట్ల పెంపకంలో ప్రముఖ పాత్ర వహించాలి. ముఖ్యంగా మన దేశంలో మధ్యతరగతి కుటుంబాలలోని స్త్రీలు, అష్టైశ్వర్యాల ననుభవించే అగర్భ శ్రీమంతులకు, పొట్ట చేతపట్టుకొని, పది వీధులు తిరిగే పేదవారికి మధ్య, ఆత్మగౌరవం పేరిట అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. అటువంటివారు గౌరవంగా, గుట్టుగా పెరటిలో పనిచేసుకొనుటకు వీలుగా ఈ పథకాన్ని వ్యాసరూపంగా రూపొందించాను.

పగలంతా, పురుషులు పాటుపడి "కూడు" సంపాదిస్తారు; పెరటి తోటలో స్త్రీలు శ్రమపడి, కూర సంపాదించాలి. ఈ ప్రయత్నంలో స్త్రీలు, పిల్లలు, పురుషులు తమ విరామ కాలాన్ని వ్యర్థంచెయ్యక సద్వినియోగంచేసి తోడ్పడవచ్చును. స్త్రీలు తమ నిత్యగృహకృత్యాలు నెరవేర్చుకొన్న వెనుక, అనవసర ప్రసంగాలకు అవకాశమివ్వక పెరటి తోట్ల పెంపకమునకు తమ అమూల్య కాలాన్ని అంకితం చేసిన, లక్ష్మి లేకపోయినా విశ్రాంతిగా బ్రతికే భాగ్యాని కనువుగా ఆర్థిక దుస్థితిని తొలగించుకొనవచ్చు ననుటలో అతిశయోక్తి లేదు.

అంగడిలో కొన్న కూరగాయలు అప్పటికప్పుడు తెచ్చిన తాజా సరుకు కాకుండా, వాడిపోయినవి కూడా లభ్యమగుట కద్దు. పెరటిలో పెంచుకొన్నట్లైతే ఎప్పటికప్పుడు కోసి వండుకొనడానికి వీలుగా శుద్ధిగా ఉంటుంది. పైగా స్వయంగా పండించి తినే దానిలో ఉన్న సంతోషం, తృప్తి కొనుక్కుతిన్న కూరగాయలవలన కలుగక పోవచ్చునని చెప్పడానికి సందేహంలేదు. ఒక వ్యక్తికి దినం ఒక్కంటికి 24 తులాల కూరగాయలు అవసరం. అందులో ప్రోటీను—పదార్థాలు గల తోటకూర లాంటి ఆకుకూరలు 10 తులాలు అవసరం. ఎముకుల నభివృద్ధిచేసి మనిషి బాగా పెరుగుట కవకాశం కల్పించును. అనుకోని వేళల్లో అతిథి అభ్యాగతులొచ్చినపుడు బజారు కెళ్ళాలన్న బాధ

కుటుంబానికి ఒక సంవత్సరానికి సరిపోయే

దొడ్డి | నిమ్మచెట్లు | మునగచెట్లు | బావి

మొదటి ప్లాటు **మొదటి భాగం** జూన్ నెల మొదటి తేదీ— వంగ నాటాలి. అక్టోబరు నెల మొదటి తేదీ— క్యాబేజీ. ఫిబ్రవరి నెల మొదటి తేదీ— వంగ	**రెండవ భాగం** జూన్‌నెల పదిహేనవ తేదీ— వంగ. అక్టోబరునెల పదిహేనవ తేదీ— క్యాబేజీ. ఫిబ్రవరి పదిహేనవ తేదీ— వంగ.
రెండవ ప్లాటు **మొదటి భాగం** జూన్ మొదటి తేదీ— బెండ నాటాలి. అక్టోబరు మొదటి తేదీ— టొమేటో ఫిబ్రవరి మొదటి తేదీ— బెండ.	**రెండవ భాగం** జూన్, పదిహేనవ తేదీ— బెండ. అక్టోబరు, పదిహేనవ తేదీ— టొమేటో. ఫిబ్రవరి, పదిహేనవ తేదీ— బెండ.
మూడవ ప్లాటు **మొదటి భాగం** జూన్ మొదటి తేదీ— రేడిష్ ఆగస్టు మొదటి తేదీ— ఫ్రెంచి బీన్సు అక్టోబరు మొదటితేదీ— కాలీఫ్లవర్. ఫిబ్రవరి మొదటి తేదీ— పొటాటో.	**రెండవ భాగం** జూన్ పదిహేనవ తేదిన— రేడిష్. ఆగస్టు పదిహేనవ తేదిన— ఫ్రెంచి-బీన్సు. అక్టోబరు పదిహేనవ తేదిన— కాలీఫ్లవర్. ఫిబ్రవరి పదిహేనవ తేదిన—పొటాటో.
నాల్గవ ప్లాటు **మొదటి భాగం** జూన్ మొదటి తేదీ— ఉల్లి (Onions) జనవరి మొదటి తేదీ— మిరప.	**రెండవ భాగం** జూన్ పదిహేనవ తేదీన— ఉల్లి జనవరి పదిహేనవ తేదీ— మిరప.
ఐదవ ప్లాటు **మొదటి భాగం** జూన్ మొదటి తేదీ— చిక్కుడు పాదు. ఫిబ్రవరి మొదటి తేదీ— పొట్ల పాదు	**రెండవ భాగం** జూన్ పదిహేనవ తేదీ— చిక్కుడుపాదు. ఫిబ్రవరి పదిహేనవ తేదీ— పొట్ల పాదు.

లేకుండా, ఆనెద్పాంధవునిలా ఆదుకొంటాయ్; అన్ని వేళల్లో అక్షయంగా. శాస్త్రరీత్యా చెట్లు బొగ్గుపులుసు—వాయువు పీల్చుకొని ప్రాణవాయువుని విసర్జిస్తూ ఉంటాయ్; కాబట్టి ప్రాణవాయువు కోసం పార్కులకు షికారు పోకుండా సులభంగా పెరట్లోనే పొందవచ్చును. పై ఫలితాల నన్నిటిని పరిశీలించి పెరటి తోట్ల పెంపకాన్ని ప్రోత్సాహిస్తారని ఆశిస్తున్నాను.

పెరటి తోట్ల పెంపకానికి కావలసిన పనిముట్లు పార, గడ్డపార, వాటర్-కేన్, మందులు చల్లడానికి చిన్న సీసావంటి ప్లాస్టిక్ స్ప్రెయరు ఉంటే చాలు ఈ వస్తువులు చౌకగా బజారులో దొరుకును.

తోట పెంచేముందు కొన్ని ముఖ్య సూత్రాలను గమనించాలి: (1) మొదట శీతాకాలంలో పండే క్యాబేజీ, కాలీఫ్లవర్, నూల్‌కోల్ మొదలైనవి, తరువాత వేసవిలో కాచే బెండ, వంగ, మిరప మొదలైనవి, అటుపిమ్మట సంవత్సరం మొత్తమ్మీద ఎప్పుడు వేసినా పెరగలిగిన తోటకూర, మెంతికూర, బచ్చలికూర మొదలైనవి మరియు వాటి పంటయొక్క కాల పరిమితితో ఒక లిస్టు తయారు చేసుకోవాలి.

(2) ఏయే పంటలు ఏయే ప్లాటులలో వేస్తామో తిరిగి ఆ యా పంటలు ఆ యా ప్లాటులలో వెన్వెంటనే వేయరాదు. అలా వేసిన యెడల, ముందు పంటకున్నటువంటి జబ్బు, తరువాత వేసిన అదే జాతి పంటకు అంటే అవకాశముంది. వంగతోట వేసిన వెనువెంటనే అదే ప్లాటులో వెనువెంటనే మరల వంగ గాని, అదే జాతికి చెందిన టొమేటో గాని, వేయకుండా రెండింటికి మధ్య బెండలాంటి మరే ఇతరజాతి పంట వేసినా, మొదటి పంటకున్న జబ్బు బెండకు అంటడానికవకాశంలేదు. తదుపరి మూడవ దఫా మళ్ళీ వంగ వెయ్యవచ్చును.

(3) రోజూ ఒకే కూర తినకుండా, రోజు కొక రకమైన కూర తినడానికి వీలుగా, ఉన్న పెరటినే విస్తీర్ణమునుబట్టి విభాగాలు చేసి, వివిధ రకాలైన కూరగాయుల చెట్లు నాటాలి. అలా నాటినప్పుడు స్థలం ఖాళీగా ఉండకుండా, సంవత్సరం మొత్తం మీద పంట పంటకు ఇంటికొచ్చేవిధంగా పథకాన్ని రూపొందించుకోవాలి. ఒక సెంటు భూమిని నాలుగు భాగాలుగా చేసి, మొదటి భాగంలో జూన్‌నెల మొదటి తేదిన వంగ నాటామనుకోండి; రెండవభాగంలో అదే వంగ పదిహేను రోజుల తరువాత నాటాలి. అలా నాటితే, మొదటి భాగంలోని పంట పదిహేను రోజులు తినే లోపుగా రెండవ భాగంలోని పంట పంట—కందివస్తుంది. అలాగే మూడు నాలుగు భాగాలలో కూడా ఒకదాని తరువాత ఒకటి పదిహేను రోజుల వ్యవధిలో నాటితే, పదిహేనురోజుల వ్యవధిలో ఫలసాయా నన్నుభవించవచ్చును. అయితే చివరి రెండు భాగాలు నెల, నెలా పదిహేను రోజులు ఖాళీగా ఉండే అవకాశముంది గనుక మొదటి భాగంలో వంగ వేసినపుడే అనగా జూన్ మొదటి తేదినే, మూడు నాలుగు భాగాలలో నెల, నెలా పదిహేను రోజుల్లో పంటకొచ్చే పరిమితి గల తోటకూర లాంటి ఆకుకూరలు వేయవచ్చును. పై వంగ పంటను మూడునుండి నాలుగు మాసాల వరకు ఉంచి తరువాత బెండలాంటి వేరే జాతి పంట తిరిగి పై చెప్పిన నిష్పత్తిలో పదిహేనురోజుల వ్యవధి నిస్తూ వేసుకొనవచ్చును.

(4) పాదులు వేసినపుడు, పాదుల నీడ మొక్కల పై పడి, కిరణ—జన్య—సంయోగక్రియ పరికట్టే అవకాశంముంది కనుక పాదులు పెరటి మధ్యలో వేయ్యకుండా, పక్కా పందిళ్ళలో దక్షిణదిశగా వేసుకోవాలి అలాగే ఉత్తర దిశగా మునగ, నిమ్మ కరివేపాకు చెట్లను వేసుకోవాలి.

(5) నల్లమట్టిలోనైతే, నాలుగు రోజుల కొకసారైనా నీళ్ళుపోయాలి. ఇసుక—నేలలైతే ప్రతి దినం నీరుపెట్టవలసి ఉంటుంది. బావి ఉన్న పెరళ్ళలో పెంచడం చాలా సులభం వారాని కొకసారైనా సెలవుదినములలో ఇంటిల్లిపాది గడ్డపారతో గొప్పుత్రవ్వి కలుపు తీయటం మంచిది. ఎరువులు ఉపయోగించటం, తెగుళ్ళ మండి కాపాడటం కూడా ముఖ్యం.

పెరటి తోట్లను పెంచడానికి పూనుకొన్న వారంతా పై విషయాలను దృష్టిలో పెట్టుకొని, పెరటిలో ఉన్న స్థలాన్ని, ఇంట్లో ఉన్న మనుష్యులను బట్టి ఒక పథకాన్ని తయారుచేసి అట్టకంటించి గోడకు పెట్టుకొని పథకం ప్రకారం పెంచాలి. ఒకమనిషి కి సంవత్సరానికి రెండు హండ్రెడ్వేటుల కాయకూరలు కావలెను. రెండు హండ్రెడ్వేటుల కూరగాయులు పెంచటానికి రెండు సెంట్ల భూమి కావలెను. చిన్న పిల్లలైతే, ఇద్దర.పిల్లలకు రెండు హండ్రెడ్వేటుల కూరగాయులు సరిపోతవి. కాబట్టి నేను ఈ క్రింద ఐదుగురు సభ్యులు గల కుటుంబానికి సంవత్సరానికి సరిపోయే కూరగాయలు పండించడానికి 10 సెంట్ల విస్తీర్ణం తీసుకొని ఒక నమూనా పథకం రూపొందించాను. పాఠకులు పరిశీలించి, వారివారి కుటుంబాలకు సరిపోయే పథకాలను వారి పెరటి తోట విస్తీర్ణాన్నిబట్టి రూపొందించి అమలుచేసి ఆర్థికాభివృద్ధిద్వారా అత్యవసర పరిస్థితి నెదుర్కొని దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు పూనుకోవాలని కోరుతన్నాను. ★

కూరగాయల పెరటితోట పథకము

మునగ చెట్లు	కరివేపాకు చెట్లు	నీళ్ళగది
మూడవ భాగం జూన్ మొదటి తేది— మెంతికూర. జూలై మొదటి తేది— వంగ నవంబరు మొదటి తేది— క్యాబేజి. మార్చి మొదటి తేది— వంగ.	నాల్గవ భాగం జూన్ మొదటి తేది— తోటకూర. జూలై పదిహేనవ తేది— వంగ. నవంబరు పదిహేనవ తేది— క్యాబేజి. మార్చి పదిహేనవ తేది— వంగ.	
మూడవ భాగం జూన్ మొదటి తేది— కొత్తిమీరి. జూలై మొదటి తేది— బెండ. నవంబరు మొదటి తేది— టొమేటో. మార్చి మొదటి తేది— బెండ.	నాల్గవ భాగం జూన్ మొదటి తేది— చుక్కకూర. జూలై పదిహేనవ తేది— బెండ. నవంబరు పదిహేనవ తేది— టొమేటో. మార్చి పదిహేనవ తేది— బెండ.	
మూడవ భాగం జూన్ మొదటి తేది— చుక్కకూర. జూలై మొదటి తేది— రేడిష్. సెప్టెంబరు మొదటి తేది—ఫ్రెంచి-బీన్సు నవంబరు మొదటితేది— కాలీఫ్లవర్. మార్చి మొదటి తేది— పొటాటో.	నాల్గవ భాగం జూన్ మొదటి తేదీ— మెంతికూర. జూలై పదిహేనవతేది— రేడిష్. సెప్టెంబరు పదిహేనవ తేది— ఫ్రెంచి -బీన్సు. నవంబరు పదిహేనవ తేది— కాలీఫ్లవర్. మార్చి పదిహేనవ తేది— పొటాటో.	
మూడవ భాగం జూన్ మొదటి తేది— తోటకూర. జూలై మొదటితేది— ఉల్లి (Onions) ఫిబ్రవరి మొదటి తేది— మిరప.	నాల్గవ భాగం జూన్ మొదటి తేది— కొత్తమీరి. జూలై పదిహేనవ తేది— ఉల్లి. ఫిబ్రవరి పదిహేనవ తేది— మిరప.	
మూడవ భాగం జూన్ నెల మొదటి తేది— మెంతికూర. జూలై నెల మొదటి తేది—చిక్కుడు పాదు. మార్చినెల మొదటి తేది— పొట్ల పాదు.	నాల్గవ భాగం జూన్‌నెల మొదటివ తేది— బచ్చలికూర జూలై పదిహేనవ తేది— చిక్కుడుపాదు. మార్చి పదిహేనవ తేది— పొట్లపాదు.	

దేశ రక్షణకై ఆయుధాలు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!

"జరగని హత్య"

పోలీస్ ఛీఫ్ సైమన్ మేరిం- ఆల్వా. (సేయోపాలో- బెజిల్)

ఆడియా పోర్స్ డాసెల్వా పోలీసుల మనశ్శాంతిని పోగొట్టే దుండగీళ్ల జాతికి చెందినవాడు. అతని పేరు చెబితే చాలు, పోలీసులు కళ్లు—మలుపుకు తిరిగేవారు. ఆరేళ్ల క్రితంనుంచి డాసెల్వా దొంగతనాలు, దోపిడీలు మా శాఖని ఎన్నడూ పని లేకుండ కూర్చోపెట్టలేదు. అలా అని ఎన్నడూ అతను పెద్ద పెద్ద దోపిడీలు చేసేవాడు కాదు. కానీ వె(రెత్తేలా ఎప్పుడూ మా చుట్టుపక్కల అతని గొడవ, అతని దోపిడీలే వినబడేవి. చిటుక్కు మనేలోగా ఏదో చిన్న దోపిడీ చేసి, చక్కా పోయే వాడు

డాసెల్వాకున్న మంచి బుద్ధుల్లో తాగు డొకటి. తన బాధనీ, స్థితిగతుల్నీ మర్చిపోదామని తాగేవాడే కాని, ఆనందానికి, తన ఔన్నత్యానికి గర్వపడి తాగే వాడు కాదు. అలా అని ఎంత తాగినా, వంటిమీద స్పృహ పోయేది కాదు కళ్లు మాత్రం తమ పని అతి నేర్పుగా చూసుకు, చేసుకుపోయేవి.

పెర్నాంబుకో (ప్రావిన్స్) లో ఎక్కడా కాంటిన్ లలో ఓ కాంటిన్‌లో డాసెల్వా ఓ రాత్రి మకాం వేశాడు చౌక రకం సారా పీక మొయ్యా పట్టించాడు. మా (బెజిల్ సారాలు ఎంత చౌక రకం అయినా నిషాలో మాత్రం తక్కువేమీ ఉండవు అంత తాగినా, డాసెల్వా కళ్లు మాత్రం కాంటిన్ మొత్తాన్ని కావలా కాసి, ఓ మూల కూర్చునున్న ఓ చెరుకు— వ్యాపారిని పసికట్టాయి. అదే సమయానికి ఆ వ్యక్తి (బాందీబుడ్లు ఖాళీచేసి, వంద (కూసిరో నోట్లు చెల్లించి, (బేవ్‌మని (తేన్చి లేచాడు. బాకన్ అనే సారా—మైకంలో ఉన్న డాసెల్వా అతన్ని గమనించాడు. చెరుకు—వ్యాపారి కాంటిన్ దాటి తూలుతూ, తూగుతూ, తత్వం-పాట పాడుకుంటూ చెరుకుతోట వెంట నడక (ప్రారంభించాడు. అప్పుడు అర్ధరాత్రి రెండు దాటింది. డాసెల్వా అతన్ని వెంబడించి తోట—మధ్య భాగానికి వచ్చేసరికి అటూ టూ చూసి, ఎవ్వరూ చూడడం లేదని నిర్ధారణ చేసుకుని తన చేతిలో సిద్ధంగా ఉన్న ఆయుధంతో అతని నెత్తి చిల్లి పడేలా ఒక్కటి వేశాడు. ఆ దెబ్బతో, ఆ వ్యక్తి ఎగిరి, పంట కాలవలో పడ్డాడు. డాసెల్వా ఆనందంతో గంతులు వేసి, అతని జేబులు తనిఖీచేసి, 700 (కూసిరో నోట్లు స్వాధీనపరుచుకున్నాడు.

చేతికి చిక్కిన అదృష్టాన్ని జారిపోకుండా, ఎగ పం-దోసుకుంటూ పొలాలు దాటి ఊళ్లోకి జేరే రోడ్డు మొదటికి వచ్చేసరికి ఎక్కణ్ణుంచో ఓ గట్టిదెబ్బ అతని బుర్రమీద పడింది.

*   *   *

దెబ్బకి స్పృహతప్పి—పడి తిరిగి స్పృహ వచ్చి లేచేసరికి మిట్టమధ్యాహ్నం అయ్యింది. బుర్ర గింగిరాలు తిరిగింది. గతరాత్రి (తాగిన చౌక రకం సారా—నిషా ఎగిరిపోయింది. డాసెల్వా ఉలిక్కిపడి లేచి, బుర్ర తడుముకున్నాడు. ఒళ్ళంతా బురద, మట్టి, తలమీంచి కారి, ఎండిన నెత్తురులో జుట్టు అట్టలు కట్టింది. డాసెల్వా గమ్మున జేబులు చూసుకున్నాడు. పరాయి నెత్తి కొట్టి సంపాదించిన 'కష్టార్జితం' జేబులో లేదు. అతని నెత్తి కొట్టి, మరొకడు తన కష్టార్జితం చేసుకున్నాడు. డాసెల్వా ఓ క్షణకాలం మూగ—బాధ అనుభవించాడు.

ఆనాడే ఆ చెరుకు—వ్యాపారి నా దగ్గరకు వచ్చి జరిగిన సంగతంతా ఫిర్యాదు చేశాడు. కానీ అతనెవర్నీ అనుమానించలేదు. చివరికి డాసెల్వా పేరు కూడా నాకు గుర్తు చెయ్యలేదు. అన లతనా సమయానికి బాగా తాగిన మైకంలో ఉండడంవల్ల జరిగిన ఏ విషయాన్ని క్షుణ్ణంగా గుర్తుంచుకోలేక పోయా డనుకుంటాను.

*   *   *

డాసెల్వా లేచి ఒళ్లు దులుపుకున్నాడు. జరిగినదంతా, క్షణంలో అవగాహన చేసుకుని కథాశేషం కోసం గంతులు వెయ్యక, అట్టే ఊరుకున్నాడు డాసెల్వా మాకు చిరపరిచితుడైనా నా కెందుకో తనిమీదకు గమ్మున అనుమానం పోలేదు. ఈ సంఘటన మామూలుగా అతను చేసే దొంగతనాల పద్ధతిలో లేకపోవడమే కారణం అనుకుంటాను. (తాగుడువల్ల మనిషికి కలిగే ఉత్తేజాన్ని, ధైర్యాన్ని నే నంతగా ఊహించలేదు ఈ కేసు అలాగే రూపుమాసిపోయింది.

1954 వ సంవత్సరంలో డాసెల్వా ఓరోజు నా టేబులు వద్దకు వచ్చాడు అతను స్వయాన్న నన్ను చూద్దామన్న కోర్కెతో రాలేదు. ఒక పోలీసు ఉద్యోగి అతని మెడ పట్ట నెట్టుకువచ్చాడు

డాసెల్వా పెర్నాంబుకో (నగరంలో) ఒక కలవారింటి మేడలో పడి, తనకు కావలసినవన్నీ ఎంచుకుని, మూట కట్టుకున్నాడు. సుమారు పదిహేను వేల (కూసిరోస్ ఖరీదు-చేసే నగలూ—న(టా మూట—కట్టుకుని, హాలివుడ్ సినిమాల్లో హీరో లాగా కిటికీలోంచి ఎగిరి ఓ గంతువేసి, అదృష్టం కొద్దీ తిన్నగా ఆ కిటికీ కింద బీటుకాస్తూ నిలబడ్డ పోలీసు భుజాలమీద జేరాడ . పోలీస ఓ త్రుటికాలం కొయ్యబారి, అంతలోనే తేరుకుని ఆనందంతో డాసెల్వాని వాటేసుకుని నా దగ్గరకు లాక్కొచ్చాడు. డాసెల్వా మీద అంతకు (కితం మేము చేసిన దర్యాప్తులు, బుజాన్నైన కేసులూ కలబోసి అతని తల రుద్దాము. పర్యవసానంగా అతని కో ఆరేళ్ల శిక్ష పడింది. హత్యానేరంవల్ల జైల్లో ఉంటున్న జోస్ స్పైమో అనే అతనితోపాటు పెర్నాంబుకో పెనిటెన్షియరీలో డాసెల్వాని పెట్టారు.

డాసెల్వాని పట్టి, ఆరేళ్లపాటు జైల్లో పెట్టాము కనుక, ఈ ఆరేళ్లపాటు అతని ఫైలులో ఇంకేమీ కాగితాలు పెరగవని నేను నిబ్బరంగా గాలి పీల్చాను.

డాసెల్వా, అతని కొత్త సావాసగాడు జోస్ స్పైమో, పాత స్నేహితులేననీ, ఒకే ఊళ్లో పుట్టిన వాళ్లనీ, ఎక్కడా—(ప్రాంతం నుంచి వచ్చిన వారేననీ, ఒకే గురువుకి శిష్యులనీ, ఒకే కల్లం గళ్లకూ, "ఇళ్లకూ" తిరిగేవారనీ నాకు తెలిసింది

జోస్ స్పైమో హత్యానేరం(కింద పదిహేన సంవత్సరాల శిక్ష అనుభవించడానికి చేరాడు

వేరే పనిలేక, వాళ్లిద్దరూ మరింత ఆప్తులై పోయారు. ఒకానొక రోజుల్లో వాళ్లు చేసిన ఘన మైన నేరాల వివరాలూ, కొమ్ములుతిరిగి పోలీసువాళ్ల కళ్లల్లో కారం జల్లి తప్పించ కున్న సంఘటనలూ చెప్పుకోసాగారు. ఒకళ్ల విష యాలు మరొకళ్లతో చెప్పుకుని బుజ్జగించు కునేవారు. చిన్నతనం రోజుల్నుంచి పెద్ద పేరికం రోజుల వరకూ రోజుల తరబడి చర్చించు కునేవారు. రాత్రీ పగలూ విసుగూ విరామం లేకుండా, అతి హాయిగా వాళ్ళు జైలు—జీవితం గడపడానికి అలవాటు పడిపోయారు

ఆనాడు జులై 1955 వ సంవత్సరం

డాసెల్వా తనొక రోజు చేసిన దోపిడీ గురించి (ప్రారంభించి—ఆనాడు ఆ చెరుకు—వ్యాపారి—తల మీద బాది ఏడువందల (కూసిరోలూ స్వాధీన పరుచుకున్న సంగతి చెప్పాడు.

మిగతా కథ లన్నిటికన్నా జోస్ ఈ కథ చాల (శద్ధగా విన్నాడు. కుతూహలంగా కొన్ని (ప్రశ్నలు వేసి, చివరికి బొటబొట కన్నీరు కారుస్తూ డాసెల్వాని కౌగలించుకుని "అయ్యో ! నన్ను క్షమిస్తావా" అని భోరున ఏడ్చేశాడు.


"అదేమిటి ? మధ్య నిన్నెందుకు క్షమించడం' అన్నాడు డాసెల్వా అర్థంగాక.

జోస్ కన్నీరు తుడుచుకుంటూ, ఆనాడు డాసెల్వాని కొట్టి, డబ్బు ఎత్తుకుపోయింది తనేనని తెలియజేశాడు.

డాసెల్వా కిదంతా బోధపడలేదు. "ఛఛ్ఛా- నువ్వు నా (ప్రాణస్నేహితుడివి. మన్వలాటి ప

—41 వ పేజీ చూడండి

నా అనుభవంలోకెల్లా పెద్ద పరిశోధన-11



"ఓసే, సోమాలూ! మన సిన్న జమీందారుగార సిన్న రానీగారు యిడాకు లిచ్చేసుకున్నారటనే" అన్నాడు వీరిగాడు సాయంత్రం పనిలోనుండి వచ్చి రాగానే సోమాలు అని పిలువబడుతున్న పెళ్ళాము శ్యామలమ్మతో విడాకులంటే అర్థం తెలియని సోమాలు 'ఏమిటి నువ్వంటున్నది' అని మొహంపెట్టి చూచింది వీరిగాడివైపు.

"ఏమిటే, ఎఱ్ఱి మొగమూ, అలా సూత్తుండావు సిన్న జమీందారుగారు, సిన్న రానీగారు ఒదిలేసు గున్నారట ఓరి నోరిని." అని వివరంగా చెప్పాడు వీరిగాడు.

"అయ్యో! పండులాటి సంసారం. ఆరికి పోయే కాల మేమొచ్చిందట. మొన్న మొన్నటివరక చెట్టపట్ట లేసుగొని సిలకా గోరింకల్లా పొలానికొచ్చి సూసి పోతూండేవారు నువ్వు సెప్తున్నది సత్తె మేనా?"

"నా కేమొచ్చిందే అబద్ధమాడితే? ఊరంతా గుప్పు మంటూంటే. మా బ్లాకు మనుసులందరికీ ఈయాళ ఈ సంగతి తప్పితే మరో ఊసు లేదు."

"కలసిపోయి ఓటైపోయిన ఆడదీ, మగాడూ ఒదిలేసుగోడం అంటే ఏమిటోగా ఉంది. పైగా ఆరికేటి లోటని?" పురాణాలలో పతివ్రతల కథలన్నీ జీర్ణించుకున్న సోమాలు నమ్మకం లేదన్నట్టుగా అన్నది.

"తప్పంతా సిన్న రానిగారిదేనని అంతా అంటుండారు ఆ యమ్మ పట్నంలో పెద్దపెద్ద సదువులు సదివి ఆ బతుకుకి అలవాటు—పడిపోయిందట సిన్నాయనగారు కూడ పెద్ద సదువులు సదివినా ఆయనకు మన పల్లెటూరు అంటే ఇట్టమట ఇయే అందంగా ఉంటాయట. ఆవిడగారు యిక్కడ బతుకులో యిసిగిపోయి పట్నం పోయి కాపురం పెడదామందట. ఆయన ససేమిరా వల్లకాదన్నాడట దానితో ఆ యమ్మ మన కతగదు యిడిపోదాం అందట ఇయాళ యిడాకులిచ్చేసుకున్నారు"

మన దేశంలోని లెక్కలేనన్ని పల్లెటూళ్ళలో అదొకటి. అయితే ఆ చుట్టుప్రక్కఉన్న మరికొన్ని గ్రామాలతో పోలిస్తే కొద్దిగా పెద్దది. పంటల కాలంలో ఎవరైనా ఆ గ్రామం వస్తే ఎటు చూచినా కనుచూపు మేరలో పచ్చటి వరి చేలు కనులపండువుగా కనిపిస్తాయి. ఆ గ్రామానికి నలుదిక్కుల రెండుమూడు మైళ్ళ దూరంలో మరికొన్ని చిన్న గ్రామాలున్నాయి. రెండు పట్టణాలను కలిపే బస్సుమార్గం ఆ గ్రామంగుండా పోతోంది అప్పటికే ఒక మాధ్యమిక పాఠశాల, పర్మనెంటు పోస్టాఫీసూ ఉన్నాయి. వర్షా కాలం తప్పిస్తే అన్ని రోజులలోను టూరింగు సినిమాల వాళ్ళు ఏవో చిత్రాలు చూపిస్తూనే ఉంటారు. ఈ మధ్యనే ఎలక్ట్రిసిటీ కూడ వచ్చింది. బ్లాకు డెవలెప్‌మెంటువారు ఒక ఆసుపత్రికి, మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా తయారు చేయడానికి కావలసిన భవనాలకు పునాదులు వేసి పని ప్రారంభించారు. ఈ కారణాల వల్ల ఆ గ్రామం ప్రాముఖ్యత బాగా పెరిగింది. ఏనాటికైనా తమఊరు 'మునిసిపాలిటీ' అయి తీరుతుందని అక్కడ ప్రజలు కలలు కంటుంటారు.

వీరిగాడు, సోమాలు దంపతులు కాగానే బ్రతుకు తెరువును వెదుక్కుంటూ వచ్చి ఆ ఊరిలో స్థిరపడ్డారు. వీరిగాడికి పాలేరు, పొలం—పనులనుండి తాపీపనివరకు చాల పనులు వచ్చు. అందుకే సోమాలుకు మూడేళ్ళ కాపురంలోను తన మొగుడు ఎన్నో సార్లు ఎందరో సినిమా హీరోలను జ్ఞప్తికి తెచ్చాడు! అవకాశాలను బట్టి లాభదాయకమైన పని చేస్తుంటాడు. ఈ ఊరు వచ్చిన కొద్దిరోజుల్లోనే సొంత పాకకూడ వేసుకున్నారు జమీందారుగా రిచ్చిన స్థలంలో. ఏ పనీ దొరకనప్పుడు జమీందారుగారి ఇంట్లో ఏదో పని ఉంటూనే ఉంటుంది వీరిగాడికి. సోమాలుకూడ ఊరికనే పల్లు దాచుకోదు. సేద్యం పనులు—ప్రారంభమైతే విత్తు జల్లులు, కలుపు తీయడాల దగ్గరనుండి ధాన్యం పురులకెక్కేవరకు పుష్కలంగా పని దొరుకుతుంటుంది. అవి లేనపుడు తనుకూడ జమీందారు గారింటికే వెళ్ళి చిల్లర పనులు చేస్తుంది ఇద్దరూ కూడ ఎంతో నమ్మకంగా పనిచేసే వారవడంవల్ల జమీందారుగారింట్లో ఏ పనికైనా తలలో నాలుకలయ్యారు. తాము ప్రత్యేకంగా జీతానికి వారి దగ్గర పనిచేయకపోయినా, వారే తమ యజమానులన్నట్టుగా భక్తి శ్రద్ధలు ప్రదర్శిస్తూంటారు. జమీందారు కుటుంబంకూడ వీరిని ఎల్లపుడు ఆప్యాయతతో పలుకరిస్తూ సొంతమనుషులలాగే చూసుకుంటారు


పొలాలలో కోతలు ప్రారంభమవడంవల్ల సోమాలుకు ఈ మధ్య రోజూ చేతినిండా పని ఉంటోంది. బ్లాకు డెవలెప్‌మెంటువారి భవనాల పని ప్రారంభమైన నాటినుండి వీరిగాడు అక్కడే చిన్న తాపీ—మేస్త్రీగా పనిచేస్తున్నాడు ప్రొద్దుపొడవగానే చద్ది తిని పొలంపనికి పోయి సూర్యుడు నడినెత్తి కొచ్చేటప్పటికి వంటపని చూచుకోడానికి తిరిగి యింటికి వస్తుంది సోమాలు. కాని వీరిగాడి విషయంలో ప్రొద్దుపొవడానికి, పని—ప్రారంభానికి సంబంధంలేదు. అది యింజనీర్లమీద, వోవర్సీరు మీద ఆధారపడి ఉన్న పని. స్నానాలు, కాఫీలు తాపీగా ముగించుకొని ఏ తొమ్మిది గంటలకో వస్తాడు ఓవర్సీరు. పని ప్రారంభమవడానికి తొమ్మిదన్నర ఐనా అవుతుంది. అందు వల వీరిగాడు కూడ తన పనులు తాపీగానే కానిస్తూంటాడు సాయంగా సోమాలు తన పనికి పోయేటప్పుడు వీరిగాడి మంచం మీదనుంచి లేవగొట్టి 'వందుంపుళ్ళ అందిస్తుంది. మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయాన వీరిగాడికి ఒక గంట విరామం దొరుకు తుంది. అది కలిపిన సిమెంటు మన్నం, కాంక్రీటు బట్టి ఉంటుంది. కలిపిన దంతా పూర్తయిన తర వాత గాని, విరామం తీసుకోడానికి వీలుండదు అప్పుడు తిరిగి ఇంటికి వెళ్ళేసరికి సోమాలు ఉన్నది వండి తనకోసం ఎదురు చూస్తుంటుంది వండుకున్నది తింటూ, మాటలను నంజుకొంటూ అమందానన్దాన్ని అనుభవిస్తారు ఆ దంపతులిద్దరు తినడం ముగిసిన తరువాత తిరిగి యిద్దరూ తమ తమ పనులలోకి పోతారు. వీరిగాడు రావడం ఎప్పుడైనా మరీ ఆలస్యమైతే తనే వండినదాని మూటగట్టి తీసుకెళ్ళి యిచ్చి తనపనికి పోతుంది సోమాలు.

జమీందారు గారింట్లో ఆ సంఘటన జరిగిన రోజునుండి వీరిగాడు యింటికి వచ్చిన ప్రతి సాయంత్రం విడాకుల గురించి రకరకాల కబుర్లు మోసుకువచ్చి సోమాలుకు చెబుతుండేవాడు. తన చేత పని చేయిస్తున్న ఓవర్సీరు క్రొత్తగా పనిలో చేరిన ఒక పడుచుకుర్రాడు. ప్రపంచంలో జరిగే ఎన్నో వింతలు విశేషాలు ఎక్కడెక్కడో యింగ్లీషు పుస్తకాలు, పత్రికలలో చదివి పనివాళ్ళను చుట్టూ చేసుకుని ఉత్సాహంతో లెక్చర్లివ్వడం అతనికి పరి పాటి జమీందారుగారింట్లో విడాకులు జరిగినట్టు మొట్టమొదట తెలిసినపుడు అదేమంత వింత విషయం కాదని తేల్చి పారేశాడు ఓవర్సీరు కుర్రాడు విడాకుల విషయంలో మన దేశం ఎంతో ముందంజ వేయవలసి ఉందని గట్టిగా వక్కాణించాడు. అసం తృప్తితోను, అయిష్టాలతోను, అనుమానాలతోను భార్యాభర్తలు బ్రతికేకంటె విడాకులిచ్చుకుని విడిపోయి ఉండటం మేలన్నాడు ఆ నాటినుండి ఏ రకమైన

— ౧ శ్రీ మూడం



"...ఇంద సిగిరెట్టు! కాని అయిపోయింతర్వాత కాల్చేశానంటూ రాక..."



జరిగిన కథ

బెలూన్‌లో ప్రయాణ విధానం కనిపెట్టిన ఫాన్ ఎగ్‌బర్గ్, ఆయన మిత్రుడు పాల్ టెర్ షెల్డ్, ఇతని బావమరిది మారిన్ స్పేడార్, పనిమనిషి ఫిలిప్పిన్‌లు బెలూన్‌లో ధ్రువయాత్రకు బయల్దేరుతారు. గ్రీన్‌లాండ్‌కు తూర్పుగా ఉన్న ద్వీపం చేరాక ఒకరోజుపాటు నీటిమీద ప్రయాణం చేస్తారు. వారిని నీటి సింహాలు ఎదుర్కొంటాయి. వాటిని జయించి కొన్ని రోజులకు ధ్రువం చేరుకొని తిరుగు ప్రయాణం ప్రారంభిస్తారు. దారిలో వారికి ఓ నౌక ఎదురౌతుంది. దాని అధికారి ఎడ్వర్డ్ బర్లెట్‌తో పరిచయం సంపాదించుకుంటారు.

5

అర్ధనగ్నంగా ఉన్న ఒక వ్యక్తి ఒకనావమీద ముగ్గురు నలుగురు నావికులతో పోట్లాడుతున్నాడు. ఈ వ్యక్తి సముద్రంలో దూకపోగా తక్కినవారు బలవంతంగా ఆపుతున్నట్లుంది. కొంతసేపు తరవాత అందరూ పడవలోపలికి మాయమయ్యారు; నిశ్శబ్దం ఆవరించింది.

ఫాన్ ఎగ్‌బర్గ్, అతని అనుచరులు ఈ సంఘటన చూసి చాలా ఆశ్చర్యపడ్డారు. నావ కాప్టెన్ గురించి వారు వివిధంగా ఆలోచించడం ప్రారంభించారు. అసలు నావలోనే ఏదో విశేషమయిన రహస్యం దాగిఉందని ఊహించారు.

ఇంతలో పడవమీద మరొక సంచలనం కలిగినట్లుంది; అయిదారుగురు నావికులు సారా సీసాలు చేతపట్టకుని గొంతుచించుకునే స్థాయిలో పాటలు పాడుతూ బయటికి వచ్చారు. నౌక 'డెక్' (Deck) మీద పిచ్చిగా నృత్యం చేశారు. సారా నిషాకి పూర్తిగా లోనయినట్లున్నారు!

ఈ దృశ్యాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలో తెలియలేదు బెలూన్ ప్రయాణీకులకి. చీకటిపడిన కొద్దీ అప్రమత్తత అవసరం అనుకుని తుపాకులని సిద్ధంగా ఉంచారు.

నిండు వెన్నెల రాత్రిని ఎదురు చూశారు కాని సాయంత్రం అవగానే దట్టమయిన మబ్బుపట్టి బాగా చీకటిగా ఉంది. ఫాన్ ఎగ్‌బర్గ్, పాల్ ఇద్దరూ స్వయంగా కాపలా కాయాలని నిశ్చయించారు.

పదిగంటలు కావస్తుండగా బెలూన్ పక్కనే ఒక రాయిమీద కూర్చుని జాగరం చేస్తున్న పాల్ సముద్రం మీద ఏదో వస్తువు కదులుతున్నట్లుందని చెప్పాడు. ఇంకా జాగ్రత్తగా చూడగా, తీరంవైపు ఎవరో మనిషి ఈది వస్తున్నట్లు తోచింది.

దీని అర్థం ఏమిటి? అంతక్రితం నావమీద తక్కిన వారితో పోట్లాడి విఫలుడయిన వ్యక్తి ఇతనేనా? అతనే అయితే బెలూన్ ప్రయాణికుల సాయం కోరటానికి వస్తున్నాడా?

ఈదే వ్యక్తి ఇంకా దగ్గరకు వచ్చాడు. ఒక రాతిబండ పక్కనే నుంచుని ఉన్న పాల్ కంగారు లేకుండా అతను తీరం చేరేవరకూ ఆగి:

'హూస్ దేర్!' అన్నాడు (ఇంగ్లీషులో 11 సం.)

'ఫ్రెండ్!' అని వచ్చింది జవాబు ఆ అనామకుడివద్దనుంచి.

అతనొక నావికుడు నావికులు పని చేసేప్పుడు వాడే దుస్తులు వేసుకుని ఉన్నాడు. నెమ్మదిగానే పాల్‌ని సమీపించి, అతి ముఖ్యమయిన విషయాలు కొన్ని తెలుపటానికి వచ్చానని చెప్పాడు.

పాల్ అతన్ని వెంటనే బెలూన్ వద్దకి తీసుకుపోయాడు. అందరూ అతని చుట్టూ చేరుతూ ఉండగానే ఆ నావికుడు ఇలా అన్నాడు:

“అయ్యా, నావలో మూడు మాసాల క్రితం తిరుగుబాటు జరిగింది. ఒక నెలరోజులనుంచి వారు 'సముద్ర చోరులు' (Pirates)గా మారిపోయారు. ఈ రాత్రి మీ మీద దాడి చేద్దామని పన్నాగం వేసుకున్నారు!”

ఇది విన్న ప్రయాణికులు అదిరిపోయారు. నావను గురించి ఎన్నెన్నో ఊహించారు కాని ఇంత దౌర్జన్యం ఎదురుచూడలేదు.

“ఏమిటిదంతా నిజమే?” అని అడిగాడు పాల్, ఆ వచ్చిన వ్యక్తి వంక తీక్షణంగా చూస్తూ.

“కావలిస్తే శపథం చేస్తాను” అన్నాడు నావికుడు గంభీరంగా.

“ఎన్నిగంటలకో తెలుసా?”

“మధ్యరాత్రికీ, రెండుగంటలకీ నడుమ!”

“మరి నువ్వెవరనలు? మా విషయమై ఇంత శ్రద్ధ తీసుకుంటున్నావు?” అని అడిగాడు ఫాన్ ఎగ్‌బర్గ్.

రాముడు: నువ్వు స్కూలు ఫైనలు ఎన్నిసార్లు తప్పావురా?

గోవిందు: ఒచ్చే రిజల్టుతో కూడా కలిపి చెప్పనా?

కె. రంగారావు

“ఇదిగో చెబుతాను.”

కాని అతను తన కథ ప్రారంభించేముందు నానిపోయిన దుస్తులు మార్చుకొనమని చెప్పారు బెలూన్ యాత్రికులు. అతను ఇప్పటికే ఆలస్యం అయిపోయిందనీ, ఒక పెద్ద కోటు (Coat) ఇస్తే చాలునని చెప్పాడు.

“బాబూ, ఈ నావ పేరు 'షేక్‌స్పియర్.' ఇది కలకత్తా నుంచి మే నెలలో బయలుదేరింది. ఉత్తర పసిఫిక్ సముద్రంవైపు ప్రయాణం కట్టాడు ఈ నావ అధిపతి లార్డ్ రాబర్ట్స్ నార్త్‌బరో. మొత్తం నావికుల సంఖ్య పన్నెండు. నార్త్‌బరో ప్రభువుతోటి ఒక పెద్ద శాస్త్రజ్ఞుడు కూడా ఉన్నాడు. సముద్రంలో ప్రవాహాలకు సంబంధించిన పరిశోధనలు కొన్ని జరపాలని వారి ఉద్దేశ్యం. కాని బయలుదేరిన తర్వాత కొద్ది కాలంలోనే నావికులలో కొందరు ఎదురు తిరిగి, ఆయననీ ఆయనతో బాటు వారినీ నిర్బంధించారు.

“ఈ తిరుగుబాటు జరిపించిన వ్యక్తి బర్లెట్; కాప్టెన్ దుస్తులలో మీరు చూసిన దౌర్భాగ్యుడే. నావ మీద ఇద్దరు తప్ప మిగిలిన వారందరూ అతనితో చేరిపోయారు. ఈ ఇద్దరినీ చంపేస్తామని భయపెట్టగా, తామూ తిరుగుబాటు వర్గంలో చేరినట్లు నటించారు. ఆ ఇద్దరిలో నేనొకడిని.

“తిరుగుబాటు వివరాలన్నీ మీకు చెప్పే పరిస్థితిలో లేను. జూలై 3 వ తేదీన జరిగింది. జరిగిన వెంటనే బర్లెట్ నావ కాప్టెన్ అయ్యాడు. ఆ రోజునుంచి 'షేక్‌స్పియర్' సముద్రాల మీద దోపిడీ ప్రారంభించింది.

“ఇద్దరుమాత్రం బర్లెట్ వర్గంలో హృదయపూర్వకంగా చేర లేదని చెప్పాను: నిజానికి నేనొక్కడినే మిగిలాను రెండవ వ్యక్తి, నార్త్‌బరోతో రహస్యంగా మాట్లాడుతున్నట్లు తెలుసుకుని నిర్దాక్షిణ్యంగా హతమార్చేశారు. నేనూ, అవసరం వచ్చి, నా కేమాత్రం ఇష్టంలేని పనులెన్నో ఈ చేతితో చేశాను! అయితే లార్డ్ నార్త్‌బరోని విడిపించే అవకాశం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూ వచ్చాను. ఇప్పుడా అవకాశం దొరికిందనుకున్నాను.”

“భయపడకు, మిత్రమా!” అన్నాడు పాల్. “మాకు సంబం

—37 వ పేజీ చూడండి



అరుణ

ఎనిమిది సంవత్సరాలు వాడు రకరకాల పంతు లమ్మల దగ్గర శిక్షణ పొందాడు. అయితే వాడు చదువులో చూపే చురుకుదనం, అద్భుతమైన జ్ఞాపక శక్తి పంతులమ్మలని వాడికి ప్రేమపాత్రురాల్ని చేసినయి. శశి ఈనాడు యిలా చేయి—చేసుకోటానికి కారణం మరొకటి ఆమె మనస్సు ఏం బాగులేదు ద్వైవిధీ భావాలు ఆమె హృదయాంతరాళంలో ఘోరయుద్ధం ప్రారంభించాయి ఇప్పటికి వారం రోజులుగా ఈ అపరిష్కృత సమస్యకి అమిత మైన విలువనిచ్చి నిద్రాహారాలు కూడ మానింది. పంతులమ్మ గారిలోని మార్పు పిల్లలు కనిపెట్టారో లేదో గాని, టీచర్లుమాత్రం కనిపెట్టారు.

క్రిందటి నెల జీతాలు రాలేదు అసలు ఎచ్చే

"అదుగో మళ్ళీ తప్పు చదివావు. ఏదీ, చెయి పట్టు" అంది కోపంగా శశి.

శిరా దెబ్బ వేశాక ఎందుకు కొట్టానా అని బాధపడసాగింది. పైకి ఏడవలేక, దుఃఖాన్ని అపుకోవాలని వాడు ప్రయత్నిస్తూ గుడ్లనీరు గుడ్ల కుక్కుకుంటూ ఉంటే, శశి కడుపుతరుక్కుపోయింది.

పాఠం చెప్పాలనే విషయంకూడ మరిచిపోయి వాడి దైన్యవదనంలోకి చూస్తూ అలాగే కూర్చుంది.

ఈ ఆకస్మిక పరిణామం, చెయ్యి రాసుకుంటూ చిందరిన కిష్టుడికి ఆశ్చర్యాన్ని కలుగచేసింది. ఎందుకంటే, ఈ మూడు సంవత్సరాల బడి జీవితంలో ప్రప్రథమంగా ఈనాడే వాడు దెబ్బతిన్నది.

జీతమే నలభై రూపాయలు. ఆ నలభై నీమూలకు చాలతయి? అందులో శశి బ్రతికి—చెడిన స్త్రీ. అంటే, శశి—తల్లి, తండ్రి ఉన్ననిరోజులు ఆమెను పూల బాటలమీద నడిపించారు. తత్ఫలితంగా స్కూలు ఫైనలు మూడుసార్లు దండయాత్ర చేసి, ఇహ లాభంలేదని చదువుకు 'గుడ్‌బై' కొట్టింది కాని, తరువాత పరిస్థితి తారుమారైంది. తండ్రి పోయాక, ఇచ్చిన ఆస్తికంటే, చేసిన అప్పే ఎక్కువైంది. ఆ అప్పుకు ఆస్తికి చెల్లిపోగా మిగిలింది శూన్యమే! ఆ దిగులుతోనే శశి—తల్లి మరణించింది శశిని ఏకాకిని చేసి

ఈ ఒంటరి జీవితమంత హేయమైనది మరొకటిలేదు. ఇంతకన్నా ఘోరమైన శిక్ష మరొకటిలేదు. ఈ ఏకాకిత్వంలోని ఆనందం గాని దుఃఖంగాని మరొకరితో చెప్పుకోలేదు. తోటి మానవులు సానుభూతి చూపించవచ్చుగాక; కాని ఆ సానుభూతికి, అప్పులు చూపే సానుభూతికి ఎంత వ్యత్యాసం ?

రెండు సంవత్సరాలుగా ఈ బడిలో పంతులమ్మగా చేరి నిలునదొక్కుకున్నది. కాని, అందువలన ప్రయోజనం లేకపోయింది. ఒక ఆశ తీరగానే మరొకఆశ; ఒక కోరిక తీరగానే మరో కోరిక; జీవితంలో ఒక క్రొత్తదనం కోసం, ఒక క్రొత్త సౌందర్యం కోసర, ఒక క్రొత్త అనుభూతికోసం శశి తన వేయి కన్నులతో అన్వేషించింది. తను పొందిందానికంటే పోగొట్టుకున్నదే ఎక్కువ. జీవితంలో తీపికంటే చేదే చూసింది.

ఒకవైపు నెల తిరిగేసరికి పీక్కుతినే అప్పుల వాళ్ళు— మరోవైపు టేబుల్‌మీద నిలబడి వెక్కిరించే ఖాళీ స్నో సీసాలు.

ఈ రెండింటి సంఘర్షణ బలీయమైనది. ఒక్కొకరోజు ఏమిటో పిచ్చిగా ఉండేది. నిద్ర పట్టక కిటికీ ప్రక్కన కూర్చుని జీవితాన్ని చర్విత చర్వణం చేసుకునేది. ఆ నిండు వెన్నెలలో వృధాగా గడిచిపోయే తన జీవితం; జీవిత సహచరుడు లేకుండా ఒంటరిగా ఎంత కాలం ఇలా ? ఎన్నాళ్ళీ గడ్డిపూవులాంటి జీవితాన్ని భరించటం ? తను ఎంత అందమైనది ? ఏమిటో అనుభవాలు ! మిగిలిన వేమిటి ? విధి తనని వంచిస్తున్నదని ఏనాడూ అనుకోలేదు. జీవితం తనని అన్యాయం చేసింది. పగలు వస్తే రాత్రి కోసం; రాత్రి వస్తే పగలు కోసం ఏదో అన్వేషణ, తీరని భయం.

ఇలా ఆలోచించుకున్నకొద్దీ జీవితంమీద కసి ఎక్కువై పోయేది కాని, అందువలన ప్రయోజన మేమిటి ? జీవితంకన్నా అనుభవం పెద్దది. అందుకే భరించలేకపోతోంది. ఇన్నాళ్ళూ ఆమెని చేయిపట్టి తీసుకువచ్చిన వాళ్ళు హఠాత్తుగా మాయమైనారు. ఆమె, వాళ్ళు తీసుకెళ్తున్నారు కదా అనే ధైర్యంతో దారి చూడకుండానే నడిచింది. అదే చిక్కు. అందుకే ఈ నాడు ఆమె ఇన్ని కష్టాల నెదుర్కోవలసివస్తున్నది. దీపంకూడ చేతిలో లేదు జీవితం భయంకరంగా ఉంది; చిమ్మ చీకటి. కాంతి, గృహానికి చాలాదూరంలో ఉంది. కాని, ఆమె ఈ చీకటి రాత్రిలో మిణుగురు పురుగును పట్టుకుని దారి చూసుకోవలసిన గతి పట్టింది.

ఈ సమయంలోనే ఎదురైనాడు వెంకటేశం !

ఆలోచనలతో ఎంత దూరం ప్రయాణం చేసిందో ఆమెకే తెలియదు. బడిగంట గణగణమని వినిపించే సరికి తేరుకుంది. కిష్టుడు ఇంకా వెక్కుతూనే ఉన్నాడు. వాడి కనుకొలకులలో ముత్యాల బిందువులు గూడు కట్టుకున్నాయి.

పిల్లలందరు కేకలువేస్తూ, పరుగెత్తుతూ ఇళ్లకు బయలుదేరారు. చాలాసేపటిదాకా శశి గాని, కిష్టుడు గాని కదల్లేదు. వాళ్ళకి వెళ్ళాలనిపించ లేదు. క్లాసులో ఇద్దరూ మిగిలిపోయారు. శశి చూపులు కిష్టుడి గుండెను గ్రుచ్చుతున్నాయి. వాడు టీచరు ముఖంలోకి సూటిగా చూడలేక తల—దించుకుని దిక్కులు చూస్తూ నిలబడ్డాడు.

టీచర్ వెళ్ళిపోతే, తనుకూడ పోవచ్చని వాడి ఆశ. ఎందుకో తెలియదు; పోతుంటే టీచర్ ఆపుతుందని భయం— కాని, ఎంతసేపిలా ? పంచిలో— తెలుగువాచకం పెట్టుకుని బిక్కముఖంతో శశివంక చూస్తూ నిష్క్రమించటాని కువక్రమించాడు.

శశి వాడివంకే చూస్తూ అచేతనురాలై కూర్చుండి పోయింది.

క్లాసురూం వదిలాక వాడికి స్వేచ్ఛ లభించింది. ఈ దెబ్బకు కలిగిన దుఃఖాన్ని మనస్సులో పెట్టి తాళం వేశాడు పంతులమ్మగారిమీదఉన్న భయంవలన. ఇప్పుడు ఆ అడ్డం లేదు. వాడు ఈ అవకాశం కోసమే ఎదురు చూస్తున్నాడు. అందుకని బయట స్వేచ్ఛా ప్రపంచంలో అడుగు పెట్టగానే బావురుమని ఏడ్చాడు రెండు అరచేతులలో ముఖం దాచుకుని.

ఇప్పుడుగాని శశి ఈ లోకంలోకి రాలేదు. ఏడుస్తూ పోతున్న కిష్టణ్ణి చూడగానే శశి గుండె ముక్కలైంది. నిట్టూర్చి లేచి బయలుదేరింది.

భుజంమీద చేయి పడగానే ఉలికిపడ్డాడు కిష్టుడు. తలఎత్తి చూసేసరికి పంతులమ్మ నిలబడి ఉంది. వాడి గుండెల్లో దడపట్టుకుంది. మళ్ళీ కొడుతుందా ? ఈ ఒక్క దెబ్బనే సహించలేని తనని ఇంకా కొడితే? ఈ ప్రశ్న రాగానే, వాడి గుండెల్లో దాగిన దుఃఖం ఉప్పెనలా పొంగింది.

శశి ఇంక ఊరుకోలేకపోయింది

"ఎందుకురా ఏడుస్తున్నావు ?" అంది జాలిగా వాడివంక చూస్తూ.

ఈ ప్రశ్న వాడి భయాన్ని హరించింది కొంత. వాడు టీచర్—బెత్తంనుండి దెబ్బనే ఆశించాడు గాని, నోటినుంచి మాటని కాదు. ఇదికూడ చల్లగా ఉంది. వాడికి కాస్త ధైర్యం కలిగింది.

శశికి వాడు చెప్పకపోయినా గ్రహించింది.

"ఊరుకోరా, పొరపాటున కొట్టాను."

కొట్టటంలో కూడ పొరపాట్లు, గ్రహపాట్లు ఉంటయ్యా ?

వాడి కేం మాట్లాడటానికి తోచలేదు. అలాగే నడుస్తూ టీచర్ ననుసరించాడు.

"చూడు కిష్టూ! ఈ ఒక్కదెబ్బకే తట్టుకో లేకపోతే, జీవితంలో తగిలే దెబ్బలేం తట్టుకుంటావు ?"

ఈ మాట వాడికర్థంకాలేదు. వాడి కర్థమైనా కాకపోయినా శశికి అక్కర్లేదు. ఇప్పుడు వాడు కేవలం తనదగ్గర చదువుకునే పిల్లవాడుగా కాక, తన ఆప్త స్నేహితుడుగా కనిపించాడు. తన బాధ చెప్పుకోటానికి కిష్టుడికన్నా యోగ్యుడు మరొకడు లేడు. వీడికన్నా సానుభూతి మరొకరు చూపలేరు.

"ఇంకా ఏడుస్తున్నావా ? తప్పుకదూ ? ఏదీ నీ చెయ్యి— ఊ! ఇంకెప్పుడు కొట్టను. ఇవ్వాళ నా మనస్సు బాగుండక—"

వాడికర్థంకాలేదు; కాని, టీచర్ ఇక కొట్టదని

33—వ పేజీ చూడండి

నీలో నేను

సి. సుబ్బారావు

వీణ నీవే స్వామి !
వైణికుడ నీవే;
రాగ మీవే స్వామి!
రసపుష్టి నీవే—

దీప మీవే స్వామి!
తేజమూ నీవే;
తైల మీవే స్వామి!
దాహానలా నీవే—

నీ విశ్వవీణపై
నే నొక్క స్వరమునై
మొలికెత్తి పులకించి
మ్రోగినేను గానీ
అంతరాయము లేని
ఆలాపనవు నీవే—

నీ మహాజ్వాలలో
నే నొక్క నాల్కనై
పడగెత్తి పరికించి
ముడుచుకొందును గాని
అంతరాయము లేని
అర్చిస్సు నీవే—

గ్రహస్థితి

మేషంలో బుధుడు, వృషభంలో సూర్య-శుక్రులు, మిధునంలో రాహువు, సింహంలో అంగారకుడు, ధనుస్సులో కేతువు, మకరంలో శని, మీనంలో గురువు; వృషభ, మిధున, కటక, సింహాలలో చంద్రుడు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

వృత్తి ఉద్యోగాలలో మీ పద్ధతులు అనుకూలంగానే కనుపిస్తూ ఉంటవి. విస్మరణంగా లోపాలు వెతికేవారు సిద్ధమవుతారు. వాక్సహాయం లభిస్తుంది. మీ పెట్టుబడులకు తగిన అనుభవం, అనుకూలం పొందగలుగుతారు. క్రొత్తవారితో సంప్రదించటం, క్రొత్త వృత్తిలో ప్రవేశించటం మొదలయిన సందర్భాలలో ఉత్సాహం బాగానే ఉన్నా ఒకప్రక్క సందేహాలతో సతమతమవుతూ ఉంటారు. బంధువుల రాకపోకలవలన దుబారా ఖర్చులు తగులుతవి మీ ప్రయాణాలు నిలుపుకొనవలసివస్తుంది. ఉపయోగం తెలుసుకొనకుండా విలువగల వస్తువులమీద ధనం వినియోగిస్తారు. ఆహార విహారాలలో కలుగు మార్పులు అలసటను కలిగిస్తవి. మాటలలో ముందు జాగ్రత్త మంచిది. 24, 25 తేదులలో కష్టవార్తలు, సుఖభంగం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ముందు జరిగినవానినీ, జరుగవలసినవానిని గుర్తుంచుకొని తాత్కాలిక కార్యక్రమాలను నున్నితంగా సాగించవలసిన సమయం. ఏ వ్యవహారంలోను పట్టుదల చూపటం అంత మంచిదికాదు. ప్రయాణాలు చేస్తారు. కలిసివచ్చినట్లు కనిపించిన అవకాశాలు వెనుకకు పోతవి. గౌరవ ప్రతిష్ఠలకు లోపం వస్తుందనే భావం తొలగిపోతుంది పిల్లల ఆరోగ్యం సరిగా యుండదు. ఒకటి రెండు సందర్భాలలో అధికంగా లభిస్తుందనుకున్న ఫలితం కొరతపడే సూచనలున్నవి. ఈ వారం అంతా శుభ సమాచారములలో పాల్గొంటూ ఉంటారు. క్రొత్త పనులు, అందుకు సంబంధించిన ప్రయత్నాలు మందకొడిగా సాగుతూ ఉంటవి. గౌరవంతో కూడిన ఖర్చులు స్నేహితుల సలహా ముందు కఠినంగా తోస్తుంది కాని, చివరకు లాభిస్తుంది

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

శ్రమ భరించవలసినది మీరు; ఫలితం దొరికే సమయానికి అందరూ సిద్ధమవుతారు. ఆడంబరం అధికం. నరమును బలహీనత కనుపించును. అజా



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

24-5-1963 శుక్రవారము మొదలు 30-5-1963 గురువారము వరకు

గ్రత్తవల్ల నష్టసూచన లున్నవి. వ్యవహారరంగంలో అపకారం కలుగుతుందేమోనన్న భావం తోస్తుంది. ఆదాయం బాగుంటుంది. కుటుంబంలోని సమస్యలు గాలికి చెదిరిపోయినట్లుగా పోతవి. ముఖ్య మిత్రులు కాని, బంధువులు కాని దూరంగా ఉండటం జరుగుతుంది. సన్నిహితాలుగా ఆరంభమయిన మాటలు క్రమక్రమంగా ముఖ్య కార్యక్రమాలకు దారితీస్తవి. మంచివారితో స్నేహం చేస్తారు. రకరకాలుగా మీ బుద్ధిని, శక్తిసామర్థ్యలను అభివృద్ధి చేసుకొనగల సమయం. అయితే ఆర్థికంగా చెప్పుకొనతగిన పెద్ద మార్పులు కనుపించవు. సుఖ సంతోషాలు లభిస్తవి. 25, 26 తేదులలో మనోవేదన, వ్యవహార పరిష్కారాలు, అనవసరమైన బాధ్యతలు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ప్రస్తుతం కొంత విశ్రాంతిగా గడపతగిన సమయం. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి, అధికారుల ప్రోత్సాహము లభిస్తవి. బంధువులకు సంబంధించిన కార్య బాధ్యతలను చక్కగా నెరవేర్చగలుగుతారు. ప్రసంగాలు ఒక సమయంలో కలహ సూచనగా మారవచ్చు. అయితే పై స్థాయికి మాత్రం పోవు ధనాదాయం బాగుంటుంది. కోర్టు కచేరీలలో మీ శక్తికి మించిన శ్రమపైన—పడే స్థితి వచ్చి, దైవికంగా తొలగిపోతుంది. నిర్లక్ష్యంగా ఉండతగిన సమయం కాదు పుణ్యక్షేత్రాలు చూడటం, ధర్మకార్యాలలో పాల్గొనటం మొదలయిన అవకాశాలు కలసివస్తవి. వారాంతంలో మిత్రుల వలననే అపకార సూచనలున్నవి. శుభకార్యాలకు శ్రమతో ప్రయత్నించవలసి ఉంటుంది 27, 28 తేదులలో మంచి స్నేహం, లాభవార్త.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

దేనికైనా డబ్బు దగ్గర పెట్టుకొని ప్రయత్నించండి. లేనిపోని ఆశలు పెట్టుకొని చివరకు

ఈ వారము ధరలు

వప్పుదినుసుల ధరలు తగ్గుదలలో ఉంటవి. నూనెకు వారం మొదటి భాగంలో మంది నూనెలనూనె ధర గతవారంలోవలెఉంటుంది. ముడి—బనుముధరలో పెద్దమార్పుఉండదు. యంత్రాలు మొదలయిన వాటి ధరలు పెరిగే అవకాశాలున్నవి. కర్పూరం ధర తేజీ అవుతుంది.

చిక్కువడవలసివస్తుంది. ప్రయాణ సూచనలున్నవి. భారీగా చేసిన ప్రయత్నం కూడా ఒక స్థితిలో నిరుత్సాహమును కలిగించవచ్చు. సంఘంలో గౌరవం లభిస్తుంది. పిల్లల ఆరోగ్యం లోపిస్తుంది. అధికారులతో అభిప్రాయభేదాలు రాకుండా చూచుకొనండి. ప్రస్తుతం కొత్తవారితో చేరటం, స్థిరాస్తులు మొదలయినవి కొనటం, పెద్ద మొత్తాలు అప్పులు ఈయటం, పుచ్చుకొనటం మొదలయిన విషయాలలో ఎంతగా నిదానం ఉంటే, అంత మంచిది. వారాంతంలో ఉత్తరదిక్కు నుంచి శుభవార్తలు వింటారు. వినోద కార్యక్రమాలు.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఒక సమస్యకు మరొక సమస్య—భారం ఎక్కుతుంది. ప్రతి వ్యవహారము మెలికపడుతూ క్రమముగా మార్గానికి వస్తూ ఉంటుంది. కొంచెం కొంచెంగా సహాయం లభిస్తుంది. ఆత్మీయుల వలన మనో—విచారమునకు అవకాశము లున్నవి. వృత్తిలో ప్రత్యేకంగా చిక్కులు ఉండవు. కాని ఉత్సాహంతో నిర్వహించలేకపోతారు. ఆదాయం మామూలుగా ఉంటుంది. మీ గౌరవ స్థితికి భంగం వస్తుందేమోనసే భావం తొలగిపోతుంది తాత్కాలికంగా కుటుంబంలో అనారోగ్యాలు కనుపించి వెంటనే ఉపశమిస్తవి. ఈ సమయంలో ఎవరు పొగడినా, ఎవరు నిష్ఠురం మాట్లాడినా తొందరపడతగిన సమయం కాదు సుబ్రహ్మణ్య పూజ, స్తోత్ర పారాయణము మీకు అన్నివిధాలా రక్షణను ఈయగలవు

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

వారం ఆరంభంలో మీ ఆలోచనలు ఏవీ ముందుకు సాగటంలేదు అనే భావం తోస్తుంది. ధనాదాయం బాగుంటుంది కాని, చేపట్టిన కార్యక్రమాలు ఎగుడు దిగుడులతో జరిగీ జరగనట్లే కనుపిస్తవి విశ్వాసపాత్రులైన స్నేహితులు లభిస్తారు విశేషంగా గ్రంథములు చదవటం, విమర్శ మొదలయినవాని యందు ఆసక్తి కలిగే సమయం పది రకాల పనులయందు కలుగజేసుకొంటూ ఉంటారు మానసికమైన స్థిరత్వం తక్కువ. వారం రెండవ భాగంలో బంధుమిత్రులవల్ల కార్యానుకూలత,

శుంభ కార్యముల జయము లభిస్తవి. ధనం పెట్టుబడి పెట్టతగిన కాలం. తలవనితలంపుగా కుటుంబంలో సంతోష కారణాలు ఏర్పడుతవి. ఒకానొక వ్యవహారంలో నమ్మకంతో ద్రోహంచేసేవారుంటారు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఏ విషయము తొందరపడి మరొకరితో అవ తగిన సమయం కాదు. కోర్టు కచేరీలతో అను కూలమైన సమయం. మనస్సుకు విశేషంగా పని తగులుతుంది. వృత్తిలో మంచి—చెడులను గమ నించి ఒక మార్గమును అనుసరిస్తారు. అయితే రకరకాలవారిని సంతృప్తిపరచవలసిన భారం పైన వేసుకొనవలసివస్తుంది. తరచు వినుగుదల కలు గుతూ ఉంటుంది. క్రమంగా ఆరోగ్యం లోపిస్తున్న ట్టు తోస్తుంది. మంచి వార్తలు వింటారు డబ్బు ఇచ్చి—పుచ్చుకొను సందర్భాలలో జ్ఞాపకంతో ఉండటం అవసరం. ఇంతకుముందు విరుద్ధంగా ఉంటున్నవారే ప్రస్తుతం మీకు అనుకూలిస్తారు వినోద విషయాలలో ఖర్చులు అధికం. ఎవరు ఎన్ని సలహాలు చెప్పినను కార్య—నిర్ణయ భారం మీరే ఉంచుకొనండి.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

దైవికంగా కలిసివచ్చే వరకు ఓర్పు వహించటం అవసరం. వృత్తి ఉద్యోగాలలో శ్రమపడతారు. కొన్నివిధాల మీరు శ్రమపడుతున్నా, మీవల్ల ఇతరు లకు ఉపకారం లభిస్తుంది. పెద్ద మొత్తాలకు ఎదురు చూడకుండా ఫలితం చేతికి అందినంతవరకు జమ చేసుకొంటూ ఉండటం మంచిది. కుటుంబ పరి స్థితులలో ఏ విధంగానూ లోపం రాదు. మనస్సులో ఆరాటం మాత్రం కనుపిస్తూ ఉంటుంది. మాట పట్టింపులవల్ల ఆర్థిక చిక్కులను ఎదుర్కొనవలసిన అవసరం రాకుండా చూచుకొనండి. లాటరీ వంటి వాటియందు ఉత్సాహం కలుగుతుంది. విద్యా విషయకంగా ప్రోత్సాహకరమైన కాలం. ఈ సమ యంలో శుభకార్యములను గురించి ఆందోళన కలుగుతుంది మీ ఆరోగ్యం సరిగా ఉండదు. 25, 26 తేదులలో మీ సంకల్పానికి విరుద్ధ లక్షణాలు, లాభ వార్తలు.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ప్రస్తుతం కుటుంబంలోని చిక్కులనుంచి బయటపడతారు. ఎప్పటికప్పుడు పెద్ద లాభం కలుగబోతున్నట్లు తోచినా, మొత్తంమీద మీ శ్రమ వృధా కాలేదని అనుకొనే అవకాశం లభిస్తుంది. ఈ సమయంలో మీరు చేసే లావాదేవీలు "ముళ్ళ మీద గుడ్డ వేసినట్లు" గా ఉంటవి. మీ ఆరోగ్యం కొంత మెరుగుగా ఉంటుంది. అనుభవంలేని విష యాలలో జోక్యం పెట్టుకొని చివరకు మాట పడవలసివస్తుంది. ఎవరు ఎంత నమ్మకంగా మాట్లాడినా వస్తువులు గాని, డబ్బు గాని ఒకరి చేతికి పోకుండా చూచుకొనటం అవసరం. బంధువు లను గురించి సంతోషవార్తలు తెలుస్తవి. తల పోలు తగ్గిపోతవి. నౌకరులు చెప్పిన మాటను జాగ్రత్తగా ఉపయోగించుకొన గలుగుతారు. 27, 28 తేదులలో కార్యసిద్ధి, గౌరవ లాభం.

* * *

కుంభం:

(ధనిష 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మీకు అన్నివిధాలా ఉత్తమ సమయం. మంచి తోనే అందరిని ఆకర్షించగలుగుతారు. అనేక సందర్భాలలో మీ మాట యథావిధిగా జరుగు తుంది. కరుకుగా మాట్లాడటంవల్ల పేచీలు ఆరంభమయినా క్రమంగా అణగిపోతవి. క్రమంగా ముందు ముందు బాగా ఫలితం పొందగలుగుతారు. వేషభాషలతో మిమ్ములను నమ్మించి ఇబ్బంది పెట్ట టానికి ప్రయత్నాలు జరుగుతవి. మొత్తంమీద సాధారణ వ్యయ— ప్రయాసలను భరించవల్సి ఉంటుంది. మీ కుటుంబంలో జరిగే దుబారా ఖర్చులను గ్రహించి సవరించుకొన గలుగుతారు. పుణ్యవంతుల మైత్రి లభిస్తుంది. ప్రయాణాలు సుఖప్రదంగా సాగుతవి. 29, 30 తేదులలో వ్యవ సాయ రంగంలో జయం, సంపాట్లవలన చింత.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

సంతోష సమయం. భాగ్య వృద్ధి ప్రయత్నాలు కలిసివస్తవి. ప్రక్కలు, రొమ్ము-ఈ భాగాలలో బాధలు కనుపిస్తవి. చేతిలో ఉన్నదానిని బట్టి కార్య భారం మితంగానే వేసుకొన గలుగుతారు. మిమ్ము లను చాలా జాగ్రత్తగా వినియోగించుకొని, తాము ఫలితం పొంది, మిమ్ములను కూడా సంతృప్తిపరచ గలవారు లభిస్తారు. పిల్లల క్షేమారోగ్యాలు బాగుంటవి. మీపై అధికారులలో ఇంతకు ముందున్న తీవ్రభావం తొలగిపోతుంది. ఎన్ని పను లున్నా, తగినంత విశ్రాంతి, మానసిక ఉత్సాహము ఇవి బాగుంటవి. ఏ విషయాన్నైనా సులభంగా పసి పట్ట గలుగుతారు. సంఘంలో పేరు ప్రతిష్ఠలు పొందగలుగుతారు 28, 29 తేదులలో దేహశ్రమ, ధన లాభం ★



"...నిపనే బావుంది. ఒక చెప్పయినా మిగిలింది. నేను రెండూ విసిరేశా!..."



CROOKES
Lacto-Calamine
SOOTHING
HEALING
NON-GREASY
SHAKE THOROUGHLY
మీ చర్మము ఎంతో అందముగా కనబడును...
ఎంతో అందముగా వుండును...ఎందవలననగా
లాక్టో-కేలమైను మీ ముఖము మీది మొటిమలను
మరుగు పరుస్తూ బాగుచేయుటకు వైజ్ఞానికముగా
సమకూర్చబడిన సౌందర్య సాధనము! ● దీని
మీద పౌడరు బాగా అద్దుకొనును.లాక్టో-కేలమైను
త్వరగా పనిచేయు మంచి రకమైన కేలమైను
గలిగియున్నది—మచ్చలను పోగొట్టును...ఎండ
వేడిమి మరియు వేడిగాలినుండి మీ ముఖమును
కాపాడును...మీ సౌందర్యమును ప్రకాశవంత
ముగా ఆకర్షణీయముగా నుంచును! ● దీనిని
కాస్మెటిక్ వైద్యులు మీ చర్మమునకు కూడ
సిఫారసు చేయుచున్నారు!
లాక్టో-కేలమైనుగల ఇంకను కొన్నివస్తువులు:
క్రీమ్ మరియు టాల్కమ్ పౌడరు.
లాక్టో-కేలమైను
మీ
సౌందర్య
సాధనము

హిప్నాటిజమ్

వి. నటరాజన్ యం. ఏ.

'హిప్నాటిజమ్' అనగా 'యోగ నిద్ర' యని నిఘంటువులో పేర్కొనబడి యున్నది. కాని యిది యోగనిద్రకాదు. ఇది నాలవరకు మామూలు నిద్రకు సమానమైన, ఒక ప్రేరేపింపబడిన స్థితి ఈ స్థితిలో హిప్నాటిస్టు యందు నమ్మకము పెరుగును. హిప్నాటిజంకు గురియైన వ్యక్తి హిప్నాటిస్టు చెప్పినట్లెల్ల నడుచుకొంటాడు. అతనికి హిప్నాటిస్టు తప్ప బయట ప్రపంచమున మరేమియు తెలియదు. ఈ స్థితిలో హిప్నాటిస్టు చెప్పునంతవరకు మేల్కొనడు, మరియు ఈస్థితియందొక్క కర్ణేంద్రియము తప్ప మిగిలిన ఇంద్రియములన్నియు నిద్రావస్థలో ఉంటాయి. ఈ ఇంద్రియముకూడ హిప్నాటిస్టు చెప్పువాటిని గ్రహించుటకు మాత్రమే ఉపయోగ పడుతుంది. ఈ స్థితిలో నున్నవాడితరు లేమి చెప్పినను వినిపించుకోడు. ఇక ఈ స్థితిలో నున్నవానికి హిప్నాటిస్టు యందున్న నమ్మక మెట్టిదో, అది ఎంత వరకు, ఎట్లు పనిచేయునో తెలిసికొందాము.

హిప్నటయిజ్ చేయబడినవానికి, హిప్నటైజర్ ఉప్పునీళ్ళు ఇచ్చి, 'ఇది పానకము దీనిని త్రాగు'మని చెప్పినా, దాని నతడు కష్టములేక గడగడ త్రాగివేస్తాడు. కాని అదేవిధముగా పానకము ఇచ్చి, ఇది ఉప్పునీరని చెప్పినా, అతడు దానిని 'ఉప్పగావుంది' చెప్పి ఉమ్మివేస్తాడు

ఇదే విధముగ ఒక గుండుసూదిని తీసుకొని 'దీనివలన నీకు నొప్పి కలుగదు,' అని చెప్పి బాగుగ రక్తము వచ్చువరకు ముంజేతియందు గ్రుచ్చినా, తన చేతిని ఎప్పటి యట్లే నుంచుకొనును కాని, బాధపడడు.

కడ కీ స్థితి యందున్నవాడు హిప్నటైజరెట్లు చెప్పిన యట్లే భావించి నడచుకొంటాడు. దీని కంతకు కారణము నమ్మకము (Suggestibility) ఈ ప్రక్రియలో ఈ నమ్మకము స్వాభావిక పరిమితులను దాటి హిప్నాటిస్టు చెప్పేదంతా నిజమని నమ్మి అనుభవించు మేరకు పోతుంది. కాని ఈ నమ్మకమునకును ఒక పరిధి ఉన్నది. అనగా పరిశోధకుని ఆజ్ఞలు (Orders) ఏవిధముగానూ, పరిశోధితుని (హిప్నటైజ్ చేయబడినవ్యక్తి) నైతిక విలువలను బాధించకూడదు. అట్లయితే అతడాస్థితి నుండి వెంటనే మేల్కొంటాడు. ఈ సందర్భములో ఒక విషయము గుర్తుకు వస్తున్నది. ఈమధ్య ఒక యువకుడు దీనిని గురించి నాతో మాటలాడుతూ అడిగాడు. "ఒక వ్యక్తిని హిప్నటయిజ్ చేసి, అతని మూలమున, హత్య చేయించ వీలగునా?" ఈ ప్రశ్న విని నేను కొంచెము జంకాను, ఇటువంటి ఆలోచన యితని కెందుకు కలిగెనా యని ఆశ్చర్యపడ్డాను. అప్పటి కతనికేదో యొక సమాధానము చెప్పి పంపేశాను. ఇటువంటివారింక ఎంతమంది కలరో! వారందరికీ ఇదే జవాబు ఇస్తున్నాను. హత్య చేయగల మనఃప్రవృత్తి ఒకనికి ఉంటేనే కాని, అతనిచే హత్య చేయించుట వీలు లేదు. అటువంటి హత్య చేయగల మనఃప్రవృత్తి ఉన్నవానిని, హిప్నటయిజ్ చేసి చెప్పవలసిన అవసరమే లేదు! దీనిని కనుగొనటానికి జరిగిన ప్రయోగము నొకదానిని తెలిసికొందాము

ఒక మనశ్శాస్త్ర తరగతిలో (పాశ్చాత్య దేశములో) ఒక యువకు డొక అందమైన యువతిని పరీక్షార్థము హిప్నటయిజ్ చేశాడు. మొదట ఆ యువతియు నా స్థితిలో నతడు చెప్పినట్లెల్ల నడచుకున్నది. కొంత సేపయిన తరువాత నా యువకుడు వంగి యామె చెవిలో, యామె నడవడిని గురించి చెడుగా ఏదో చెప్పాడు. వెంటనే ఆ యువతి యా స్థితినుండి మేల్కొంచి, యతనిలెంప వాయించింది! తర్వాత కొద్దిసేపటికి పరిసరముల నూహించుకొని, తన ప్రవర్తన కామె సిగ్గుపడింది. కావున, హిప్నటిసమ్ చేసి ఒకనిచే యేదియైనను సాధింపవచ్చుననది కల్ల!

సాధారణముగా ఈ స్థితిలో జరుగు విషయము లేవి, మామూలు స్థితి నందినపుడు జ్ఞాపకముండవు. కాని, మరియొకప్పుడు తిరిగి యదే వ్యక్తిని హిప్నటైజ్ చేసి పూర్వ మదే స్థితిలో జరిగిన దానిని వివరించమనిన జరిగినదంతయు పూస గ్రుచ్చినట్లొకటి కూడ విడువక ఏకరువు పెడతాడు కాని, ఈ స్థితియందున్నప్పుడు, మామూలు స్థితిలో నేదైనా యొక కార్యమును చేయుమని చెప్పిన, దాని నతడు, తానెందు కట్లు చేస్తున్నాడో తెలియకయే నెరవేరుస్తాడు. దీనిని కనుగొనుట కీవిధముగా ప్రయోగము జరిగినది:


ఒక తరగతిలో మనశ్శాస్త్రజ్ఞుడు ఒక యువకుని హిప్నటైజ్ చేసి, అతని కా స్థితిలో నీవిధముగా చెప్పాడు. 'నీవు మేల్కొనిన తరువాత, తరగతిలో పాఠము జరుగుచున్నప్పుడు నేను (ఉపాధ్యాయుడు) ముక్కు రుద్దుకొనిన నీవు వెంటనే లేచి మూసి యున్న కిటికీ తలుపులను తెరవాలి!' తర్వాత అతడు మామూలు స్థితికి తేబడ్డాడు. మరికొంత సేపటికి క్లాసులో పాఠము చెప్పుచూ ఉపాధ్యాయుడు తన ముక్కును రుద్దుకొన్నాడు. వెంటనే ఆ యువకుడు లేచి నేరుగా కిటికీవద్దకు వెళ్ళి మూసియున్న తలుపులను తెరచి వచ్చి కూర్చొన్నాడు వాని ఈ ప్రవర్తనమునకు, ఉపాధ్యాయుడు కారణమడుగగా దాని కతని కేమియు తోచక, 'నా కట్లు చేయవలెనని తోచింది' అన్నాడు. దీనినే (Unconscious Motive) అంటారు. ఇది యైన తర్వాత, నతనిని మరల హిప్నటైజ్‌చేసి, కారణం అడుగగా, పూర్వ మదేస్థితిలో జరిగినదానిని చెప్పాడు. వెంటనే అతని కా స్థితి పోగొట్టి, మామూలు స్థితికి తెచ్చారు. అప్పుడు మరల ప్రశ్నింపగా అతని కేమియు తోచలేదు. ఉపాధ్యాయుడు అతని నడవడికి కారణమును వివరించిన తర్వాత అతను తెలుసుకొన గలిగాడు

ఇక ఒకరినెట్లు హిప్నటైజ్ చేస్తారో తెలిసికొందాము. సాధారణముగా జనసంఖ్యలో నైదవవంతును సులభముగా హిప్నటైజ్ చేయవచ్చు. పసివారికన్నా యుక్తవయస్సులో ఉన్నవారిని హిప్నటైజ్ చేయుటం సులభము. ఏలన పసివారియందు ఏకాగ్రత (Attention) తక్కువగా ఉంటుంది. కాని

32-వ పేజీ చూడండి



"ఇవాళాఫీసరు తిట్లుతిన్నాక ఇల్లేనయమనిపించిందనుకో..."



సమర్థతకు సత్కారంగా 94 చిత్రాలు
అందుకున్న 'గుమ్మడి'

తెరమీద
తెరవెనుక

వీరా

ప్రతిభా, పట్టుదలా-రెండూ చక్రాలు కాగా, శతచిత్రయాత్రా రథంమీద శ్రీ 'గుమ్మడి' ఈ వ్యాసం మీరు చదివే వేళకు 94వదో 95వదో 'మైలురాయి' దాటుతూ ఉంటారు. మరో "బౌండరీ" కొడితే [4 చిత్రాలు] సెంచురీ పూర్తి చేస్తారు.

అనుభవం, అధ్యయనం జోడించుకుని, మితంగానూ, జనహితంగానూ నటించ గల సమర్థత శ్రీ గుమ్మడి వేంకటేశ్వరరావులోని ప్రతిభ, ప్రత్యేకత. పది పన్నెండు ఏళ్ళల్లోనే, శరవేగంగా అగ్రస్థాయికి వచ్చి తెరమీదా—తెర వెనుకా కూడా సంస్కారం, సమర్థతా గల వ్యక్తిగా స్థిరపడ్డారు. 'చలనం' [ఎందరో మారుతారు గాని, ఆయనకు ధోకా లేదు] లేని నటుడాయన

ముప్పైఆరో, ఏడోఏళ్ళు మాత్రమే గల శ్రీ గుమ్మడి ఇప్పుడు కడుతున్న వేషాలూ, జీవిస్తున్న పాత్రలూ చూస్తే-ఇతనికి గల భవిష్యత్తు లెక్క చాలా ఘనంగాను, అయిన కాలానికి రెండు మూడింతల ప్రమాణంలోను ఉంటుంది కరుణా రసభరితాలైన పాత్రలలోనే ఆయనను జనం యెక్కువగా ఇష్టపడుతున్నారు. ప్రశంసలూ, పత్రాలూ సన్మానాలు అందిస్తున్నారు. అయితే ఆయన 'కారక్టర్ యాక్టర్.' అన్ని వేషాలు వొప్పించగల నటుడు.

జీవితం నెరవేరిన స్వప్నం

ఏడుగురు పిల్లలూ, సంసారం, సొంత ఇల్లూ, తనూ, సగర్వంగా చెప్పుకో గల 'కెరీరూ', సాధించిన ఆశయాలూ, తీరిన ఆశలూ - ఇదీ సంక్షిప్తంగా ఇవాళ 'గుమ్మడి' కథ. నూరు చిత్రాలు పూర్తి చేసుకునే ముందు "ఇప్పుడో, ఈ ఏడాది తిరగకుండానో సెంచురీ కొట్టమని" అభినందిస్తూ పలకరించానాయనను నేను

"థాంక్స్" అన్నాడాయన నిండుగా నవ్వుతూ - నమస్కరిస్తూ. శ్రీ గుమ్మడి సౌజన్యంగా, కలుపుగోరు-తనంగా పలకరించే వ్యక్తి.

'కుల గోత్రాలు' 'తిమ్మరుసు' 'సిరిసంపదలు' అతని పోయినేడాది మచ్చుతునకలు— ఇవి మూడూ ఢిల్లీ సత్కారం అందుకున్నాయి.

ప్రేక్షకుల మన్నన

అప్పాజీ అంటే గొప్పగా వినిపిస్తుంది. 'తిమ్మరుసు' అంటే తెనుగు వాళ్ళకు గర్వంగా ఉంటుంది. ఒక రాజు వీరాజ్యాన్ని చేసిన మహామంత్రి,తిమ్మరుసు. ఆ పాత్రను 1950 సం.లో 'గుమ్మడి' వేస్తాడూ అంటే ఎవరూ ఏమీ అనుకునేవారుకాదు. అప్పుడీ మూడక్షరాలకు ఒకే అర్థం. కాని, ఈ వేషం శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ధరించినప్పుడు 'గుమ్మడి' అనే మాటకు ప్రేక్షక హృదయాల్లో ఒక 'ఉనికి' ఉన్నది. ఒక నమ్మకమున్నది. శ్రీ గుమ్మడి 'తిమ్మరుసు' చిత్రంలో సమర్థవంతంగా సిన్సియర్‌గా ఆ పాత్రను జీవించినందుకు తార్కాణగా ప్రెసిడెంట్ అవార్డ్ (62) నందుకున్నదా చిత్రం.

కష్టార్జితం అతని కెరీర్

శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు కథ కూడా అదృష్టం— అనుకోని అవకాశం అనే రెండు చిత్రాల పూల రథంకాదు. ఒక్కో మెట్టూ—అవి ఎక్కే ముందు ఎంతో కష్టం, కృషీ గడిచాయి.

ఇవాళ క్లిష్టంగా ఉన్న పాత్రను స్పష్టంగానూ, దుష్టుగా ఉన్న పాత్రనైనా ఇష్టంగానూ, జీవించి "కారక్టర్ యాక్టర్" అనే ప్రఖ్యాతిని పుంజుకున్న నటుడు శ్రీ గుమ్మడి. గత నాలుగు సంవత్సరాలుగా 'బెస్ట్ సపోర్టింగ్'రోలు అతని సొంతం—అతని తపః ఫలితం—

శతచిత్రయాత్రలో.....

శ్రీ గుమ్మడి యిప్పుడో పై నెలలోనా సెంచరీ కొట్టేస్తే ఆశ్చర్యపోనక్కర్లేదు. అలా చేస్తే అతనికి కొద్ది రోజుల్లోనే పూర్తి తెలుగు చిత్రాల "బౌండరీలు" కొట్టిన ఖ్యాతికూడా దక్కవచ్చును.

తెనుగు చిత్ర పరిశ్రమలో ఒక విశిష్టత



ధూమపానంలో కూడా చెరగని గాంభీర్య

పేర్కొనతగ్గది ఉన్నది. ఇక్కడ 'ఉపపాత్రధారు ఒక 'స్టేటస్'ను సాధించారు. హీరో హీరోయి కంటే, తెనుగు సినిమాల విజయానికి యీ స ర్టింగ్ రోల్స్" మీద భరోసానజే సందర్భా కూడా ఉన్నాయి. అలాంటి ఘనత సాధించిన మే నటులలో శ్రీ గుమ్మడి ఒకరు— సుమారు 9 95 చిత్రాలు ఆయనకు క్రెడిట్‌లో ఉన్నాయి.

హుందాతనం గల పాత్రలూ, కరుణార్ద్రి రస భూతిని యివ్వగల తత్వాలూ శ్రీ గుమ్మడికి 'పా వలన సమకూరిన సనులు'—

'సాధన' 'తపస్సూ' అనే వాటికి ఈ కృ సమాజంలో చోటుఉంటే అది ఇలాంటి నట వల్ల నిరూపిత మవుతుంది. ఈయన తెరమీ వయస్సు ఏభయ్యోపడిలో ఉంటుంది. కాని, ఈ నకు అసలు వయస్సు ముప్ఫైఆరు మాత్ర

ఈ ముప్ఫైఆరు సంవత్సరాలలోనే ఈయ జీవితం రకరకాల అనుభవాలను చూపింది. రకాల పాత్రలను చవి చూపింది. మీద జీవించింది. ఒక "సంస్కారం ఒక సంసార ఒక "సంస్కృతీ—ఒక కృషీ" ఒక "కృషీ— స్థాయీ" ఇవి శ్రీ గుమ్మడి సగర్వంగా ఫీలైం వస్తువులు—


పాత్రల ప్రసక్తి

'నమ్మినబంటు'లోని ఇతనిపాత్ర మరవు ద్దైతే, 'మా ఇంటి మహాలక్ష్మి'లోని పా ప్రసంశనీయమైనది.

ఈయన ఇంచుమించు పదకొండు చి లకు అవార్డులు సాధించి పెట్టడంలో తన స్సునూ, కృషినీ ప్రసాదించారు. పాతిక చిత్రా శతదినోత్సవం జరిగితే ఆ సంబరాన్ని పంచుకున్నా

Eight new fashion-fresh colours!





గుమ్మడి చిత్రాలలో అవార్డు పుచ్చుకున్న చిత్రాలు పేర్కొనదగినన్ని వున్నాయి.
ఈ సన్మానం "తిమ్మరుసు"కి.

ఈ నటునికి ఈ 'స్థాయి' 1963లో ఉన్నది కాని, దీని నాంది మూడో ఫారంలో 1946లో తొలి డ్రామా వేసినప్పుడే పడిఉండాలి ఈ కోర్కె అనక కాలేజీలో నాటకాలాడే రోజుల్లో బలపడి ఉండాలి— పిదప సినిమాలు పిచ్చిగా చూసేటంత గట్టిగా పెరుకుని, '46లో చదువు మానిపించి, తాలికంపాడులో 'ట్రూపు' తయారు చేయడంతో స్థిరపడి ఉండాలి

దుర్యోధనుడుగా....

శ్రీ గుమ్మడికి స్టేజిమీద దుర్యోధనుడు వేషం ఒకటి, 'మాధవపెద్దిగారి పరిచయ మొకటి మొదటి క్రెడిట్'లు

"నేను పద్దెనిమిదిసార్లు జారిపాసమ్మ చూశా వంటే నమ్మండి" అన్నాడాయన

తెరమీద 'గుమ్మడి', నిజ జీవితాన శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, నేడు హాయిగా, తృప్తిగా సంసారం సినిమా—సాగరం—రెండూ ఈదుతున్న గజఈత గాడూ—ముస్సురీ సమన్వయంగా "మంచి వ్యక్తి"

నవ్వుతూ, కలుపుగోలుతనంగా పలకరించి "రండి రండి" అంటూ ఆయన ఆహ్వానించారు

ఇల్లు కళకళ లాడుతున్నది చెక్కు చెదరకుండా లేవు— వస్తువులన్నీ— అలాగని చెల్లా చెదురుగానూ లేవు పైగా 'తెమగుదనం' 'సంసారపక్షం' స్ఫురిస్తుంది ఈయన 'డ్రాయింగ్ రూమ్'లో— పిల్లలే ఈ ఇంటికి ప్రత్యేకమైన కళ

ఈయనకు చిత్రరంగంతో ప్రవేశం '50లో

తెరమీద - తెరవెనుక

అయింది గాని, వివాహం '44లోనే అయింది ఇవాళ ఆయన ఇంట ఆయన కన్నుల పండువుగా [మూడు పూలూ, ఆరు కాయలుగానే ఉండాలికదా] ఏడు గురు సంతానమున్నారు ఐదుగురు అమ్మాయిలూ, ఇద్దరబ్బాయిలూ— ఆయనకు

సరస సంభాషణా ప్రియత్వం

శ్రీ గుమ్మడి మంచి సంభాషణా ప్రియులు నవలలు చదవడం, ఇంగ్లీషు సినిమాలు చూడటం అనేవి సర్దాలు వాటితోపాటు నిశితమైన పరిశీలనాశక్తి ఒకటి ఈయనలోని గుణం

దుర్యోధనుడు వేషంవేసినా ట్రూపుతో 'నాయకురాలు నాటకం, ఆడినా, తెనాలిలో వ్యాపారం పెట్టుకుని చేసుకుంటూఉన్నా—సినిమాలలో చేరాలనే కోరికా,తదనుగుణంగా ప్రయత్నం రెండూ వుండాలి

తొలి చిత్రం అదృష్టం

మొదటిసారి "ప్రయత్నం ఫలితంగా" రూపొందినది టి ఎన్ టి సౌందరరాజయ్యంగార్- తీసిన అదృష్టదీపుడులోని విలన్ పాత్రతో దరిమిలాన అతనికి ఈనాడు వచ్చిన, వస్తున్న "సెన్సేషన్" 'ప్రియురాలు' లో దొరికింది

తెర : రంగస్థలం

శ్రీ గుమ్మడిని నేను తెరమీద నటునికా, స్టేజీమీద నటునికా తారతమ్యమెక్కడా ? అని పరిగ్గా కలిపి చూశాను ఈ రెండిటి 'వ్యక్తి' యొక్క వున్న అంతరం నటుంలో గుమ్మడి శ శ్రీ గుమ్మడి "ఈ రెండు రంగాలకు చాలా ఉన్నాయి" అంటారు

"రంగస్థలంమీద నటుడే సర్వాధికా రంగంమీదకు ఎక్కగానే బాధ్యతా, ఐదువూ అతని నెత్తిన పూర్తిగా ఉంటాయి వెంటనే రాగల అవకాశాలుంటాయి వాచకం, ఆంగికాభినయనం — వీటిలో ఉన్నాయి" అంటారు శ్రీ గుమ్మడి

స్టేజీమీదా 'వాచకం' చాలా ముఖ్యం ' డెలివరీలో''ని "మాడ్యులేషన్" సినిమ క్లోజప్పంతగా వాడుకోదగుననిపిస్తుంది నాకూ

శ్రీ గుమ్మడి తెరమీద నటుని బాధ్యత దర్శకునిదే ఎక్కువ బాధ్యత అనే ఒప్పుకుంటారు "ఇక్కడ సినిమా ఇది సమష్టికృషి పైగా నిర్మాత చివరికి కుడే అవుతాడు ముఖకవళికలకు మూ ప్రకటనకు, కవి—మాటలలో పలికని సరఫరాకు కెమెరా నటునితో సహకరించి తో ఎస్తుంది గనుక, తెరమీద నటునకు కెమెరా "ఆడియన్స్"— అది ఎలా చూస్తే అవే అలా చూస్తారు"

(సశేషం)

హిప్నాటిజమ్

27 వ పేజీ తరువాయి

కొందరు మనోశాస్త్రజ్ఞులు, కొన్ని ప్రత్యేక పద్ధతు లనుసరించి బహు కష్టముతో జంతువులను కూడ హిప్నటైజ్ చేసినట్లు చెప్పుదురు. హిప్నటైజ్ చేయుటకు, హిప్నటైజ్ చేయబడువారి చదువు సంధ్యలు, లింగభేదములతో అవసరములేదు. అనగా, చదువుకొన్నవారిని, లేనివారిని, పురుషులను, స్త్రీలను ఒకేవిధముగా హిప్నటైజ్ చేయవచ్చును. కాని హిప్నాటిజమ్ యొక్క తీవ్రత (Intensity of the state of hypnosis) హిప్నటైజ్ చేయువానియందు హిప్నటైజ్ చేయబడినవానికి ఉండే నమ్మకముమీద ఆధారపడిఉంటుంది.

హిప్నటైజ్ చేయువారు వారి శక్తి కనుగుణముగ నొక పద్ధతి నేర్పరచుకొందురు. కాని, సాధారణముగ నుపయోగింపబడున దీ క్రింది విధముగా ఉంటుంది. హిప్నటైజ్ చేయబడువాడు వెలుతురు తక్కువ, ప్రశాంతం అయిన వాతావరణం గల నొక గదిలో అనువుగా (Reclined) కూర్చొనాలి. అతని కంటికి సూటిగా నున్న నొక ప్రకాశవంతమైన వస్తువునుంచి, దాని నాతడు రెప్పలార్పకుండ చూచు నట్లు చెయ్యాలి. కొంచెము తాళి, ఒకే విధమైన ('బోర్ అనిపించే విధంగా!') గొంతుకతో—'ఇప్పుడు నీ కనుబొమలు నొప్పివేయుచున్నవి. అది ఇంకా అధిక మగుచున్నది. నీ కనురెప్పలు బరువుగా నున్నవి. అవి మూతపడుచున్నవి. నీకు నిద్ర వచ్చుచున్నట్లు న్నది. నిద్ర వచ్చినది. నీవు నిద్రపోవాలి' అని అంటూ, నతనిని నిద్దురపుచ్చాలి. కాని అతనితో హిప్నటైజ్ చేయువాడు మాటలాడుతూ ఉండాలి. ఈవిధముగా హిప్నటైజ్ చేయబడిన వ్యక్తి, హిప్నటైజ్ చేయువాడు చెప్పినట్లెల్ల చేస్తాడు.

ఈ సందర్భమున నేను పసివాడుగా నున్నప్పు డాడుకొను యాటలలో ఒకటి జ్ఞాపకమునకు వచ్చి నది. అది దాదాపు హిప్నటైజ్ చేయునటువంటిదే. ఒక బాలుడు మరియొకని చూపుడువ్రేలు నేకాగ్రతతో చూచుచుండమని చెప్పి—మాంత్రికునివలె యా బాలుని ముఖము చుట్టూ నా వ్రేలిని రెండు సార్లు చుట్టి ముక్కుకు పైగా రెండు కళ్ల మధ్య కొంచెము దూరములో నా వ్రేలి నట్లే యుంచుకొనిన, కొంతసేపటికి ఆ వ్రేలునే చూచు చున్న బాలునికి కళ్లమధ్య నెప్పిపుట్టి మైకము వచ్చినట్లగును. దీనిని చూచి తక్కిన బాలురు నవ్వుతారు. మనలో చాలమందీ యాటను పసితన మున ఆడినాము. దాని ప్రాముఖ్యం గ్రహించము.

హిప్నాటిజమ్ మూలమున (హిస్టీరియా) మొదలగు కొన్ని మనోవ్యాధులను పోగొట్ట వీలగు టయే గాక, శస్త్రచికిత్సలో వాడు మత్తు—మందు లకు బదులు కూడ దీని నుపయోగించవచ్చును హిప్నటైజ్ చేసి ఒకనికి శస్త్రచికిత్సను చేసిన, వానికి మామూలు ఆపరేషనులందుండు షాక్ కూడ తెలియకపోవును. ఇది అంతా మంచి అనుభవజ్ఞులు చేసినచో మంచి ఫలితములు వస్తాయి. అట్లుకాక ఎవరైన అనుభవము లేనివారు చేసిన దీనివల్ల నాపదలు కూడ సంభవించును.

ఇంత శక్తివంతమయ్యు దీనిని శాస్త్రజ్ఞు లెందుకు

విరసించిలో తెలిసికొనవలెనన్న దీని చరిత్ర నొకింత తెలిసికొనుట మంచిది.

ఆదినుండి ఇది ఫలాన అని తెలియకపోయినను హిప్నాటిసముల వంటి ప్రక్రియలు జరుగుచుండె డివి. దెయ్యం—పట్టటం, దైవము వచ్చుట, ఇటు వంటి స్థితికి చెందినవే.

ఈ ప్రక్రియను స్వయముగా ఇతరులయందు ప్రేరేపించి, దీనియొక్క విశిష్టతను కనుగొనినవాడు మెస్మర్ (1734—1815). ఇతను నక్షత్రముల వలె అయస్కాంతములు కూడ మనుష్య స్వభావమును మార్చు శక్తి కలవని నమ్మాడు. అయస్కాంతమును మనుష్యునికి తాకించి ఇతనీ ప్రక్రియను కలుగ జేస్తూ ఉండేవాడు తర్వాత కొన్ని దినములకు, అయస్కాంతము కూడ లేక, వట్టినే ఈ ప్రక్రియను ప్రేరేపింప కలిగాడు. దీని కితడు 'అనిమల్ మాగ్నటిసమ్' కారణమనీ, అది తనయం దున్నదనీ నమ్మాడు. దీనిని పారిస్‌లో ప్రజలకి చేసి చూపు టయే కాక, దీనివల్ల కొన్ని మనోవ్యాధులను పోగొట్టుతూ ఉండేవాడు.

ఈ 'అనిమల్ మాగ్నటిసమ్' అందరియందున్న ట్లును, దీని శక్తివల్ల ఇతరుల మనఃప్రవృత్తిని సరిదిద్దవచ్చుననియు వాన్‌హెల్‌మాన్ట్ (Van Helmont 1577—1644) అను నతడు చెప్పెను. ఈ అనిమల్ మాగ్నటిజమ్‌ను గురించి తెలుసుకొనుటకు పారిస్ ప్రభుత్వము, ఒక శాస్త్రజ్ఞుల జట్టును నియమించింది. వీరు ఈ ప్రక్రియ నంతటి నారసి 'అనిమల్ మాగ్నటిసమ్' నాదసంభవ మని తీర్మానించారు. తర్వాత ఫ్రెన్చి—ప్రభుత్వము దీనిని విశదపరచిన 20000 ఫ్రాంకు లిచ్చెదమని మెస్మరును కోరింది. కాని అతడు దీనిని తిరస్క రించాడు. ఎందుకంటే, అతనికి ప్రక్రియను ప్రేరే పించుటకును, దీనివల్ల కొన్ని మనోవ్యాధులను పోగొట్టుటకును తెలిసినే కాని, ఇది ఎట్లేర్పడు చున్నదీ తెలియదు. దీనికంతకు తనలో నున్న యొక యద్భుతశక్తియే కారణమని అనుకునేవాడు. అటుపై ఫ్రెన్చి—ప్రభుత్వమును, ప్రజలును, ఇతని నొక మాంత్రికుని క్రింద జమకట్టి విరోధ రించారు.

1842 వ సం. న (Ward) వార్డు అను నతను ఇంగ్లండునందు ఒక రోగియొక్క కాలును, హిప్నటిక్ స్థితిలో తీసివేశాడు. అప్పుడు దీనిని చాలమంది నమ్మలేదు. వెనుక జేమ్సు ఎస్డెయిలి (James Esdaile 1808—1859) అనే వ్యక్తి కలకత్తాలో పనిచేయుచు ఈ పద్ధతి ననుసరించి మూడు వందల పైగా పెద్ద ఆపరేషనులు చేశాడు. దీనివల్ల రోగికి ఆపరేషన్ షాక్ కూడ లేకపోయేది. కాని ఈ కాలముననే ఈథరు, క్లోరోఫారమ్ మొద లగు మందులు కనుగొనబడుటచే దీనికంత ప్రాము ఖ్యము రాకపోయినది

అటుతర్వాత జేమ్సు బ్రెయిడ్ (1795—1860) అను నతడు ఈ ప్రక్రియ నమ్మిక (Suggestion) వల్ల కలుగుచున్నదని కనుగొ న్నాడు. ఇతడే దీనికి హిప్నటిసమని పేరు పెట్టాడు.

వెనుక ఫ్రాయిడ్ (Freud 1856—1939) బ్రూయర్ (Breuer) అనువారు, చార్కొట్, బెంతామ్‌ల వద్ద దీనిని గురించి నేర్చుకొని, ఈ ప్రక్రియ నుపయోగించి మనోవ్యాధులను ని ర్తించుచు 1895 వరకు నొకటిగా ఉండేవారు. (1895 వ సం. న) బ్రూయర్ ఈ పద్ధతిలో సువారు చేయబడిన వారికి తిరిగి నవే మనోవ్యాధుల వచ్చుటచేతను, మరియు నీ పద్ధతిలో రోగుల వైద్యులను ప్రేమింప మొదలిడుటతోను, 189[illegible] వ సం. న బ్రూయర్ దీనిని ఫ్రాయిడ్‌కే వద వేశాడు.

అటుతర్వాత తర్వాత ఫ్రాయిడ్, ఫ్రీ అసోషియ[illegible] పద్ధతిని కనుగొన్నాడు. రోగికి తనయందు నమ్మకన కల్గునట్లు (Rapport) చేసుకొని, ఏదైన న[illegible] పదమును చెప్పి, దాని ననుసరించి రోగికి తో[illegible] వాటి నన్నిటిని చెప్పమనుటయే ఫ్రీఅసోషియ[illegible] అంటారు

దీనికి తోడు కలల నారయు (Dream Analysis) విధమును కూడ అతడు కనిపెట్టా[illegible] ఈ రెండును కలిసి, రోగియొక్క హీన ప్రజ్ఞ[illegible] (Unconscious) దాగియున్న మనఃక్లేశముల[illegible] తెలిసికొనుటకు, హిప్నాటిసమ్ కం[illegible] నధికముగాను, సులభముగాను ఉండేది అంతేక మనోవ్యాధి పీడితుడు, తన రోగ కారణము[illegible] తెలుసుకునేటప్పుడు తానుగూడ పాల్గొని, త[illegible] తెలిసికొన్నప్పుడే ఆ వ్యాధి నెమ్మదిస్తుంది. [illegible] హిప్నాటిసమునందు వీలుకాదు. అందుకనే వ[illegible] శాస్త్రజ్ఞులు ఈ పద్ధతిని విసర్జించవలసివచ్చిన[illegible]

ధైర్యం వచ్చింది. ఆ ధైర్యంతోనే టీచరు—ముఖం లోకి ఆ సక్తిగా చూస్తూ "అంటే ?" అన్నాడు.

"చూడు, నాకు వచ్చేది నలభై రూపాయలు.." అంటూ, తనబాధ చెప్పుకుంది

"అయితే మీ దగ్గర డబ్బులేదా టీచర్‌గారూ?" అన్నాడు

శశి తలూపింది.

"అయితే మీరు అన్నం......"

ఈ ప్రశ్నతో శశికి నవ్వు, ఏడుపు—రెండూ వచ్చాయి

"ఏం తింటం బాబు—ఒకరోజు తింటే, ఒక రోజు పస్తు !" అంది నిట్టూరుస్తూ

కిష్టుడు మాట్లాడలేదు ఈ మౌన జ్వాలలో వాడి హృదయం దగ్ధమైపోతున్నది అనంత వినీలాకాశంలాంటి ఆవేదన వాడి అంతఃకరణాన్ని మెలిపెట్టివేసింది. అంతకన్నా వాడికి టీచర్‌మీద జాలి ఎక్కువైంది. ఈ దృష్టితో చూస్తే, టీచర్ తనని కొట్టటం పొరబాటునే చేసిందనిపించింది

"ఇదే మా ఇల్లు ! నే పోతాను" అన్నాడు

శశి తలూపింది

నడుస్తుంటే, అనుభవాలు గాయం చేశాయి ఆమె హృదయాన్ని.

ఇవ్వాళ వెంకటేశం వస్తాడు

గతవారంనుండి ఒకటే మాట చెపుతున్నాడు: "త్వరలో డబ్బు వస్తుంది శశి! ఇహ, మనిద్దరం ఎవరికి తెలీని లోకాలకి పోయి " అన్నాడు తనని దగ్గరగా తీసికొని ఎంత మధురానుభూతి ఆవాడు.

రాళ్ళు - రెక్కలు

2 —వ పేజీ తరువాయి

నిజంగా వస్తాడా ! వెంకటేశం మోసం చేయడు కదా ?

* * *

బయట వాతావరణం అంత బాగాలేదు. పొద్దు ట్నుంచి ఎండకాసింది కాసినట్లే ఉంది. సాయం కాలం— కావటంతోనే మబ్బులు పట్టినయి చీకట్లు క్రమ్ముతున్నాయి. అయితే వాన మాత్రం కురవ టంలేదు కాని, వాన వచ్చే సూచనలు ఎక్కువ అవుతున్నాయి.

కిష్టుడు కాలు—గాలిన పిల్లిలా వరండాలో తిరుగుతున్నాడు

నాన్న ఇంతకుముందే డబ్బు తెచ్చి అలమారులో పెట్టి వెళ్ళాడు ఎంతో తెలీదు కాని, అందులో చాలా డబ్బు ఉంది తను ఒక్క పది—రూపాయలు తీస్తే ఏం ? తండ్రికి తెలుస్తుందా ? తెలిస్తే ? అయినా అది తనకోసమా ఏమిటి ? టీచర్‌కోసరం నిన్న టీచర్ తన దారిద్ర్యాన్ని గురించి చెబుతూంటే వాడి గుండె తరుక్కుపోయింది ఆ టీచర్‌మీద అభిమానం పెల్లుబికింది ఎలాగైనా ఇవ్వాలి అని నిన్ననే అనుకున్నాడు. కాని, ఎలా ?

గడియారంలో కాలం చిక్కుకుపోయి వెర్రిగా ఏడుస్తున్నది బయట చీకట్లు క్రమ్ముతున్నాయి ఈదరగాలి రివ్వున వీస్తుంది

మెల్లిగా ఇంట్లోకి తొంగి చూశాడు తల్లి కాఫీ పెట్టటంలో నిమగ్నురాలై ఉంది

ఎవరూ లేరని ధైర్యం తెచ్చుకుని అలమా దగ్గరికి చేరాడు కాని, ఏదో సహజ దౌర్బల్యం వా[illegible] ఆవరించింది. ఇది ప్రథమం; ఇంతకుముం ఇలాంటి పని చేయలేదు వాడు.

చిన్నప్పుడు క్లాసులో చదువుకున్నాడు: "సత్యమునే పలుకవలయును. దొంగతన చేయరాదు.." గింగురుమన్నాయి చెవుల్లో.

తప్పే ! రెండడుగులు వెనక్కి వేశాడు. [illegible] దీనంగా టీచర్‌ముఖం వాడి కళ్ళల్లో మెదిలింది

చలించిపోయాడు; ఈ సంఘర్షణలో [illegible] లేత హృదయం నలిగిపోయింది.

తప్పదు, తప్పయినా సరే, "నేను తప్పు చే[illegible] న్నాను. నన్ను క్షమించు దేవుడా!" అని [illegible] కున్నాడు

వాడి ఆవేదన ఎంత తీవ్రమైనదంటే, ఒక్క నిముషంకూడ ఉండలేకపోయాడు

తల్లి కాఫీపెడుతూఉంది

ఎవ్వరూ లేరు

ఎక్కడ లేని ధైర్యాన్ని కూడదీసికుని పది [illegible] యలు తీశాడు

వాడి నరనరాలు గజగజ వణికిపోయా[illegible] తీశాక, నూటనాలుగు డిగ్రీల జ్వరంతో [illegible] రోగివలె కుప్పకూలిపోయాడు వాడి నాసికా పుట నుండి వేడి నిట్టూర్పు జారిపోయింది [illegible] గుండెలు నిముషానికి రెండువందల పొర్లు [illegible]



టినోపాల్ యిచ్చే మెరుగు

మీ దుస్తులకు టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టండి— కళ్లు మిరుమిట్లు గొలిపే అదనపు తెల్లదనం. ఒక్క టినోపాల్ మాత్రమే మీ తెల్లని దుస్తులను నిజంగా తళతళలాడేలా చేస్తుంది.

ఇంకా, టినోపాల్ ఎంతో పొదుపు కూడ.

టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టుకొనుటకు మీకు కాలము లేక డబ్బు ఏమీ ఎక్కువ ఖర్చు కాదు. టీ చెంచాలో నాలుగోవంతు టినోపాల్ ఒక బాల్చీడు దుస్తులను తెల్లగా చేస్తుంది.

జ్ఞాపకముంచుకోండి—

కొంచెము

టినోపాల్

తెల్లని దుస్తులను అన్నిటికన్న
తెల్లగా చేయును

టినోపాల్ జె. ఆర్. గెయిగి, ఎస్. ఏ. బాసెల్, స్విట్జర్లెండ్ వారి రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కు.

ఉత్పత్తిదారులు:
సుహృద్ గైగి లిమిటెడ్ వడి వాడి, బరోడా

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్టు బాక్స్ 965, బొంబాయి-1 బి.ఆర్.

TEL

SISTA'S-SG.172A

రాళ్ళు రెక్కలు

కున్నాయి. ఒక్క నిముషం వాడికి స్పృహ తప్పినట్లనిపించింది.

"అవ్మా, నే పోతున్నా—" అన్నాడు.

"కాఫీ తాగి పోరా" అంది తల్లి. కాని, వాడికా మాటలు వినిపించలేదు. టీచర్—ఇంటివైపు పరుగెత్తాడు.

టీచర్ ఇంటి తలుపు త్రోసి నిశ్చేష్టుడైనాడు.

మంచంమీద తండ్రి కూర్చుని ఉన్నాడు వాడి ఉత్సాహం నీరుకారిపోయింది. వాడి ముఖంలో రంగులు మారినాయి ఇప్పుడు తండ్రి ఇక్కడెందుకున్నాడు ?

తండ్రిని చూసి వాడెంత భయపడ్డాడో, వాణ్ణి చూసి తండ్రి అంత భయపడ్డాడు ఈ సంగతి వాడు బయటపెడతాడు. పథకం తారుమారు అవుతుంది.

అయితే కిష్టుడు తండ్రితో ఒక్కమాటకూడ మాట్లాడలేదు. తలదించుకుని వెనక్కి తిరిగాడు వాడికి దుఃఖం వచ్చినంత పనైంది. మంచి చెడుల సంఘర్షణని వాడి లేత హృదయం ఎంతసేపు భరించిందో; కనీసం అది టీచర్ కివ్వకలిగిఉంటే, సంతృప్తి లభించేది అసలు ఈ సమయంలో తండ్రి ఇక్కడెందుకున్నాడు? వాడి ఊహ కతీతమైన ప్రశ్న ఇది శేషప్రశ్న అయింది

ఆవేదనకి ప్రతిఫలం ఇదేనా ? ఇప్పుడేం చేయాలి? అంత డబ్బు తను ఎక్కడ దాస్తాడు? ఎలా దాస్తాడు? మళ్ళీ అక్కడే పెట్టేస్తే ? రేపు తీయగలడా ? అసలది అక్కడే ఉంటుందా ?

శశి వెనుకనుండి పిలుస్తున్నది అయినా వాడు వినటంలేదు వాడి మనస్సులో సముద్రాలు పొంగుతున్నాయి అగ్ని పర్వతాలు పేలుతున్నాయి నిలువ దొక్కుకోలేకపోయాడు ఎవరూ లేని ఏకాంత ప్రదేశానికి పరుగెత్తి ఏడిస్తే గాని, లాభంలేదు వాడి మనస్సులాగే ఆకాశం మబ్బులుక్రమ్మి జడివాన కురియసాగింది.

*　　　*　　　*

ఆ రాత్రి వాడు ఆ డబ్బును దాయటానికి ఎంత అవస్థ పడ్డాడో— ఎలాగైతేనేం ఫలితం దక్కించుకున్నాడు.

మర్నాడు ప్రొద్దున్నే సంచి బుజాన వేసుకుని బడికి పరుగుపెట్టాడు టీచర్ మెల్లిగా వస్తూంది!

"టీచర్‌గారండి !"

"ఏరా కిష్టూ! నిన్న వచ్చి, వెళ్ళిపోయావేం ?"

"ఏం చేయనండి. నిన్న మీ కిద్దామని వచ్చానండి ! కాని, మా నాన్న ఉన్నాడు మీ ఇంట్లో— అందుకని...."

శశి తటాలున ఆగిపోయింది

"మీ నాన్న.... అంటే ?" అంది.

"మా నాన్నండి. మంచంమీద కూర్చోలా ? ఆయనే ?"

"వెంకటేశంగారు...."

వాడు అవునని తలూపాడు.

"ఇది తీసికోండి."

"ఏమిటది ?"

వాడు జేబులోంచి నలిగిన పది—రూపాయల నోటు తీసి, టీచర్ చేతిలో పెట్టాడు.

"ఎందుకురా ఇది ?" అంది పది—రూపాయల నోటు చూడగ నిప్పుతూ.

"మీ దగ్గర డబ్బు లేదన్నారుగా. అందుకని—"

శశి నిర్ఘాంతపోయింది. ఆమె గుండెల్లో చేతులు పెట్టి కెలికినట్లైంది.

హఠాత్తుగా ప్రశ్న ఉదయించి హృదయాన్ని చిల్లులు పొడిచింది.

ఒకరి కష్టాన్ని చూసి ఓర్చుకోలేనివాడు తన కష్టాని కేం ఓర్చుకోగలడు ?

వెంకటేశం ప్రయాణానికి సిద్ధంగా ఉండమని చెప్పి వెళ్ళాడు. రేపే ప్రయాణం. రాత్రినుంచి ఎన్ని కలలుకంది? ఆ కలలన్నీ కల్లలేనా? తీరినట్లే తీరి, ఆశలు నిరాశలై పరిహసిస్తున్నాయి. ఈ క్షణం ఎంత భయంకరమైనది? కనీసం ఈ రాత్రి గడిచాకయినా, ఈ సంగతి తెలిసి ఉంటే— ఆకర్షణనుండి తప్పించుకోవటం ఎంత కష్టం ! కొందరు పూర్తిగా సుఖించటానికే జన్మిస్తారు. కొందరు పూర్తిగా దుఃఖించటానికే జన్మించింది. సుఖపడదామని ఎంత ప్రయత్నించిందో, అంత దుఃఖపడుతున్నది. ఇన్నాళ్ళు తను ఎండమావుల లోని జలంకోసమేనా పరుగెత్తింది ఏ శక్తి ఒకనాడు తన వెంటబడి జీవితం — వెంట పరుగెత్తించి ఈ చోటికి చేర్చిందో, మళ్ళీ ఆ శక్తే తన నిక్కడనుండి గెంటాలి ! "భగవాన్! నా కా శక్తిని ప్రసాదించు"

నిన్న తను కొట్టిన దెబ్బనే తట్టుకోలేనివాడు ఈ నాడు తను కొట్టబోయే శాశ్వతమైన దెబ్బకి ఎలా తట్టుకుంటాడు ? లేదు; వాడికలాంటి అన్యాయం తను చేయలేదు ఈ భ్రమణంలో మరోసారి ఓడిపోయింది, పరవాలేదు ఈ దెబ్బని తను తట్టుకోగలదు ఓటమి తన కలనాశం ఇడిగంట ఆలోచనలను చెదరగొట్టింది కిష్టుడు, టీచర్ ముఖంలో మార్పు కనిపెడుతూనే ఉన్నాడు కాని ఆ మార్పుకు కారణం మాత్రం వాడికంతుబట్టలేదు. ఆమె—ముఖం క్షణకాలం ముకుళించుకుపోయి తరువాత వికసించటం వాడు గ్రహించాడు. ఈ పది రూపాయలతో టీచర్—బాధ తీరుతుందా ?


శశి నిట్టూర్చింది. ఆ నిట్టూర్పులో ఒక సంతృప్తి ఉంది; ఆనందం ఉంది. ఆ రోజంతా పరధ్యానంగానే ఉంది పాఠంకూడా చెప్పలేదు కాని ఎక్కువగా కిష్టుడితోనే గడిపింది. ఎందుకీ ప్రేమ కిష్టుడంటే ? తన కలలు భగ్నం చేశాడనా?

కాదు; తన మనస్సుని జాగృతం చేశాడు. ఒక పొరపాటు నుండి తప్పించాడు. వెంకటేశం వివాహితుడని తనకి తెలీదు. రెక్కలున్నయ్యని ఎగరటానికి ప్రయత్నించింది. కాని, రాళ్ళు వాటిని కొట్టినయి. స్త్రీ పురుషుల మధ్య సరిహద్దుని చూపినయి. ఇక తనేం చేయగలదు ?

"కేవలం నన్ను ఓడించటమే, నీ అభిమతమయితే దాన్ని సంతోషంగా స్వీకరిస్తాను. కాని, దాన్ని భరించే శక్తి మాత్రం నాకు ప్రసాదించు భగవాన్!" అనుకుంది కళ్ళుమూసుకుని

ఆ మరునాడు టీచర్ ఎవరితోనో లేచిపోయిందని ఊరు ఊరంతా గుప్పుమంది. కాని, ఆ వ్యక్తి ఎవరో ఎవరికీ తెలీదు. శశి పోవటానికి గల కారణం వెంకటేశానికి బుర్ర బద్దలు కొట్టుకున్నా అంతు పట్టలేదు. అతడు మాత్రం ఊళ్ళోనే ఉన్నాడు. ★

మీ చర్మానికి తగినది



నివియా

ఇదే మీ చర్మానికి కావలసినది



నివియా క్రీమ్‌లో "యుసిరైట్" — అద్వితీయమైన, సహజ ప్రకృతి పదార్థము వంటిది ఉన్నది. రోజూ స్నానం వల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుచుండుట వల్లను గోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులను అది సమకూర్చుతుంది. నివియా మీ చర్మాన్ని మృదువుగాను, యౌవనయుతమైన ఆరోగ్య వంతంగాను వుంచుతుంది. మీ చర్మానికి వాడదగినది. నివియా. ఇప్పుడే!

నివియా — వివిధోపయుక్తమైన క్రీమ్

S&N

Lintas C-243-TEL

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ & జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, పోస్టుబాక్సు నెం. 1746, బొంబాయి-1

ధించినంతవరకు, మా ప్రాణాలయినా ఇచ్చి నీ తరఫున పోరాడటానికి సిద్ధంగా ఉన్నాము... కానీ, లార్డ్ నార్త్‌బరో బతికే ఉన్నాడంటావా?"

"తప్పకుండా! ఆయనే కాక, ఆయనతో బాటున్న శాస్త్రజ్ఞుడు కూడా జీవించే ఉన్నాడు. ఇద్దరూ వారి నిర్బంధావస్థలో దారుణమయిన కష్టాలనుభవిస్తున్నారు. తిరుగుబాటు లేవదీసిన దుర్మార్గుడు వారిని విడిచిపెట్టడానికి ఏభయి వేల పవున్లు అడుగుతున్నాడు."

ఇంత సేపూ అతను ఇంగ్లీషులో మాట్లాడాడు. ఫ్రెడరిక్ అతను చెప్పిన దానిని డచ్ భాషలోకి తర్జుమా చేసి వినిపించాడు, ఇంగ్లీషు రానివారికోసం.

పాల్ ఆయుధసామగ్రి తనిఖీ చేస్తూ ఉండగా నావికుడు తన తడిసిన గుడ్డలు మార్చుకున్నాడు. అతను చలికి వణకడం గమనించిన పాల్ ఒక గ్లాసులో జిన్ కొంచెం పోసి ఇచ్చాడు.

"మరో ప్రశ్న" అన్నాడు ఇంగ్లీషులో "మా మీద ఎప్పుడు దాడి చేద్దామనుకుంటున్నారో తెలుసా?"

"తెలుసు ... పొద్దున, మీ బెలూన్ వైపు చూస్తూ బర్లెట్ అన్నాడు: 'ఈ వింత ప్రయాణికులని చూసి వద్దాము. ఏమి కలిసివస్తుందో ఎవరికి తెలుసు! వారి పెట్టెలో ఏమేమి విలువకల వస్తువులున్నాయో! పెద్ద ప్రయత్నమేమీ అక్కర్లేదు - పిస్తోలో, కత్తో పుచ్చుకుని నాలుగు దెబ్బలు వేస్తే చాలు!' తిరిగి ఈ సాయంత్రం అన్నాడు: 'ఈ రోజంతా సరదాగా గడుపుదాము. ఇంతమంది సరదాగా కాలం గడుపుతున్నప్పుడు అదంతా మానుకుని గుంపులు గుంపులుగా పోవటం దేనికి? నాతో బాటు ముగ్గు

బెలూన్‌లో ధ్రువయాత్ర

21—పేజీ తరువాయి

రాస్తే చాలు. బెల్లూనిస్టులు నిద్రపోతూ ఉండగా మీదపడాలి! ముక్కలు ముక్కలుగా నరికి పారెయ్యాలి!...'

"చూశారుగా? మీరింక ఆలస్యం చెయ్యకుండా సిద్ధం కావాలి! నేను వాళ్లతో నిద్ర ముంచుకు వస్తోందని చెప్పి పడుకున్నాను. సందు చిక్కగానే తప్పించుకు వచ్చాను."

ఈ వివరాలన్నీ అవి చెప్పే వ్యక్తి నిజాయితీని తెలుపుతున్నాయి. బెలూన్ ప్రయాణికులు క్షణం ఆలస్యం లేకుండా తమ

విలేఖరి:- మీకు కుక్కలంటే యిష్టమా?

తార:-ఛీఛీ! కుక్కపిల్లలంటే యిష్టం.

చిట్టిబాబు (నైన్‌పూర్)

సన్నాహాలు ప్రారంభించారు. నావ పీరికి చాలా దగ్గరగా ఉంది. ఈశాన్యంగా సుమారు ముప్ఫయిమీటర్ల దూరం మించిలేదు. పడవ దాడి తీసేట్లయితే ఇటే వచ్చి తీరంమీద దిగి కొన్ని రాతి గుట్టలను చుట్టి బెలూన్ చేరుకోవాలి. తాము కనుక ఈ రాతిబండల వెనుక దాక్కుంటే దాడితీసే నావికులమీద తుపాకులు పేల్చవచ్చు. దానితో వారు వెనుదీయవచ్చు.

* * *

ప్రయాణికులు తమ కాపలా మొదలు పెట్టారు. నావికుడు కనుక హెచ్చరించకపోతే అందరూ హతులయిపోయేవారనే విషయం స్పష్టం అయిపోయింది. అసలు వారు అక్కడినించి చల్లగా తప్పించుకొనకుండా ఉండిపోవటానికి కూడా కారణం లేకపోలేదు; లార్డ్ నార్త్‌బరో, బర్లెట్ చేతుల్లోనే ఉండిపోతాడు. అదీకాక, షెక్‌స్పియర్ దోపిడీ నావగా సముద్రాల మీద విచ్చలవిడిగా తిరుగుతూ ఉంటుంది.

కొంచెం మబ్బుగా ఉంది. కాని, మరీ చీకటిగా లేదు. మబ్బు వెనక నుంచి చంద్రుని కాంతి మసకగా పడటంవల్ల ఆ పరిసరాలలో ఏమి జరుగుతున్నదీ మాత్రం తెలుస్తోంది.

నావ నుంచి తీరానికి పడవలోనే వచ్చితీరాలి. పడవలో వచ్చేవారి దిగేందుకు సౌకర్యంగా ఉండే చోటు ఏదో ఊహించి ఆ చుట్టుపక్కల మరింత జాగ్రత్తగా కాపలా కాయటం ప్రారంభించారు.

సముద్రం ప్రశాంతంగా ఉంది కొద్దికొద్దిగా మెరిసే నీటిమీద నా ఆకారం నల్లగా అస్పష్టంగా క పిస్తోంది అప్పుడప్పుడు లోప దీపాలు వెలిగి ఆరిపోతూఉండేవి కొన్ని సమయాలలో నావలో వార మాట్లాడుతూ ఉంటే వారి గొంత కలు కూడా వినిపించేవి.

ఒకగంట గడిచింది. మధ్యరాత్ర అయింది. కాని షెక్‌స్పియర్ నావలోనుంచి ఎవరూ వచ్చేట్లు క పించలేదు.

"నువ్వు పడమీద లేవన సంగతి గమనించరంటావా?" అ అడిగాడు పాల్, నావికుని.

"ఎప్పటికీ జరగదండీ! నా లంగరు వేశారనుకోండి, సముద్ర ప్రశాంతంగా ఉంటే చా రాత్రంతా తాగి తందనా లాడుత ఉండిపోతారు! నాకు తలనెప్పి ఉందని నటించాను. ఏదో మూ పడి నిద్రపోతూ ఉంటానని వార కుంటారు. పోనీ ఒకవేళ నాకో వెతికి నేను కనపడకపోతే స ద్రంలో పడిపోయి ఉంటాననుక వదిలేస్తారు!"



బెలూన్‌లో ధ్రువయాత్ర

చివరికి పడవమీద కొంచెం సంచలనం ఏర్పడింది. నావికులు పడవమీద నడవగా వారి బూట్లు చేసే చప్పుళ్లు, గిలకలమీద తాడు వల్ల ఏర్పడే శబ్దాలు, అని ఊహించారు బెలూన్ యాత్రికులు. చిన్న పడవ నొకదానిని నీటిలోకి దింపుతున్నారన్నాడు మారిస్. అందరూ జాగ్రత్త వహించాలని హెచ్చరించాడు

కొంతసేపటికి మారిస్ ఊహ సరి అయినదేనని తెలిసింది. ఒక చిన్న పడవ ద్వీపం వైపు వస్తోంది.

"అబ్బాయిలూ" అన్నాడు ఫాన్ ఎగ్ బర్గ్, "పడవ ఆగగానే తుపాకీలు పేలుద్దాము! నిశ్శబ్దంగా ఉండండి!"

అందరివద్దా తుపాకులు ఉన్నాయి. ఇవికాక మూడు రివాల్వర్లు, రెండు కత్తులు దగ్గరే ఉంచుకున్నారు ప్రతిఒక్కరికి అందుబాటులో ఉండేట్లుగా.

కొంతసేపటికి, నీటిమీద తెడ్లు పడే శబ్దం వారికి వినిపించింది. పడవ వచ్చి తీరానికి తగిలింది. నలుగురు దొంగలు పడవ దిగారు. అనుమానమేమీ లేకుండా బర్రెట్ వెనుక నడిచి వచ్చేస్తున్నారు. చీకట్లో కూడా అతని స్థూలకాయం గుర్తుపట్టేట్లుగా ఉంది. అందరూ ఒకరికొకరు దగ్గరగా నడచి వస్తున్నారు. వాళ్ళను సమీపిస్తూ ఉండగానే "ఫయిర్!" అనే ఆజ్ఞ వినిపించింది. వెంటనే పెద్ద ప్రేలుడు శబ్దాలతో ఆ ప్రదేశం దద్దరిల్లిపోయింది.

[ఇంకా ఉంది.]

విడాకులు

19-వ పేజీ తరువాయి

కబుర్లు ప్రారంభమైనా విడాకులమీద చర్చతో తప్ప అంతమయ్యేవి కావు. ఓవర్సీరు కుర్రాడి ధర్మమా అని విడాకుల విషయంమీద చాల జ్ఞానాన్ని సముపార్జించు కున్నారు అక్కడి పనివాళ్ళంతా. ముఖ్యం అమెరికా దేశపు సినిమాతారల జీవన విధానము (విడాకులకు సంబంధించినంతవరకు) అమితంగా ఆకర్షించింది వాళ్ళను.

భర్త నిద్రలో గురక పెడుతున్నందువల్ల విడాకులు తీసుకున్నదట ఒకతార.

గులాబీలంటే పరమ అయిష్టం ఒక తారడికి. అవంటే పరమ ప్రాణం అతని భార్యకు. విడాకులు తీసుకున్నారు.

ఒక నటీమణి తనకు జరిగిన ఒకానొక సన్మానానికి తనభర్త నలిగిన (కొద్దిగా) కోటుతోను, నిగనిగలాడేటట్టు పాలీషు పెట్టని బూటుతోను హాజరడం తనకు తలకొట్టేసినంత అవమానంగా భావించి భర్తదగ్గరనుండి విడాకులు పుచ్చుకొంది

ఒక నటుడికి నో సుప్రభాతాన తనభార్య వయసు మళ్ళిన స్త్రీగా కనిపించింది. విచారించి చూస్తే కారణం ఆమె వాడుతున్న (కంపెనీ) స్నో, పౌడర్లని తేలింది. ఆమె వాటిని విడనాడడానికి నిరాకరించడం వలన ఆ నటుడు విడాకులు తీసుకున్నాడు తనభార్య దగ్గరనుండి.

భర్త మరొక వూరికి వెళ్ళుతూ (కొన్ని గంటల పాటు!) ప్రేమ పురస్కారంగా తనకు ముద్దీయడం డం మరచిపోయినందున తనపై ప్రేమ నశించిన దనడానికి తార్కాణం మరేమి కావాలని ఆభర్తను విడాకు లడిగింది మరొక నటీమణి.

ఇలా ఎన్నెన్నో విషయాలు విని ముక్కుమీద వేలేసుకున్నారు అక్కడి పనివాళ్ళంతా. ఈ విషయాలన్నీ వినేసరికి ఒక అనుమానం మొలకెత్తింది వీరిగాడికి. ఉండబట్టలేక అడిగేశాడు ఓవర్సీరు కుర్రాడిని.

"మరిగంటే, తెలీక అడుగుతాను. యిలా యిడిపోయిన ఆ మడుసులంతా యిక బతికినంత కాలం ఒంటిరిగానే ఉండిపోతారా?"

పెళ్ళున నవ్వాడు వోవర్సీరు కుర్రాడు వీరిగాడి అజ్ఞానానికి. విడమర్చి యిలా చెప్పాడు. "విడాకులలో ఉన్న లాభాలు నీకేమీ అర్థంకాలేదు. విడాకులు తీసుకొని విడిపోగానే ఆడామగాకూడా తిరిగి పెళ్ళికాని వాళ్ళలో జమ అవుతారు. మనం పెళ్ళి కాని అమ్మాయిలను 'కుమారి ఫలానా, ఫలానా,' అన్నట్టుగానే అమెరికాలో విడాకులు పుచ్చుకున్న తరువాత ఆడవాళ్ళు 'మిస్ ఫలానా ఫలానా' అని పిలువ బడుతారు. వాళ్ళు తిరిగి తమకిష్టం వచ్చిన వాళ్ళను మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చును. మళ్ళీ విడాకులు తీసుకోవడం సంభవిస్తే మరొకసారి పెళ్ళి చేసుకోవచ్చు. వయసుతో నిమిత్తంలేదు. నీకు తెలియదేమో! ఇంతవరకు నలుగురు భర్తలకు విడాకులిచ్చి అయిదవ భర్తను పెళ్ళి చేసుకున్నది ఈ మధ్య ఒక హాలీవుడ్ తార."

ఏ రోజు కారోజు తను విన్న సంగతులన్నీ పొల్లు పోకుండా పట్టుకొచ్చి చెప్పేవాడు వీరిగాడు సోమాలుకు. మ్రాన్పడిపోయి వినేది సోమాలు. అవేమీ సరదా అయిన కబుర్లుగాను, మామూలు విషయాలు గాను అనిపించేవికావు సోమాలుకు. జమీందారుగారి యింటి ఛాయలకు పోవటమే మానుకుంది. చక్కగా ముచ్చటగా కనిపించే చిన్న జమీందారుగారు చిన్నరాణిగారు ఒకర్నొకరు ఒదిలేసుకున్నారంటే (విడాకులనేకంటె యిలా అంటేనే తనకు సరిగ్గా బోధపడుతుంది.) ఆయింటిమీద పిడుగు పడ్డట్టుగానో, లేక ఆయింటిని ఏదో భూతం ఆవహించినట్టుగానో ఉంది సోమాలుకు. వీరిగాడు చెప్పే మాటలకు వినుక్కునేది కూడాను అనేకమార్లు. అయిదుగురు భర్తలను పెళ్ళాడిన సినీతారను ద్రౌపతి పోల్చిన ఉదంతం వినగానే 'మన పురాణాలంటే చాల భక్తిగల దనడంవల్ల రోషంతో, 'ద్రౌపదిలాంటి ప్రతివతను అలాంటి నీతి జాతిలేని ఆడదానితో సమం సేయడానికి ఆళ్ళు మనసెలా వచ్చిందంట? ఆ పాండువులోళ్ళు జరిగిందేమిటో సరిగ్గా సెప్పకుండా కుంతీదేవికి అజ్జమడికో తాయిలం దొరికిందని సెప్పారు మరి. అప్పుడు కుంతీదేవి అలా ఆయితే అందరూ సమానంగా పంచుకోండి నాయనల్లారా అంది కన్నతల్లి ఆస్నె ఏం సేస్తారుమరి. అయిదుగురు కలిపి పెడ్లాడారు. అందరితోనూ సమానంగానే కాపరం సేయలేదేటి ద్రౌపతి? అందుకే ప్రతివ్రత" అంది.

* * *

ఆరోజు సోమాలుకు కూలిదొరికేరోజు. వీరిగాడు ఏరోజుకూలి ఆరోజు తెచ్చుకుంటాడు. సాధారణంగా యిద్దరకు గడవడానికి అది సరిపోతుంది.

> ప్రియుడు: సీతా! మొన్న నీతో సినిమాకి వచ్చిన అమ్మాయి చాలా బాగుంది! ఎవరు ఆ అమ్మాయి?
>
> ప్రేయసి: మా అమ్మ...
>
> కె. రంగారావు

అందువల్ల సోమాలు తనకూలి వారానికో పక్షానికో ఒకసారి ఉమ్మడిగా తీసుకుంటుంది. దానిని నిలవచేయడమో, లేక దేనికైనా పెద్ద ఖర్చులకు వాడుకోడమో చేస్తుంటారు. ఆరోజుకూలి అందగానే యింటికి రోజూకంటె ముందుగానే బయలుదేరింది సోమాలు. మధ్యదారిలో కిరాణా కొట్టువద్ద వాసన సబ్బొకటి కొన్నది. ఇంటికి చేరగానే శుభ్రంగా స్నానంచేసి ఉతికి యిస్త్రీ చేసిన తెల్లటి బట్టలు కట్టుకొంది. దొడ్లోని సన్నజాజులు తలలో తురుముకొంది. గుడిసె తలుపు బారుగా తీసి మొగుడికోసం ఎదురు చూడసాగింది రోజూ ప్రొద్దువాలకుండానే యింటికి చేరుకునే వీరిగాడు ఆ రోజు చీకటి పడుతున్నా రాలేదు. వీరిగాడితో పనిచేసే కొందరు ఆ దారిన పోతుంటే పలుకరించి అడిగింది సోమాలు వీరిగాడి గురించి. తనకంటె ముందుగానే వెళ్ళాడని వారంతా చెప్పారు. మనసులో ఏదో బెదరు ప్రారంభమైంది సోమాలుకు. పూర్తిగా చీకటి పడిపోయింది లోపలికివెళ్ళి కిరసనాయిలు దీపం వెలిగించి తిరిగి గుమ్మం వద్దకు వచ్చి నిలబడింది. అప్పుడే అటువెళుతున్న వీరిగాడితోటి పనివాడిని చూచి,

"అన్నా, ఆడి జాడేమైనా తెలుసా? కేకవేసింది.

పోతున్నవాడల్లా ఆగి, "ఎవర్నా, యీరిగా ఆడెప్పుడో ఎల్లిపోయాడు ఆడికీమధ్య యి కుల సంబడం పట్టుకుంది. ఏడపోయాడో ఏ అని నవ్వాడు.

ఆ మాటలకు వీరిగాడు విడాకులగురించి కబుర్లన్నీ యింకా మనసులో మెదులు తూ వల్ల తనూ నవ్వింది సోమాలు. ఆ విషయం యింకా మాటలు పెరిగి మరికొంతసేపు కున్నారు యిద్దరూను.

ఆ పనివాడు వెళ్ళిన కొంతసేపటికి వీ వీరభద్రావతారమెత్తి విసురుగా వచ్చి సో మీద విరుచుకు పడ్డాడు.

"ఏమే, ఏ రంకు మొగుడికోసమే యీ రం అంతావు? నీ కల్లిబొల్లి కులాసా క పడి ఎంత మోసపోయాను? నీ సంగతం పెట్టాలేవే యియ్యాళ దూరంగా ఆడ ఎంతమంది మగాళ్ళేనీకు? నీ యికయిక సకలు తీరడానికి ఎంతమంది కావాలే నీకు జావని. ఏమో అనుకున్నాను...."

ఆకాశం విరిగి మీద పడ్డట్టయింది లుకు. నోటమాట రాలేదు. వీరిగాడు తొక్కుతూ ఏవో మాటలు గట్టిగా అ ఉన్నాడు. సోమాలు అలాగే కూలబడిపో మాటలు చెవిని బడడం మానివేశాయి. ఎటో శూన్యంలోకి చూస్తున్నట్టున్నాయి ఎంత సేపయిందో తెలియదు. తెలివివచ్చే సరికి వీరిగాడు మంచంమీద పడుకొని

"కూడుతిని పడుకో" నెమ్మదిగా అంది సోమాలు.

ఆ మాటలు వింటూనే వీరిగాడు మంచంమీదనుండి లేచి,

"ఏటి, నీ సేతికూడా? నీతిలేనిదాని సే అది ఈ చవంనుండి జరగదు. ఈ చ నువ్వు నా కక్కర్లేదు" అన్నాడు.

ఆ మరునాడు ఉదయం సోమాలు లుగా పనిలోకి బయలుదేర బోయింది. 'సందూ పుల్లి' యివ్వలేదు.

"ఆగు." గర్జించాడు వీరిగాడు మీదనుండి.


సోమాలు ఆగింది అటు తిరగకుండా "ఇయాళతో మనసంగతి తేలిపోవాలి. వెల్లడం మానేయి"


ఎటో చూస్తూ అలాగే కూర్చుండి సోమాలు. కాలకృత్యాలన్నీ తీర్చుకొని తరువాత వచ్చాడు వీరిగాడు.

"నడు" అన్నాడు సోమాలుతో.

ఎక్కడికో అడుగకుండానే నడిచింది

ఆ గ్రామంలో ఏమైనా పిర్యాదుల గ్రామమునసబు, కరణం, మరికొంద యతీ సభ్యులుకలసి, విచారణచేసి, తో లిస్తుంటారు. పట్టణాల్లోలాగ ప్లీడర్లు పి స్తాలతో కూడిన ఖరీదైన వ్యవహారం చవుకగా తేలిపోయే న్యాయ విచారణ వల్ల బీదా బిక్కిజనం అంతా యిక్క





Grymix
FOR BABIES AND YOUNG CHILDREN
GRYMIX

తెయ్యవు. అర్థ రాత్రివేళ; కన్నీరు—పెట్టక” అన్నాడు.

కానీ, జోన్ కన్నీరు—పెట్టడం మానలేదు. ఆ రాత్రి డాసెల్వాని కొట్టి ఏడువందల రూపా యలు లాక్కున్నది తనేనని తిరిగి చెప్పాడు.

డాసెల్వా కొయ్యబారిపోయాడు. తన చెవుల్ని తనే నమ్మలేనట్టు ఉండిపోయాడు. ఆనక తమా యించుకుని, చెమ్మగిల్లిన కళ్లతో—“అయితే మరీ మంచిది. మన కష్టార్జితం మూడోవా డెవ్వడూ అనుభవించలేదు. నా ప్రాణస్నేహితుడివి నువ్వే అనుభవించావు. నా కదే చాలు” అన్నాడు గంభీ రంగా.

జోన్ ఓ క్షణం అలాగే ఉండిపోయి, ఆనక ఎగిరి గంతేసి “మిస్టర్ డాసెల్వా! ఈ విడ్డూరం విన్నావా ? నిన్ను చంపానన్న నేరంమీద నాకు పది హేను సంవత్సరాలు శిక్ష వేశారు. కానీ, నువ్వు చావలేదు.—బ్రతికే ఉన్నావు” అని అరిచాడు.

* * *

ఆనాడు తను డాసెల్వాని కొట్టి పారిపోతుండగా చెరుకు—తోటలో పని చేసుకునేవాళ్లు తనని చూసి వెంట పడి, పట్టుకున్నారనీ, రెక్కలు విరిచి స్టేష నుకి లాక్కెళ్లారనీ, దారిలో స్పృహతప్పి అచేత నంగా పడున్న డాసెల్వా శరీరాన్ని చూసి, బహుశా అతను చచ్చిఉంటాడని ఊహించి, అతన్ని చంపి

జరగని హత్య

17—వ పేజీ తరువాయి

నదీ తనే అయిఉంటాడని నిర్ణయించి, తనమీద ఒక దొంగతనం, ఒక హత్యానేరం మోపారనీ చెప్పాడు.

* * *

పోలీసులు శవాన్ని వెతకడానికి ఆ స్థలానికి వచ్చి, డాసెల్వా అక్కడ లేకపోవడంవల్ల బహుశా వంటకాలువలో పడి కొట్టుకుపోయిఉంటాడని నిర్ధారణ చేసిఉంటారు.

* * *

జోన్ అమితానందంతో గంతులు వేశాడు. తను ఎవర్నయితే చంపాడని పేరుపడ్డాడో, ఏ నేరంకోసం జైల్లో పడ్డాడో, ఆ నేరం నిరాధారం అయింది. పైగా, హతు డనుకున్నవాడు—తన ఆప్తమిత్రుడు—డాసెల్వా సజీవంగా తన కళ్ల ఎదుటే ఉన్నాడు

స్నేహితు లిద్దరూ పెరిగిన ఉత్సాహంతో ఆ గదిలో గంతులు వేశారు. ఒకళ్ల నొకళ్లు కౌగ లించుకున్నారు. ముద్దులు — పెట్టుకున్నారు. కుషీగా నాట్యం చేశారు.

అన్నీ అయ్యాక, జైల్‌గార్డుని పిలిచి అవసరంగా వార్డెన్ని కలవాలని చెప్పారు.

ఈ కేసు దర్యాప్తు మళ్లీ నా చేతుల్లోకి వచ్చింది. చివరికి జోన్, డాసెల్వా చెప్పినవన్నీ యదార్థాలని ఋజువయింది. చేయని హత్యకు బంధించిన కారణంగా, ఓ చిన్న క్షమార్పణ చెప్పు కుని, జోన్ని జైల్లోంచి విడుదల చేశాము.

జోన్ విడుదలయ్యేనాడు కంట—తడి—పెట్టు కుని, తన ప్రాణస్నేహితుడు డాసెల్వా విడు లయ్యేవరకు గొడ్డులా పనిచేసి, అతనివద్ద తను [illegible] రించిన డబ్బు కూడబెట్టి చెల్లిస్తానని వాగ్దాన చేశాడు. ఇంకా డబ్బు కూడపెట్టి లోకంలో లేనంత ఆనందాన్ని తన స్నేహితునికి అంటకట్టా ననీ, అతను విడుదలైననాడు ఘనంగా స్వాగతం ఇస్తాననీ, పంచభక్ష్య— పరమాన్నాలతో భోజన పెడ్తాననీ, “సుఖం” కలుగజేస్తాననీ దారుణమైన ప్రతిజ్ఞలు చేశాడు.

ఆరేళ్ల తరువాత డాసెల్వా విడుదల అయ్యా జోన్ అక్షరాలా తను చెప్పినట్టే చేశాడు.

ఎప్పుడైనా మానసిక శాంతిని కోల్పోయి నిస్పృహగా ఉన్నప్పుడు నాకు డాసెల్వా—జోన్ కథ గుర్తుకు వస్తుంది భగవంతుని లీల—మన అనుకున్నదానికీ, దైవ ప్రేరణకీ ఎంత తేడా అనిపిస్తుంది నాకు.

తీర్పులకు కట్టుబడి ఉంటారు.

వీరిగాడు సోమాలుతో కలసి అటువంటి విచా రణలు జరిగే గ్రామచావడికి వచ్చాడు.

“ఏం కావాలి?” ప్రశ్నించాడు గ్రామమునసబు ముందు తొట్రుపడి తరవాత కోలుకొని, “యిడాకులు” అన్నాడు వీరిగాడు

అక్కడ ఉన్నవారంతా ఒకరి మొగాలొకరు చూచుకొన్నారు.

“ఏం జరిగింది ?” మళ్ళీ ప్రశ్నించాడు మున సబు

ముందురోజు సాయంత్రం జరిగినదంతా వివరించాడు వీరిగాడు.

ఇక్కడ జరిగే న్యాయవిచారణలో సాధారణంగా ఎక్కువ ప్రశ్నలుండవు. వాది ప్రతివాదుల అభి మత మేమిటో తెలుసుకోడానికి కావలసిన ప్రశ్నలు వేస్తారు. ఇద్దరకూ అంగీకారమయ్యే విధానం ఏదైనా దృష్టిలో పడితే దానినే తకీమని తీర్పు యిచ్చేస్తారు

“నీవు చెప్పేదేమైనా ఉందా ?” అని ప్రతి వాది అయిన సోమాలు నడిగాడు మునసబు.

అప్పటికి వీరిగాడు చేస్తున్నదేమిటో పూర్తిగా అవగతమయింది సోమాలుకు. శరీరంలోని అన్ని జ్ఞానేంద్రియాలు మొద్దుబారినట్లయ్యాయి. మాట్లాడాలంటే పెదవులు చాల బరువుగా తోచాయి. ఏమని చెప్పాలి వీళ్ళకు ? ఇదంతా నిజంకాదని చెప్పాలా ? అది వీరిగాడికి మాత్రం తెలియదూ ?

“మను యిరిగినప్పుడు నేసెప్పేదేమీ లేదు. నే నెలాగో బతక్కపోను. మా యిట్టం.” అంది నెమ్మదిగా తలవంచుకొని.

విచారణదార్లకు కావలసిన సమాధానం దొరి కింది.

విడాకులు

“మీరిద్దరూ బయటకుపోయి మళ్ళీరండి. తీర్పుచెప్పుతాం.” అన్నాడు మునసబు. తరువాత యీ విధంగా తీర్పు యివ్వబడినది.

“మీకు విడాకులు యిస్తున్నాం. అనగా యీ క్షణంనుండి మీరిద్దరు భార్యాభర్తలుకారు. అయితే వీరిగాడు సోమాలుకు ప్రతినెలా పది రూపాయలు మనోవర్తి యీయవలసి ఉంటుంది ఇకమీరు వెళ్ళిరావచ్చు.”

వీరిగాడు ముసిముసి నవ్వులు నవ్వుతూ సోమాలువైపు చూచాడు సోమాలు తలవంచు కొనే ఉంది. ఎవరివైపూ ముఖమెత్తి చూడలేదు. నెమ్మదిగా అడుగులు వేసుకొంటూ తను పని చేసే పొలంవైపు నడిచింది.

గాలి స్తంభించిపోవడంవల్ల చుట్టుపట్ల ఉన్న చెట్ల ఆకులన్నీ వాలిపోయి ఉన్నాయి. ఎక్కడా సంచలనంలేదు. అప్పుడప్పుడు అక్కడక్కడ పక్షుల కిలకిలలు తప్ప మరేశబ్దమూ లేదు. సోమాలు ఒక్కర్తే బరువుగా అడుగులు వేసుకుంటూ నడ స్తోంది ఆ రోడ్డుమీద. ఎందుకిలా జరిగిందో అసలు ఎలా జరిగినదో యిదంతా అర్థంకావడం లేదు సోమాలుకు. వీరిగాడి లాటి మనిషి ఎక్కడా దొరకడు. ఎంతో చక్కటిమనసు. మరెవర్నైనా పడతిమీదకు మనసుపోయిందా ? అదీ నమ్మ శక్యంకాదు. “సోమాలు, నువ్వే నా ప్రపంచం” అన్నాడు ఎన్నోసార్లు వీరిగాడు తనతో. జమీం దారుగారి యింటిని ఆవహించిన భూతమే తమనూ ఆవహించిన దనుకొంది.

నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ ఎవరో మనిషి త్వర త్వరగా నడచి వస్తున్న పాదాల చప్పుడు వినిపిం చింది. అవి తనకు పరిచయమైన అడుగుల సవ్వ డులే తన వీరిగాడే నడిచి వస్తున్నాడు. ఇ[illegible] తనతో ఏమిపని ?

“ఏవండోయ్, శామలమ్మగోరూ” పిల[illegible] వినిపించింది. తమాషాగా పిలుస్తున్నాడు [illegible] ఏమీ కానట్టు అవును ఏమీ కాకుండా చేసుకు[illegible] డుగా తను ఆగలేదు.

“ఏవండోయ్, కుమారి శామలమ్మగోరూ మోతో కాసింత మాటాడాలి ఆగండీ.” అని [illegible] వినిపించింది. ఈసారి బాగా దగ్గరకు వచ్చేశా[illegible] ఆగక తప్పలేదు సోమాలుకు తలవోరగా ప్రక్క తిప్పి చూసింది.

“ఏవండి, కుమారి శామలమ్మగారు ! మి[illegible] శానా మంచి అమ్మాయిగోరని ఆడు సెప్పాడ[illegible] అదే.... మా మాజీభర్త.... యీరిగాడు. అ[illegible] సేత మీరు నన్ను పెళ్లి చేసుకుంటారేమో అడగాలని....”

సోమాలు తల మరికొంచెం పైకెత్తి చూచి[illegible]

“అమెరికా వోళ్ళ రూల్సు ప్రెకారం యి[illegible] లిచ్చుకోగానే మీరు తిరిగి పెళ్లికాని పి[illegible] జమయిపోయారు అంటే కుమారి శామలవ[illegible] రయినారన్నమాట. ఇప్పుడు మిమ్మల్నెవ[illegible] పెళ్లి సేసేసుకోవచ్చు. మా అంటి మంచి అమ్మా[illegible] ఎవరికి అక్కల్లేదు ? అందుసేత మరోడెవ[illegible] అడిగేలోగానే నన్ను పెళ్లి చేసుకోమని అడు[illegible] మని ..”

సోమాలుకు మళ్ళీ కొత్త పెళ్ళికూతురయి[illegible] సిగ్గు ముంచుకొచ్చింది.

“నీ యిడాకుల సంబడం తీరిందా ?” మెల్లిగా గొణిగింది

రయ్‌మని చల్లటిగాలి తెరతో చెట్లలో [illegible] కలిగింది.

ప్పు"గా ఉన్నావనిపిస్తోంది. ఊరికి వెళ్ళిపోదామని ఉంది. వెడతాను— అంతే"

"మా కంపెనీ అంత తొందరగా విసుగని పించిందా ?"

"అలా కాదు......"

"ఇప్పుడు పంపలేం మిమ్మల్ని. సాయంత్రం సముద్రతీరానికి వెడదాం. సముద్రం చూడాలని లేదూ ?"

"దాన్నెందుకూ చూడటం......"

తామర కొలను

13-వ పేజీ తరువాయి

"చూపితీరాల్సింది సముద్రం. ప్రయాణం మాటే తలపెట్టకండి."

రమేశుడికి కోపం, దుఃఖం పొంగివచ్చాయి. శేషగిరి—ముందు మాట్లాడాలంటే, సంకోచం అడ్డ వచ్చేది. ఎందుకోగాని, రత్న దగ్గర సంకోచం లేకుండా మనసు—విప్పి మాట్లాడగలిగేవాడు.

"అయినా మధ్య మీ దేమిటి బలవంతం నా ప్రయాణానికి."

పని చేసుకుంటున్న రత్న వెనుదిరిగి చూసి:

"ఎలా వెడతారో వెళ్ళండి చూద్దాం" అన్నాం.

"అలా కాదు; నన్ను పంపేయండి."

"పంపక మిమ్మల్ని ఇక్కడే అట్టేపెట్టు కుంటా మనుకున్నారా ? తప్పకుండా పంపుతాం. అన్నట్టు ఇక్కడి వంట వచ్చిందా మీకు ?"

"ఏదో ఒకటి—ఆకలవుతుంది కాబట్టి తినాలి; అంతే. నేను అలా తిరిగి వస్తాను."

"చాలా ఎండగా ఉంది. అనవసరంగా ఇప్పుడెం దుకూ వెళ్ళటం ? నిన్నటిలా నన్ను భయపెట్ట కండి."

"నిన్న మిమ్మల్ని భయపెట్టానా ?"

"అవును. నేనన్న మాటలకు అనలే మీరు నొచ్చుకున్నారు. అందుకే అంత భయపడ్డాను. ఇంకాస్సేపటిలో మీరు రాకపోయినట్టయితే నేనే వెతుక్కుంటూ వచ్చేదాన్ని. ఈ రోజు మాత్రం అలా చేయకండేం."

"లేదు" అన్నాడు రమేశ్.

తను పొద్దుకు సరిగ్గా ఇంటికి వస్తేనేం, రాకపోతే— నేం ? ఎందుకంతగా పట్టించుకోవాలి అనుకున్నాడు రమేశ్.

సాయంత్రం దాదర్ బీచికి వెళ్ళటానికి సిద్ధ మయింది రత్న. రాత్రి వంట తొందరగా పూర్తి చేసుకుని ఆశకు మంచి గుడ్డలు వేసి, తనూ చీర మార్చుకుని రమేశ్—గదిలోకి వచ్చి:

"వెడదామా ?" అంది.

"పదండి." రమేశ్ ఎలా ఉన్నాడో అలాగే బయల్దేరాడు.

"మీ రింకా తయారవలేదు......"

"ఇలాగే వస్తాను."

ఏమో చెప్పాలనుకున్న రత్న, ఆ ప్రయత్నం మానుకుని, తలుపుకు తాళంవేసింది. ముగ్గురూ బయల్దేరారు.

"బస్సులో వెడదామా ? నడిచే వెడదామా ?"

రమేశ్ బదులు—చెప్పకముందే ఆశ:

"బస్సులో వెడదామమ్మా" అంది.

వాళ్ళు బీచి చేరేసరికి సుమారు ఆరు గంట లయింది. మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే సముద్రపు గాలికోసం జనం గుంపులు గుంపులుగా వస్తున్నారు.

ఇసుకలోకి అడుగు పెట్టగానే, ఆశ ఆనందంతో గంతులేసింది. ఇసుకలోనుండి ఆల్చిప్పలు, శంఖాలు ఏరి, దాచమని తల్లిచేతికిచ్చింది.

రత్న ఇసుకమీద కూర్చుంటూ రమేశుడితో:

"నే నిక్కడే కూర్చుంటాను. కావాలంటే మీరు అలాగే తిరిగి రండి" అంది.

"అక్కర్లేదు; నేనూ ఇక్కడే కూర్చుంటాను" అంటూ, తనూ కూర్చున్నాడు.

ఆశ గంతులేస్తూ నీళ్ళ దగ్గరకు వెడుతూంటే రత్న:

"నీళ్ళదగ్గరగా వెళ్ళకు" అని కేకవేసింది.

"అలలు చూస్తాను" అంది ఆశ.

"దూరంనుండే చూడు; దగ్గరగా వెళ్ళకు."

రమేశ్ చేతివేలితో ఇసుకమీద గీతలు గీస్తూ కూర్చున్నాడు.

సముద్రుడు ఆనందంతో ఉప్పొంగుతున్నట్టు అలలు ఎగిరెగిరి పడుతున్నాయి. పిలిరంగు అలలు

ఒకదాని వెనకొకటి తరుముకుంటూ, ఒడ్డును చేరకమునుపే నవ్వుల పువ్వుల్ని వెదజల్లినట్టు, నీటిని విరజిమ్మి అతి వేగంగా వెనక్కు వెళ్ళిపోతున్నాయి.

అస్తమిస్తున్న సూర్యుడి సంధ్యారుణ కాంతి జారిపోతున్న తెరిమబ్బులమీద ప్రతిఫలించి బంగారు తునకలను నీలాకాశంలోకి విసిరేసినట్టు కనిపింప చేస్తున్నది.

ఉప్పునీళ్ళతో పాదమాత్రము మింగినట్టు పొంగిపొరలుతున్న అలలను జుగుప్సతో చూశాడు. రమేశ్. సముద్రంలో సౌందర్యం కాని, రమణీయత కాని కనిపించలేదతనికి.

"ఎలా ఉంది సముద్రం ?" రత్న అడిగింది.

"నేను సముద్రాన్ని చూడటం ఇదే మొదటి సారి. కాని, నా కేమీ ఆశ్చర్యంగా లేదు. కొత్తగా అనిపించటమూ లేదు."

"మీరు ఎక్కువగా ఇంగ్లీష్ పిక్చర్స్ చూస్తారా?"

రత్న—ప్రశ్న విని తలెత్తి ఆమెవైపు చూశాడు రమేశ్. చేతిలో—చెయ్యివేసుకుని నడుస్తున్న జంటను తదేకంగా చూస్తోంది రత్న.

గతించిన మధుర స్వప్నాల తియ్యటి స్మృతి ఆమె కనురెప్పల వెనుక దాగిఉంది.

"అవును. ఇంగ్లీష్ సినిమాలు చూస్తాను. అలా అడుగుతున్నారేం ?"

"సముద్రం మీకు కొత్తగా కనిపించటం లేదన్నారుగా. అందుకు చెబుతున్నా. వెన్నెల రాత్రిలో ఓసారి ఇక్కడికి వచ్చి చూడండి. అప్పుడు మీకు సముద్రపు పరిపూర్ణ సౌందర్య దర్శనం కలుగుతుంది."

"సౌందర్యానికి మీరంత ప్రాధాన్యత నిస్తారా?"

"ఎవరయినా అంతేకదా . సముద్రాన్ని చూడాలని ఎంతోమంది వస్తారు. కాని, బురద—నీళ్ళను చూడాలని ఎవరైనా వెడతారా ? పున్నమి వెన్నెలలో బాల్కనీలో గంటలకొద్దీ కూర్చుంటాం. అదే అమావాస్య చిమ్మచీకటిని చూడాలని ఎవరైనా ఉవ్విళ్ళూరుతారా ?" అంది రత్న, దూరంగా వెడుతున్న దంపతులమీదనే దృష్టిని కేంద్రీకరించి.

"పూర్ణిమ ఇంకో ముఖమేకదా అమావాస్య ?"

"నిజమే కాని, లోకులు వెతికేది ఒక్కముఖం కోసం మాత్రమే."

"నేను మీతో ఏకీభవించలేను. వికారమన్నది ఈ ప్రపంచంలో లేనేలేదు. సృష్టిలో ప్రతి వస్తువుకూ ప్రత్యేక సౌందర్య ముంటుంది. అమావాస్య రాత్రి నలుపు,పూర్ణిమ కెక్కడినుండి వస్తుంది."

రత్న పరధ్యానంగా "అదీ నిజమే" అంది.

రమేశుడి వేళ్ళు ఇసుకలో గీతలు గీస్తున్నాయి. రత్న అటువైపు చూసి:

"మీరు డాక్టరవనని అన్నారుకదూ" అంది.

"అవును."

"కాని మీరు తప్పకుండా డాక్టరవుతారు. కావాలంటే నేను రాసిస్తాను."

"నేను చదువు పూర్తి చెయ్యకూడ దనుకున్నాను కదా; డాక్టర్నెలా అవుతాను ?"

"మీరు చదివితీరుతారు."

"ఎలా చెపుతున్నారు మీరు ?"

రత్న ఇసుకలో రమేశ్ గీసిన బొమ్మవైపు చూపింది. రమేశ్ మాట్లాడుతూనే, ఇసుకమీద మనిషి అస్థిపంజరపు బొమ్మ గీశాడు.

"ఔను మొదట్లో, కొత్తస్త్రీ ప్రతీకలంలోనూ డాక్టరుగా కావాలనే కాంక్ష నిండిఉంది. తాత్కాలికంగా, ఆ కాంక్షమీద ఉదాసీనత—తెరపడింది. అంతే.

తప్పుచేస్తూ దొరికిపోయిన కుర్రాడిలా గబుక్కున బొమ్మ చెరిపేసి కొంచెం కోపంతో:

"నా ప్రతి కదలికనూ అంతగా గమనిస్తున్నారెందుకూ ?" అన్నాడు.

"అది నా స్వభావం."

మేఘాల్లో మబ్బుల్లో నవంతాలాడి అలసిపోయిన సూర్యుడు సముద్రంలోకి దుముకబోతున్నాడు.

జన—సందడి కూడా ఎక్కువగానే ఉంది.

"ఆశా.... ఆశా ఏది ?"

రమేశ్ తుట్టూ చూశాడు. కొంచెం దూరంలో కూర్చున్న గుజరాతీ దంపతుల కుర్రాడితో కబుర్లు చెబుతోంది ఆశా. ఆంగ్లో ఇండియన్ కుర్రాడొకడు జాలు—కుక్కతో ఆడుకుంటున్నాడు. అతడు నీటిలోకి విసిరేసిన బంతిని కుక్క నోట్లో పట్టుకుని తెస్తోంది.

చీకటి వెలుగున్నావాన్ని ఆక్రమించుకుంటోంది. తిమబండారాలు అమ్మేవాళ్ళ పెట్రోమాక్సు దీపాలు మట్టుకు అక్కడక్కడా వెలుగుతున్నాయి. చీకటి మందంగా అవుతున్నకొద్దీ సముద్రపు హోరు ఎక్కువ కాసాగింది.

రత్న తన చేతి—వాచిని కళ్ళదగ్గరగా పెట్టుకుని చూసి:

"ఇక వెడదామా ?" అంది.

"ఊఁ"

ఇద్దరూ లేచి, గుడ్డలకు అంటుకున్న ఇసుకను విదిలించుకున్నారు.

"ఆశా, రామ్మా వెడదాం."

ఆశ పరుగెత్తుకుంటూ వచ్చింది. ముగ్గురూ ఇంటికి బయల్దేరారు.

దోవలో బీచికి దగ్గరనే ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను చూపించింది రత్న రమేశుడికి.

"నీకు ఈత వచ్చా మామయ్యా"అని అడిగింది ఆశా.

"ఊఁ. నేలమీదే ఈత—కొడతాను" అన్నాడు రమేశ్.

రమేశుడితో తిరగటానికి శేషగిరికి తీరికుండేదికాదు. ఉదయంనుండి రాత్రివరకూ ఫార్మసీలోనే ఉండవలసివచ్చేది. ఇంటికొచ్చిన తరువాత కూడా ఎవరయినా వెతుక్కుని వచ్చేవారు.

బొంబాయి చూడటానికి రమేశుడికి గైడ్ అవసరమేమీలేదు. కావాలనుకున్న చోటికి వెళ్ళి రాగలడు. కాని, అతడి మనస్సులోని వ్యథ, పరధ్యానం, ఉదాసీనతలను గమనించిన రత్నకు అతడిని ఒంటరిగా పంపాలంటే భయంగా ఉండేది. ఉదయం వంట—పనీ అవీ ఉండేవి కనుక వెళ్ళలేకపోయేది. సాయంకాలాలు వెళ్ళటానికి వీలుగా ఉండేది. మొదటి రెండురోజులు ఆశా వెళ్ళటానికి ఉత్సాహం చూపింది. తరువాత విసుగనిపించింది. తన మరాఠీ— స్నేహితురాలితో ఆడుకోవటానికే ఇష్టపడింది.

ఒక సాయంత్రం ఆశకు తల దువ్వి పువ్వులు పెడుతూ, "ఆశా! చౌపాటికి వెడదాం ఏం?" అంది.

తామరకొలను

"నేను రావమ్మా; రజనీ, నేనూ ఇక్కడే ఆడు కుంటాం" అంది ఆశా.

రత్నకేమో కూతుర్ని తనతో తీసుకెళ్ళాలనే ఉంది. కాని, ఆశా రావని మొండికేసింది. సరే; ఇంట్లోనే ఆడుకోమని చెప్పి బయల్దేరింది రత్న.

"మీ రెందుకు శ్రమపడతారు ? నేను వెళ్ళి రాగలను."

"ఒద్దు; నేనూ వస్తున్నా; ఒక్కరే వెళ్ళకండి" అని, తాళం వేసుకుని వచ్చింది రత్న.

బస్సులో రత్న రమేశుడి ప్రక్కనే కూర్చుంది. ఈ పద్ధతి అలవాటులేని రమేశ్, రత్న అలా కూర్చో గానే, సిగ్గుతో కుంచించుకుపోయాడు. అతడి సంకోచ ప్రకృతి చూసి రత్న నవ్వింది.

ఇంకో స్టాపులో ఒక సీటు ఖాళీకాగానే రత్న మేశుడితో:

"కావాలంటే అక్కడికే వెళ్ళి కూర్చోండి" ది.

"ఏం, ఇక్కడే బావుంది."

"అహా, సంకోచపడితేనూ" అంటూ నవ్వింది రత్న.

రమేశ్ మొదట్లో సంకోచపడిన మాట వాస్త వమే కాని, రత్న పక్కన కూర్చోగానే అతడి మనసు శాంతి, సమాధానాలతో తేలిక—పడినట్టయింది. అతడి గుండెలమీద ఉన్న అగోచరమైన బరువు తనంతట తానే దిగిపోయినట్టనిపించింది

"లేదు....లేదు...." అన్నాడతను.

"కావాలంటే నేను వెళ్ళి అక్కడ కూర్చుం టాను."

"వెళ్ళండి మీకంత కష్టంగా ఉంటే."

రత్న పక్కకు తిరిగి అతడి మొహంలోకి చూసింది.

అతడి క్రాపు ఎప్పటిలా చెదరిపోలేదు. శుభ్రంగా దువ్వుకున్నాడు. దుస్తులూ అంత అన్యాయంగా లేవు. కళ్ళలోని గాంభీర్యం మాత్రం అలాగే ఉంది.

రత్న—మనసు కొంచెం తేలిక—పడింది.

"డాక్టరయ్యేవారు ఇలా కోపించుకోరాదు. డాక్టరే కోపించుకుంటే రోగుల గతేమిటి ?"

"నేను డాక్టర్ని కాను, మీరు రోగులూ కాదు"

"ఎప్పటికయినా మీరు డాక్టరవుతారు."

"లేదు; ఎప్పటికీ కాబోను కూడా."

"నేనేనా ఎప్పుడయినా ఒకప్పుడు జబ్బు పడచ్చు అప్పుడు మీ దగ్గర తప్ప మరెవరి దగ్గరా మందు పుచ్చుకోనంటే, అపుడేం చేస్తారు ?"

"నేను మందివ్వను."

"వేచి చూస్తాను."

"అలాగే."

తరువాత వాళ్ళేమీ మాట్లాడుకోలేదు. చౌపాతి—బీచిలో దాదర్—బీచిలోకన్నా ఎక్కువ మంది జనం ఉన్నారు. అపుడే చీకటిపడుతోంది. బీచిలో కూర్చున్నవాళ్ళకు మలబార్ హిల్సులోని ఇళ్ళ దీపాలు దూర—నక్షత్రాల్లా, నల్లటి బ్యాక్ గ్రౌండ్‌లో రమణీయంగా కనిపిస్తున్నాయి. అప్ప డపుడు, ఆరుతూ వెలుగుతూ కనిపిస్తున్న మోటార్ అడ్వర్టయిజ్‌మెంటు ప్రజల్ని ఆకర్షిస్తోంది.

ఎంతసేపయినా రత్న మాట్లాడకపోయేసరికి

రమేశుడికి వినుగనిపించింది. ఆమె మాటా పలుకూ, గాజుల గలగలకు అలవాటుపడిన అతడి మనసు వాటి అభావంతో వ్యాకులగ్రస్తమయింది.

"మాట్లాడరేం ?" అన్నాడు రమేశ్.

"ఏం లేదు."

"ఏమిటి కారణం? చెప్పండి."

"కొంచెం తలనొప్పిగా ఉంది."

"సారిడాన్ వేసుకోండి. అదే తగ్గిపోతుంది."

"మందూ—మాకూ అంతా ఒట్టి బూటకం. నేను ఎంతసేపు తలనొప్పి అనుభవించాలని ఉందో అంతసేపు అనుభవించాల్సిందే; తప్పదు."

రమేశ్ చటుక్కున రత్నవైపు చూశాడు. రత్న అతడివే సూటిగా చూస్తోంది. ఆమె కళ్లలోని ప్రశ్నకు బదులు చెప్పలేక అటు తిరుక్కున్నాడు.

"మాట్లాడరేం ?" రత్న మళ్ళీ కదిలించింది.

"నేను చెప్పినట్టు వినేటట్టయితేనే మాట్లాడతాను."

"చెప్పండి."

"సారిడాన్ తీసుకోండి."

"తలనొప్పితో బాధపడేది నేనేగా; మీ కెందుకొచ్చిన ఆరాటం ?"

"రేపు మీరు మంచాన పడితే రుచిరుచిగా వండిపెట్టేవాళ్ళుండరని...."

"ఎదురుగానే ఉంది మద్రాసీ హొటల్. అక్కడ భోజనం చాలా బాగుంటుందట."

"కాని, మీ చేతి వంట—రుచి దాని కెలా వస్తుంది?"

"నిజంగా! భోజనంకోసమేనా? ఇంకేమీలేదా?"

"లేదు."

"నిజంగా?"

రమేశ్ కాస్సేపు ఊరుకుని మళ్ళీ అన్నాడు:

"మీరు బాధపడటం నేను చూడలేను."

"అంటే, నేను బాధపడుతూ ఉండటం మీ కిష్టం లేదన్నమాటేగా ?"

"అవును."

"అయితే మీరే సారిడాన్ తెచ్చిపెట్టండి."

రమేశ్ చిక్కులో — పడ్డాడు. రత్న ఇంత తొందరగా తనను మాటల్లో ఇరికిస్తుందని అనుకోలేదు రమేశ్.

అతడి మనసు ఊగిసలాడింది.

ఆమెకు తలనొప్పయితే తనకేం ? అనుభవించనీ; తనే మాత్ర తెచ్చివ్వాలనే పట్టుదలేమిటి?

"మీరు తలనొప్పితోనే బాధపడండి నాకేం" అన్నాడు రమేశ్ మొరటుగా.

"సంతోషంగా- అనుభవించగలను. ఇహ నా తలనొప్పిమాట వదిలేయండి."

"రత్నా! నన్ను బాధపెట్టడంవల్ల మీ కేం లాభం ?" రమేష్ వ్యాకులంతో అడిగాడు.

"డాక్టరవకూడదని ప్రతిజ్ఞ చేశారే మీరు ? మీ కేం లాభం? ఎవర్ని ఉద్ధరిద్దామని ఈ ప్రతిజ్ఞ చేశారు ?"

"నాకు వృత్తితో నమ్మకం లేదు."

"ఇన్నేళ్ళూ ఎలా చదివారు ?"

"అపుడు నమ్మకం ఉండేది. అదీకాక అపుడు..."

"అపుడు ఏమిటి ?"

"అపుడు వదిన ఉండేది; ఆమె ప్రోత్సాహమూ ఉండేది. కాని, ఇపుడు...."

"ఇపుడు మీ అమ్మా, నాన్నా, అన్నయ్యా, నేనూ, మీ మిత్రులూ—ఇంతమంది ప్రోత్సాహాన్నివ్వగలం. ఏదో ఒక దౌర్బల్యానికి లోనయి జీవితాన్నే బలి చేయటం న్యాయంకాదు. ఇంకా ముందుముందు మీరు ఎంత గొప్పవారు కాలని ఉందో, ఎవరికి తెలుసు ? మీ బుద్ధి, మేధాశక్తి, జీవితం—అంతా వ్యర్థం చేసుకుంటారా? మీ వదిన — ఆత్మకైనా శాంతిని కలుగనీయరా ? ఇలాంటి ఆత్మవంచనను నేను ఒప్పుకోను...."

అరచేతులతో కణతలను నొక్కిపట్టుకుందిరత్న.

"చాలా నొప్పిగా ఉందా ?"

"ఊఁ"

రమేశుడికి ఆమె తలను తన చేతుల్లోకి తీసుకుని కొట్టుకుంటున్న నరాలను మృదువుగా నిమురాలనిపించింది. సహృదయుడైన డాక్టరుకు సహజంగా కలిగే ప్రతిక్రియ— అతని భావన.

"నేను రేపు ఊరికి వెడతాను."

"మీరు ఊరికి వెళ్ళినంతమాత్రాన నా తలనొప్పి తగ్గిపోదు. అయినా మీరు ఎలా వెడతారో చూస్తాను. మిమ్మల్ని గదిలో పెట్టి తాళం వేసేస్తాను."

"రండి, వెడదాం"— రమేశ్ లేచి నిల్చున్నాడు.

"ఇంటికేనా ?"

"ఉహుఁ. ఇక్కడే సారిడాన్ దొరుకుతుందేమో చూస్తాను."

"నేనిక్కడేఉంటాను. మీరు వెళ్ళి తీసుకురండి."

రమేశ్ రెండడుగులు వేసి, మళ్లీ వెనక్కు వచ్చి "చీకటిపడింది. ఒక్కరే ఉంటారా ? భయం వెయ్యదూ ?" అన్నాడు.

"ఇంతమంది ఉండగా భయమేమిటి ?"

రమేశ్ వెళ్లిపోయాడు.

రత్న చీకటిలోనే కూర్చుని సముద్రాన్నే చూస్తోంది.

పసిపిల్లవాడి స్వభావం గల రమేశ్ ఆమెను ఆకర్షించాడు. పరిచయమైన కొద్దిరోజుల్లోనే ఏర్పడిన ఈ ఆత్మీయుత ఆమెను ఆకర్షించింది. నిష్కపటమైన అతడి మొహంలో చోటు చేసుకున్న అసహాయతను చూసినపుడల్లా ఆమెకు అతడిని రక్షించాలి — దేనినుండి, ఎవరినుండి అనే మాటే లేక— — అన్న మనోభావం పెరిగింది.

రత్నను ఆకర్షించింది ఆతనిలోని ముగ్ధత. కల్లాకపట మెరుగని, తనకు తోచిన దానిని సూటిగా అనే మనస్తత్వం ఆమెకు వచ్చింది. అతడి స్వభావ పరిచయం కాగానే, అతడికి అతని వదినతో ఉన్న బాంధవ్యపు తీరును ఆమె ఊహించుకోగలిగింది. కాని అతడి మనసును నొప్పించటం ఇష్టంలేక శాంత—పేరుకూడా ఎత్తేది కాదామె.

భావుకత అంటే రత్నకు తిరస్కారం. కాని ఇపుడు అదే భావుకతకు చెందిన ఓ నిప్పు-రవ్వ తన హృదయంలో రగుల్కొంటున్నదని తెలిసి రత్న కంగారు—పడింది.

చీకటిలో సముద్రం కలిసిపోయింది. మృదువుగా శరీరానికి తగిలే గాలి, సముద్రుడి ఘోష తప్ప మరేమీ తెలియటంలేదు.

సముద్రంపైనుండి తేలి—వచ్చే చల్లటి గాలిలో సముద్రపు హొరును వింటూ స్వప్నలోకంలో తేలిపోయింది రత్న. ఆమె— కపుడు వర్తమానం తప్ప భూత— భవిష్యత్కాలాల జ్ఞాపకాలే లేవు.

మళ్లీ రమేశ్ వచ్చి కూర్చున్నపుడే రత్న మేలుకుంది.

"మీరు కూర్చున్న చోటే మరిచిపోయాను.

ఒంటరిగా తెల్లచీరెలు కట్టుకుని కూర్చున్న ఆడ పిల్లలందరి దగ్గరకూ వెళ్ళి చూశాను. వాళ్ళేమను కున్నారో ఏమో !''

''ఇంత తొందరగా నేనున్న చోటు మర్చి పోయారా ?''

''మాత్ర తెచ్చాను'' అంటూ, రమేశ్ సారిడాన్ రత్న—చేతికిచ్చాడు.

''ఎలా తీసుకోను ?''

''నోట్లోవేసుకుని మింగేయండి.''

తా మ ర కొ ల ను

''ఎలా ?''

''ఓహ్, మరిచిపోయాను రండి; ఇక్కడే ఏదైనా హోటలుకు వెళ్ళి కాఫీ తీసుకుందాం ''

రత్న లేచింది

రమేశ్ మొండిగా: ''ఈ మాత్ర తెచ్చానని నేను డాక్టరవబోను. మీరు అలా అనుకున్నారంటే పొరపాటే.''

చౌపాతి ఇసుకలో నడిచి రోడ్డుపైకి వచ్చారో అక్కడనుండి నడిచివెళ్ళి మెరీన్‌డ్రైవ్ దాటి హోటల్‌కి వెళ్ళారు

హోటల్లో 'చా'—కోసం కాచుకుని కూర్చున్న పుడు రత్న అడిగింది.

''మీకు నేనంటే ద్వేషమా ?''

''ఛా, అలా అని ఎవరన్నారు ? అలా ఎందు కనుకుంటున్నారు ?''

''మరి నామీద కసితీర్చుకుంటున్నట్లు నేను డాక్టరవను అంటారెందుకు ? తన ముక్కు కోసు కుని అందరికీ చూపే మూర్ఖుడిలా మాట్లాడు తున్నారు. మీరు డాక్టరు కాకపోతే, మిగతావారికి నష్టమేమీ లేదు. మీకే అపారనష్టం.''

''నా లాభనష్టాల విషయం నాకు చెందింది.''

''అలాగే అనుకోండి. డాక్టర్ కానక్కర్లా. మరేం చేస్తారు ?''

''ఇలాగే ఉంటాను.''

''అంటే మీ అన్నయ్య, తండ్రి—వీళ్ళమీద ఆధారపడి జీవిస్తారన్నమాట.''

రమేశ్ కాస్త ఆలోచించి చెప్పాడు: ''ఉహుం. ఏదైనా ఆశ్రమంలో చేరిపోతాను. సన్యాసిగా బ్రతుకుతాను.''

రత్న చిరునవ్వు నవ్వి: ''సన్యాసమా! అది మీలాంటివారికి కాదు'' అంది.

రమేశ్ ఇక సహనాన్ని కోల్పోయాడు. గట్టిగా:

''ఏం? నాకంత సంయమం లేదనుకున్నారా ? నేను తల్చుకుంటే ఏదైనా చెయ్యగలను.''

''మీ ఆత్మవిశ్వాసాన్ని చూసి నాకు చాలా సంతోషంగా ఉంది. అదే ఆత్మవిశ్వాసంతోనే చదువు పూర్తిచేయండి. మనిషికి వైరాగ్యమూ కావాలి. నిజమే; నేనూ ఒప్పుకుంటాను. కాని, మీ మనసు వైరాగ్యపు దారి తొక్కడానికి అనువైనది కాదు.''

రమేశ్ టేబుల్‌మీదకు వంగి, రత్న—కళ్ళలోకి చూస్తూ:

''నా జీవితం విషయంలో తమ రెందు కింత శ్రద్ధ తీసుకుంటున్నారో తెలుసుకోవచ్చా ?'' అన్నాడు.

రత్న కళ్ళు దించుకుంది. మెల్లిగా:

''అది నా స్వభావం'' అంది.

''నే నొప్పుకోను. నా మొహం చూసి చెప్పండి. నా విషయంలో మీ కెందు కింత శ్రద్ధ ?''

''నిజం చెప్పమన్నారా ?''

''ఊఁ. చెప్పండి.''

''మీరంటే నాకున్న ఆసక్తివల్ల.''

''ఆసక్తి ఎందుకు ?''

''మీరంటే నాకు అభిమానం ఉంది; స్నేహమూ ఉంది.

రమేశ్ జీవితంలో ఎన్నడూ అనుభవించని అపూర్వమైన ఆనందాన్ని అనుభవించాడు. అతడి గుండె కొట్టుకోడం అతడికే వినిపించింది. నుదుటి మీద స్వేదబిందువులు నిలిచాయి.

''నా తలనొప్పికోసం మీ రెందుకంత ఆరాట పడ్డారో చెప్పగలరా ? మీ వేదాంత రీత్యా 'ఆమె కర్మ ఆమె అనుభవిస్తుంది' అని ఊరుకోలేదేం ?'' రత్న ఎదురుప్రశ్న వేసింది.

''మీరు బాధపడుతూంటే నేను చూడలేను.''

(సశేషం)

అవీ - ఇవీ - అన్నీ

11-వ పేజీ తరువాయి

శ్రీ రాజేశ్వరరావుతో కలసి "మల్లీశ్వరి" తరువాత ఈ చిత్రంలోనే పని చేస్తున్నారు నిర్మాత దగ్గుబాటి లక్ష్మీనారాయణచౌదరి

బాబూ మూవీస్ ఔట్ డోర్

బాబూమూవీస్‌వారి ద్వితీయచిత్రం "మూగ మనసులు" ఎక్కువగా ఔట్‌డోర్‌లో షూట్ చేస్తున్నారు పశ్చిమగోదావరి జిల్లా కోనసీమలో ఉన్న ప్రకృతిశోభను చిత్రీకరించారు ఔట్‌డోర్‌లో సావిత్రి, జమున, సూర్యకాంతం, నాగేశ్వరరావు, గుమ్మడి, పద్మనాభం మొదలగువారున్నారు

కోనసీమలో బాబూమూవీస్ యూనిట్‌కు, నటీనటులకు సన్మానం జరిగింది నటుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ మొదట కోనసీమలో షూటింగ్ అంటే భయపడ్డానని, కాని షూటింగ్‌లో తమ అందరి సహకారం చూసి చాల సంతోషం కలిగిందని, జీవితం స్వర్గంకాదని, తాత్కాలికమైన పరువు, ప్రతిష్ఠలు సరియైనవికావని, తరతరాలుగా ధృవతారగా నిలిచే సత్‌కీర్తి కీర్తిఅని, అది రావాలంటే చాల బాధలతో కూడిన కష్టాలు అనుభవించ వలసి వుంటుందని అన్నారు

ఆర్ వెంకటరావుగారి కృతజ్ఞతతో సభ ముగిసింది అనంతరం విందు జరిగింది

హైద్రాబాద్‌లో శ్రీనిలయం

వీనస్ స్టూడియోలో మొదటి సెట్టు వేసి షూటింగ్ ప్రారంభించిన శ్రీ నిలయం పిక్చర్సు వారు రెండవ సెట్టునుండి హైద్రాబాదులో షూటింగ్ చేస్తున్నారు

ఈ చిత్రంలో కాంతారావు, చలం, అల్లు రామలింగయ్య, పేకేటి, మీనాకుమారి నటిస్తున్నారు నాగయ్య, డా రాజారావుగార్లు "గెస్టు ఆర్టిస్టులుగా" నటిస్తున్నారు త్వరలో కథానాయికను బుక్‌చేసి చిత్రంను పూర్తి చేయాలని చూస్తున్నారు

రచన వీటూరి, సంగీతం నిత్యానంద్, ఛాయ వరదరాజన్, దర్శకత్వం విజయారెడ్డి, అసోసియేట్ డైరక్టర్ - మరియదాస్

మానార్-'మా ఊరు'

మానార్ ఫిలింస్‌వారి చిత్రం "మా ఊరు" తిరిగి ప్రారంభిస్తున్నారు ఈ చిత్రంలో జగ్గయ్య, చలం, జానకి, గిరిజ, అల్లు రామలింగయ్య, రామకోటి మరియు రమణారెడ్డి మొదలగువారు నటిస్తున్నారు విలన్‌గా క్రొత్త యువకుణ్ణి పరిచయం చేస్తున్నారు

ఇప్పటికి తొమ్మిది రీళ్ల చిత్రం పూర్తయింది నాలుగు పాటల రికార్డింగ్ జరిపారు మూడు పాటలను చిత్రీకరించారు త్వరలోనే మరొక పాటను రికార్డుచేసి రెండు పాటలను ఒకేసారి చిత్రీకరించనున్నారు

గ్రామజీవితం, మనస్తత్వాలు, రాజకీయాలు, పట్టుదలల, ఫలితం, మొదలగు విషయాలతో బిగువుగా కథను తీస్తున్నారు పోలాంసై ఔట్‌డోర్ షూటింగ్ ఒక పాట చిత్రీకరణకూడా చేయాల్సి



చిత్రాలయావారి 'దిల్ ఏక్ మందిర్'లో ఒక దృశ్యం

త్వరలో పూర్తిఅయి విడుదల అయ్యే చిత్రాలలో ఇదొకటి

ఈ చిత్రానికి సంగీతాన్ని టి వి రాజు సమకూర్చారు నిర్మాత — దర్శకుడు : యం నరసింహారావు

నటుడు హరనాధ్

"లక్ష్మ" చిత్రం తరువాత తిరిగి ఏ వి ఎం వారు జూన్‌నెలలో ప్రారంభించనున్న తమిళ చిత్రంలో కూడా హరనాధ్ నటిస్తున్నాడు ఈ చిత్రానికి దర్శకత్వం— కృష్ణన్‌పంజు

హిందీ చిత్రాలలో నటించేందుకుగాను ఫిల్మిస్థాన్‌వారు హరనాధ్‌చే మూడు సంవత్సరములకుగాను అగ్రిమెంటు వ్రాయించుకున్నార ప్రతీనెలా పదిరోజులు ఫిల్మిస్థాన్ చిత్రాల నటించేందుకుగాను బొంబాయిలో హరనా[illegible] ఉంటాడు

జానకికి ఇష్టం

షావుకారు జానకికి ఎరుపు రంగు అం[illegible] ఇష్టం యింటి ప్రహరీ గోడలకు ఎరు[illegible] రంగు వేయించింది పెద్ద డాడ్జికారు ఒకటుం[illegible] ఆ కారుకు కూడా ఎరుపు రంగే వుంది ఆ కారు[illegible] ఆమె మాత్రమే తిరుగుతుంది ఇంటి ఆవరణ[illegible] ఎర్రగులాబి మొక్కలను సుమారు మూడు[illegible] పైగా వేసి పెంచుతుంది



అమరుూపావారి 'అనురాగ ం'లో భానుమతి, జానకి



మిస్ ఫ్రాన్స్ బిరుదుపొందిన అందగత్తె లిడియా హ్యూయెట్

అవీ ఇవీ అన్నీ

సావిత్రి అభిరుచి

నర్గిస్ ఎప్పుడూ తెల్లని చీర కడుతుంది. ఆమెను 'లేడీ ఇన్ వైట్' అని అందరూ అంటారు. అలాగే నటి సావిత్రికికూడా తెల్లని వస్త్రాలు అంటే చాల ఇష్టం కాని, సావిత్రి— భర్త జెమినీ—గణేశన్‌కు బూడిదరంగు వస్త్రాలంటే ఇష్టం. ఆ రంగుదుస్తులలోనే సావిత్రిని చూడాలని ఉందంటాడు. భర్త తృప్తికోసం సావిత్రి బూడిదరంగు వస్త్రాలను కడుతుందట.

ఫిలిం ఫెడరేషన్‌కు నూతన అధ్యక్షుడు

ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడుగా మహబూబ్ ఖాన్ ఎన్నికయ్యాడు ఇదివరకు ఈ స్థానంలో విజయాధినేత శ్రీ బి నాగిరెడ్డి ఉండేవారు



'ఈడూ-జోడూ'లో చలం

1931 వరకూ ఎవరూ గుర్తించని ఈ మహబూబ్‌ఖాన్ మొదట ఎక్‌స్ట్రా నటుడుగా చిత్ర రంగంలో ప్రవేశించాడు. తరువాత ఖాన్ బహద్దూర్ అర్దేషిర్ ఇరానీ నిర్మిస్తున్న "అలీబాబా 40 దొంగలు" చిత్రంలో చాల తక్కువగా నెలజీతంకు చిన్న నటుడుగా పనిచేశాడు. ఒక ముఖ్య పాత్ర వేయాలని "ఆలం ఆరా" చిత్రంలో ప్రయత్నించాడు. ఆ స్థానం లభించలేదు. కాని "బుల్— బుల్— ఇ— బాగ్దాద్" చిత్రంలో మంచి వేషం దొరికింది. కాని, తనను ఎవ్వరూ నటుడిగా గుర్తించలేదు; నిరుత్సాహం పొందలేదు. అజ్మీర్ మసీద్‌కు పోయి "నేను డైరక్టరును అంటూ కాలేకపోతే మళ్ళీ మసీదు ముఖం చూడను" అని ఒట్టుపెట్టుకొని తిరిగి బొంబాయి ప్రయాణం కట్టాడు.

తన-దగ్గర హిట్ అయ్యే కథ ఒకటుందని, తనకు దర్శక పదవినివ్వమని సాగర్ మూవీటోన్ ప్రొప్రయిటర్ డా. పటేల్‌ను కోరాడు. ఏదో



శ్రీ వెంకట్రామా ఫిలిమ్స్‌వారి 'పన్నుమూయ'లో కాంతారావు, జయంతి.

పనిలోఉన్న, డా. పటేల్ చిరాకుగా, పోయి ఆఫీసులో చెప్పమన్నాడు. డా. పటేల్ కథ విన్నాడు. మహబూబ్‌ఖాన్‌ను దర్శకుడిగా చేశాడు. ఆ చిత్రంపేరు "జడ్జిమెంటు— ఆఫ్ — అల్లా"! ఈ ఎక్‌స్ట్రా వాడి క్రింద పనిచేయడం మాకు ఇష్టం లేదంటూ కొందరు అలగటం మొదలెట్టారు. ఇష్టుడాయన డైరక్టరు; ఇష్టంలేని వాళ్ళు బైటికి పోవచ్చు అన్నాడు పటేల్.

ఆ విధంగానే మహబూబ్‌ఖాన్ ఎన్నో కష్టాలు బాధలు అనుభవించాడు. అయినప్పటికీ తన పట్టుదలను వదలలేదు. తరువాత "దక్కన్— జాగిర్‌దార్", "ఏక్ హీ రాస్తా", "ఉమ్ త్రీ", "రోటీ" "ఔరత్", "అన్మోల్‌ఘడీ", "అందాజ్" మొదలైన హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించాడు.

స్వయంగా "మహబూబ్ ప్రొడక్షన్స్" సంస్థను నెలకొల్పి, ఆ సంస్థ చిహ్నంగా "సుత్తి— కొడవలి" పెట్టాడు. భారతదేశంలో మొదటి టెక్నికలర్ చిత్రం "ఆన్" తరువాత ప్రపంచమంతా ఏ

ఖ్యాతితో పొగడిన "మదర్ ఇండియా" తరు వాత "సన్—ఆఫ్ — ఇండియా" లాంటి ఉత్తమ చిత్రాలను నిర్మించి, నిర్మాతగాను, దర్శకుడు గాను, చిత్రం నిర్మించడంలో సులభమైన టెక్నిక్ తెలిసిన వ్యక్తులలో ఒకడుగాను పేరు ప్రఖ్యాతులు గడించుకున్నాడు.

ఇప్పుడు ఎక్స్ట్రా నటుడేమీకాదు. కాని, ఎక్స్ట్రా నటుడు పడేబాధ, చిత్ర నిర్మాణంలో ఉన్న సాధక— బాధకాలు చాలవరకు అవగాహన చేసుకున్న మహబూబ్‌ఖాన్ ఫిలింఫెడరేషన్ అధ్యక్షుడుగా ఎన్నికవటం చాల గర్వించతగ్గది. ఉన్నతాశయాలు, ఆదర్శాలు, గల మహబూబ్‌ఖాన్ సేవతో భారత చిత్ర పరిశ్రమ క్రొత్తపద్ధతిలో పురోగమిస్తుందని ఆశించవచ్చు.

అగ్ని ఇషి అన్ని

కు మా రి ఇం ది ర

నృత్యప్రదర్శనం

చిరంజీవి ఇందిరా మదరాసు (టౌన్) ఆంధ్రా బ్యాంకు ఎడిషనల్ ఏజెంటు శ్రీయుత వై. నారాయణరావు, బి. ఎ. బి. ఎల్. గారి పుత్రిక. ప్రముఖ నటి, నర్తకి అయిన వైజయంతి మాలతో అనేక ప్రదర్శనలిచ్చింది. ముఖ్యంగా కీ. శే. మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి నూరవ జన్మదినోత్సవ సందర్భంలో బెంగుళూరులోనూ, క్వీన్ ఎలిజబెత్ భారతదేశ పర్యటనలో మదరాసు నగర సందర్శనలో వైజయంతిమాలతోను కలసి ప్రదర్శనలిచ్చింది. వైజయంతిమాల స్థాపించిన "నాట్యాలయ" స్కూలులో శ్రీ దండాయుధపాణిపద శిక్షణ పొందింది.

ఈమధ్య మద్రాసు త్యాగరాయనగర్‌లో శ్రీ గణేశ్ గానసభలో కుమారి ఇందిరా ఒక్కర్తే సుమారు మూడుగంటలవరకు వివిధ రకముల నృత్య ప్రదర్శన యిచ్చి ప్రేక్షకుల, ముఖ్యంగా పాత్రికేయుల మన్ననలనందుకొంది, మరికొన్నిచోట్ల ప్రదర్శన లివ్వనున్నది. అవకాశం కల్పిస్తే మున్ముందు చక్కటి ప్రదర్శనలిచ్చి ప్రస్తుతం తారాపథంలో ఉన్న నర్తకులలో ఒకరు కాగల అవకాశముందని ప్రదర్శన చూచిన వారభిప్రాయము.

★

సి. డి.



వాల్తా వారి 'పరువు ప్రతిష్ఠ' లో అంజలీ దేవి, సుజాత

కొత్త నటుల 'పరువు ప్రతిష్ఠ'

సమాజంలోనూ గృహ జీవనంలోనూ వ్యక్తిత్వాన్ని పెంపుచేసేది, గౌరవ ప్రపత్తులను కుంగతీసేది 'పరువు' దానికి మరో పేరు ప్రతిష్ఠ కత్తికి మాదిరిగానే ఈ మాటలకు కూడా రెండు ప్రక్కలా పదునుంది ఒక్కొక్కప్పుడు ఈ పరువు ప్రతిష్ఠ అనే ఆయుధం మంచితనాన్ని కుంటుపరుస్తుంది అహంకారానికి దోహదం చేస్తుంది, గోరంత నిజం కొండంత అసత్యంగా కన్పిస్తుంది మనిషిని కోసి మమతను మార్చి, మరో రూపంగా తయారు చేస్తుంది ఒక్కొక్కప్పుడు దారుణ విషమ పరిణామాలకు దారితీసే అవకాశం కూడా ఉందేమో

ఇదే ఇతివృత్తంతో వీలైనంత నాటకీయతను జోడించి చిక్కని సాహిత్యంతో, ప్రజారంజనో ద్దేశ్యంతో వాల్తావారు నిర్మించిన చిత్రం 'పరువు—ప్రతిష్ఠ'

రీలు రీలుకో కొత్త మలుపు తిరిగినట్లనిపించినా కొత్తదనం గోచరించినట్లు కన్పడని ఈ చిత్రంలో ఒకానొక జమీందారు ప్రకాశ్ (గుమ్మడి) గారి అబ్బాయి రఘు (రామారావు) సుశీల అనే (అంజలీ దేవి) ఓ అమ్మాయిని ప్రేమించటం జరుగుతుంది దాని ఫలం ఆ అమ్మాయిని అయినవాళ్ళ (మిక్కిలినేని, సూర్యకాంతం) ఇంట్లోనుంచి వెళ్ళగొట్టడం, ఆ అమ్మాయిచేత అవమానంపాలైన నరేందర్ అనే (సిసి) దుష్టుడు (రాజనాల) పరాభవింపబోగా తప్పించుకుని పారిపోతున్నసమయంలో కడాగమున నశౌత్తు ఆ దోవంట పోతున్న ప్రకాశ్ ఆమెను రక్షించు, తన భార్య పార్వతికి అప్పచెప్పటం జరుగుతుంది

సుశీలకు జరిగిన అన్యాయానికి తానే కారణమని బాధపడుతున్న రఘు తమ ఇంట్లోనే ఉన్న సుశీలను చూచి దొంగచాటుగా అనగా దేవుని సమక్షంలో వివాహం చేసుకొంటాడు

ఆలాగా రఘు విదేశాలకు వెళ్లిన అదును చూచుకొని నరేందర్, సుశీల తన భార్యేనని చెప్పి, పార్వతి, ప్రకాశ్‌లను నమ్మించి, తీసుకోబోతుండగా సుశీల తప్పించుకొని పారిపోతుండగా దారిలో ప్రసూతప్పిన ఆమెను డాక్టరు—కరుణ (గిరిజ) ఆదుకొని ఆశ్రయ మిస్తుంది సుశీల మగబిడ్డను ప్రసవిస్తుంది కరుణ ఎర్నింగ్ హోమ్‌లో నర్సుగా పని చేస్తున్న సుశీల నరేందర్ కలిగించిన అపవాదు వల్ల సుశీల అక్కణ్నుండి పారిపోయి తన భర్త విదేశాలనుండి వచ్చి ఇల్లు చేరబోతుండటం చూచి మామగారింటికి వెళ్లి పరాభవంతోపాటు భర్త పైన అనుమానం కూడా పొంది, శిశువును ఉత్తరంతోపాటు కరుణ—ఇంటిముందు వదలి ఆత్మహత్య చేసుకోబోతుండగా అనాధ శరణాలయం అధికారిణి (ఛాయాదేవి) వారించి ఆదుకొంటుంది

తన ఇంటిముందు కన్పించిన శిశువును కరుణ, ఆమె భర్త వెంకట్ (రేలంగి) పెంచి పెద్దవాణ్ణి చేసి, బారిస్టరు చదివిస్తారు రఘునావల్ల నిజం తెలుసుకొన్న ప్రకాశ్, పార్వతులు మనో వ్యాధితో మరణిస్తారు. కాలక్రమేణ రఘు మేయరౌతాడు. వెంకట్ కరుణాల వద్ద పెరుగుతున్న రఘు కుమారుడు (చలం) పబ్లిక్ ప్రాసిక్యూటరౌతాడు.

యాదృచ్ఛికంగా రఘు అనాధ శరణాలయంలో సుశీలను కలుసుకొని ఒకరి నొకరు, అర్థం చేసుకొనే సమయంలో నరేందర్ అక్కడకు వచ్చి బెదిరించటం, కొట్లాటలో నరేందర్ రఘుకి అపాయం కలిగించనున్న తరుణంలో వెనక నుండి ఆశ్రమ రక్షకుడు రంగడు (సత్యనారాయణ) విసిరిన కత్తితో నరేందర్ మరణించటం, భర్త ననుమానించిన సుశీల ఆ నేరం తనపై వేసుకోవటం కొడుకు (చలం) తల్లిని ఉరికంబ మెక్కించాలని భర్త ఆమెను రక్షించాలని ప్రయత్నించటం జరుగుతుంది చివరకు రంగడు తన నేరం ఒప్పుకోవటం ద్వారా సుశీల విడుదల, రంగడికి చెరశాల ప్రాప్తి జరుగుతాయి. కరుణ, వెంకట్‌ల ద్వారా సుశీల తన తల్లి అని తెలుసుకున్న బాబు (చలం) తల్లిని క్షమార్పణ కోరుతాడు—ఇదీ కథ

కథలో ఔత్సాహిక సహజ దోషాలు చాలా ఉన్నా నటీనటుల ప్రతిభ, పాత్రల బిగువువల్ల చిత్రం చక్కగా నడిచింది గుమ్మడి, కన్నాంబలతో ప్రాత కైనా ప్రతిరూపాలే డ కరుణగా గిరిజ ఇది వరకు ప్రదర్శించని, చక్కని, చిక్కని, అక్కడక్కడా కంట తడి పెట్టించగల నటనతోను, అంజలిదేవి వ్యుతన్నిద్ధ మైన ప్రతిభతోను ఒకరికొకరు పోటీగా నటించారు గిరిజ ముమ్మందు ఇంకా ఎం ఇంతకన్నా భారీ పాత్రలు వస్తాయని ఆశించవచ్చు కరుణ కాదు రమణ కా అన్నచోట్ల ముఖ్యంగా ఉత్తర భాగంలో ... విపూత్సవము, నింత ... గంభీరంగా నటించినా ఒక ... దృశ్యంలో మాత్రం కొద్దిగా 'అతి' కన్పిస్తుంది ఎందుచేతో! చలం కూడా పాత్రోచితంగా నటించారు సత్యనారాయణ, ఛాయాదేవి కొత్తరకం పాత్రలు చక్కగా పోషించారు వివిధ నటులలో గూడంగా ఉన్న వివిధ పాత్రపోషణాశక్తిని ప్రదర్శించుకునే అవకాశాలు కల్పించిన వాల్తావారు అభినందనీయులు హాస్యానికి అంతగా అవకాశం లేకపోయినా రేలంగి రాజబాబు ఉన్నంతలో చక్కని హాస్యాన్ని అందించారు

సాహిత్యం బిగువుగానే ఉన్నా, కొన్ని కొన్నిచోట్ల అశ్లీలతను స్ఫురింపజేసే పదాలు కొద్దిగా బాధ కలిగిస్తాయి పెండ్యాల సంగీతంలో అనుకరణ ఛాయలు కొద్ది కన్పించినా పాటలు రెండు మూడు (ఇలా ఇలా జీవితం, ప్రభోగిరిధారి గుమ్మండి ప్రజాదరణ పొందుతాయి

దర్శకత్వంలో కొత్తదనమంటూ అంతగా కన్పడకపోయినా దర్శకుడు శ్రీ అప్పారావు సిల్లెనంతవరకు బిగువుతోనే చిత్రాన్ని తీసుకొచ్చారు ఈ చిత్రంలో దెబ్బతిన్న కంటిన్యూయిటీ ఏర్పరచుకుంటూ ముందు ముందు ఇంకా మంచి చిత్రాలను తీస్తారని ఆశించేందుకు సందేహం లేదు

కొత్త నటులనంతగా ప్రోత్సహించే ధైర్యంతో ఈ రోజుల్లో పాత నటుల కొత్త నటనన్నా ఆదరిస్తే వేసినవారికి 'పరువు'—చూపినవారి 'ప్రతిష్ఠ' దక్కుతాయి ★

—నాగరాజ్,

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకటనలు మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి. వివరాలకు: ఎడ్వర్ టయిజ్ మెంట్ మేనేజర్ కి వ్రాయండి.

రాజధాని కబుర్లు

9 — వ పేజీ తరువాయి

కథేమిటో అసలే తెలీదు. అయితే నాటకాలకు ముందరగానే కథాభాగం అంతా చెప్పుకుపోవాలని కాదు దాని అర్థం. 'పరిహద్దు సమరం', 'అగ్గి గుండెలు' నాటకాల పేర్లు. ఈ అత్యవసర పరిస్థితుల్లో, ప్రజల్ని మేల్కొల్పటం, చైనావారి ఘాతుక కృత్యాలను ప్రజలకు విడమరచి చెప్పటం, ఈ రెండూ అవసరమే. వీటిని చిత్రిస్తూ ప్రదర్శించిన నాటకాలు ఎంతమంది ఎక్కువగా చూస్తే అంత మంచిదేగా! దీనికోసం ఈ టిక్కెట్ల అర్భాట మెందుకు! అన్నాడు. ఇవన్నీ సరేలే, నాటకాల విషయ మేమిటి అని అడిగాను. చిల్లర భావ నారాయణగారి 'అగ్గి గుండెలు' నాటకంలో కేవలం హిమాలయ పర్వతాల దగ్గర జరిగిన భీషణ సమరాన్ని, 'సజీవంగా' చిత్రించారు. చైనావాళ్ల కుతంత్రాలు, మనవాళ్ల ధైర్య సాహసాలు—ఇవి కూడా బాగానే ప్రదర్శింపబడ్డాయి. ఎన్ని పత్రికలు చదివినా, ఎన్ని విన్నా, చూసినదానితో సమానం కాదు కదా! పరిహద్దు సంఘర్షణల్ని అతి వాస్తవికంగా ప్రదర్శించటానికి నిజాయితీ అయిన ప్రయత్నం జరిగింది. స్టేజీమీదకే హిమాలయ పర్వతాలు తీసుకువచ్చారు. ఇలాంటి నాటకాల్ని ప్రతిచోటా ప్రదర్శిస్తే, అనుకున్న ప్రయోజనం కొంతైనా సాధించగలరనేదాంట్లో సందేహంలేదు. అదివరకు రెండు మూడు చోట్ల ప్రదర్శనలు జరిపారుట కూడా. ఇంకా చాలాచోట్ల జరుపబోతున్నారని వినికిడి. మంచిదే, అయితే ప్రభుత్వంవారు, ప్రదర్శకులకు ప్రోత్సాహం యిచ్చినట్లే, రచయితకు కూడా తగినంత పూతం ఇవ్వాలి. అప్పుడే మంచి నాటకాలు రావటానికి అవకాశం ఏర్పడుతుంది. కాని, ప్రభుత్వంవారు దుబారాగా ఎంత తగలెయ్యమన్నా తగలేస్తారు గాని, యిలాంటి విషయాల్లో మాత్రం పిసినిగొట్టుగా వ్యవహరిస్తారు. ఇదే తమాషా మరి అన్నాడు. మీరు మాత్రం చేతులు విదిల్చిందేస్తున్నారేమిటి, ఎంతసేపిట్లా? భోజనాలకు లేవండి అంటూ వచ్చింది అలివేలు. ఐ యల్ యన్. ★

న్యూఢిల్లీ లేఖ

7 వ పేజీ తరువాయి

ప్రక్క శ్రీ కౌల్‌కు 20,000 డాలర్లు ఇచ్చేందుకు జయంతి సంస్థను ఎలా అనుమతించింది?

అన్నిటికన్నా ముఖ్యమైన విషయం ఇంకోటుంది. శ్రీ కౌల్ ఇప్పుడుండబోయేది జపాన్‌లో. ఒకప్రక్క దేశంలో సీఫా పరాజయంపైన దర్యాప్తు జరుగుతూంటే శ్రీ కౌల్ టోక్యో వెళ్లేందుకు ప్రభుత్వం ఎందుకు అనుమతించింది?

వీటన్నిటికి ప్రధాని శ్రీ నెహ్రూ తమ జీవిత చరిత్రలో చెప్పుకునే చెప్పుకున్నారు. ఆయనకూడా కౌల్‌ల వంశమేట. అంటే లెఫ్టినెంట్ జనరల్ పండిట్ కౌల్‌కూడా నెహ్రూలాగే కాశ్మీరీ బ్రాహ్మణుడు. కౌల్ శాఖవాడు. అందువల్ల ప్రధాని ఉపదేశించిన ఆచార సూత్రాలు కౌల్ కుటుంబాలకు వర్తించవన్నమాట.

ఇంకో విషయం కూడా చెప్పుకోవచ్చు. కొద్దిపాటి ఆస్తి వ్యవహారాలుగల జయంతి నౌకాసంస్థ ఆదాయపు పన్ను పడనివిధంగా 20000 డాలర్ల జీతం శ్రీ కౌల్‌కు ఇస్తున్నదంటే ఆయనలో ఏదో అసాధారణమైన గొప్పతనమే కన్పించివుంటుంది! ఒకప్పుడు మన మాజీ ఆరోగ్యమంత్రి డా॥ అమృతకౌర్ ఇలాగే శ్రీయం. ఓ మత్తయ్‌తల్లి స్మృతిచిహ్నాన్ని ఏర్పాటుచేశారు. ఆ రోజుల్లో శ్రీ మత్తయ్ ప్రధానమంత్రికి అంతరంగిక కార్యదర్శిగా ఉంటుండేవారు. ఇదే విధంగా ఓ ఢిల్లీ వ్యాపారస్తుడికి స్వర్గీయ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ సోదరునిలో అసాధారణమైన పరిపాలనా- సామర్థ్యం కనిపించింది.

శ్రీ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ గవర్నర్ జనరల్ కార్యనిర్వాక మండలిలో సభ్యుడుగా వున్నంతవరకే ఆయన సోదరునిలో పైన పేర్కొన్న వగైరా వగైరా ఘనతలన్నీ కన్పించాయి! శ్రీ బాజ్‌పాయ్‌ని భారత రాయబారిగా వాషింగ్టన్‌లో నియమించిన తర్వాత ఏమి జరిగిందో తెలుసా! 'అయ్యా మీరు మీ అన్నగారి వెంబడే ఉండండి, అన్నారు. అంటే ఇంటికి పంపించేశారన్నమాట.

కేంద్ర ప్రాత ప్రాంతాలు అనగా 'సి' తరగతి రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లుకూడా చట్టం చేశారు. ఈ బిల్లు ప్రతిపాదించినప్పుడు దేశీయ వ్యవహారాల మంత్రి, ఈ రాష్ట్రాలను ప్రక్క రాష్ట్రాలతో కలిపివేసే అవకాశాన్ని, వాదాన్ని కొట్టి పారేయలేదు.. అలాంటి ప్రతిపాదన వచ్చినప్పుడు ఆయా ప్రాంత ప్రజల అభిమతాన్ననుసరించే నిర్ణయం జరుగుతుందట! అయినా అజ్మీర్ ప్రాంత ప్రజలను ఇంకా 'స్వయం నిర్ణయాధికారం,' ఇచ్చినట్లు లేదుమరి!

స్వార్థపరులనే వారిని చేర్చటం జరిగితే వాళ్ల పీడ వదిలించుకోటానికి చాలా కష్టపడాల్సి వుంటుందని శాస్త్రీజీకికూడా తెలుసు. ఢిల్లీకి ప్రజాస్వామ్య వ్యవస్థ అనే దానితోపాటు కొంతమంది స్వార్థపరులు కూడా ఉద్భవించారు. వీరంతా ఇంకా స్థానికమైన వాటికోసమే ఆందోళన చేస్తూ ఉంటారు.ఏమైనా ఢిల్లీ విషయంలో చౌధురీ బ్రహ్మప్రకాష్‌కు కాస్త అన్యాయం జరిగిందనే చెప్పాలి.

ఢిల్లీ ప్రజాస్వామ్య వ్యవస్థవల్ల లాభం పొందిన వాళ్లు చౌదరి బ్రహ్మప్రకాశ్, సుశీలానయ్యర్, డా. యుధ్‌వీర్‌సింగ్, శ్రీ అమన్, సర్దార్ గురుముఖ్ నిహాల్ సింగులు. గురుముఖ్ నిహాల్‌సింగ్ సుమారు ఐదేళ్లపాటు రాజస్థాన్ గవర్నరుగా పనిచేస్తే, డా. యుధ్‌వీర్‌సింగ్, శ్రీ అమన్‌లు ఢిల్లీ రాష్ట్రం రద్దయినప్పటినుండి, సుమారు నెలసరి వెయ్యిరూపాయల ఉద్యోగాలు చెరొకటి చేస్తున్నారు. ఇంక డాసుశీలనయ్యార్ అంటారా! ఆరోగ్యశాఖపైన అధికారంగల సహాయమంత్రిణి. ఎటుతిరిగి భారత స్వాతంత్ర్యంవల్ల ఏ లాభము లేకుండా పోయింది పాపం ఒక్క చౌధురి బ్రహ్మప్రకాశ్!

హిమాచలప్రదేశ్ విషయం ఇంకో తమాషా. సిమ్లా ప్రాంత పరిసరాలన్నిటినీ ఒక ప్రాంతంగా కలిపి ఈ రాష్ట్రాన్ని సర్దార్ పటేల్ ఏర్పాటు చేయటం, ప్రధాని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రాణప్రతిష్ఠ కల్పించటం జరిగింది. ఆ దరిమిలా వచ్చిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం మొదట ఈ రాష్ట్రాన్ని పంజాబ్‌లో కలపాలని నిర్ణయించింది. కాని ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ ఫజుల్ ఆలీ దీన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఉంచటమే ప్రధానమంత్రికి ఇష్టమని నమ్మారు. దీన్ని ప్రత్యేకరాష్ట్రంగా ఉంచితే మాస్టర్ తారాసింగ్ శిఖ్ఖిస్థాన్ కోరరుగదా అని పండిత పంత్ ఆశపడ్డారు. సరే మాస్టర్ తారాసింగ్ తమ వాదాన్ని ఒదులుకోకపోవటం తర్వాత జరిగిన వేరే విషయమనుకోండి! అయితే ఇలాంటి వేరుబాటువల్ల, ప్రధానికి ఎలాంటి తృప్తి కలిగిందనేది మాత్రం మనం వూహించుకోవాల్సిందే. ఏమైనా శ్రీ పరమార్‌కు ఏదైనా మళ్లీ 'ఛాన్సు' రాకపోదు!

ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలను దేశం అత్యవసర పరిస్థితిలో ఉన్నప్పుడు ఏర్పరచటం అనేది నిజంగా విచారించదగ్గ విషయం. ఒక ప్రక్క దేశమంతా పొదుపుకోసం సతమత మవుతుంటే ఇంకోప్రక్క కాంగ్రెస్ రాజకీయ నేతల పలసిద్ధికిగాను భారీ వ్యయాలతో ఏవేవో ఘనకార్యాలు జరుగుతున్నాయి. త్వరలోనే మన దేశంలో పంచాయితీలనే పేరిట సుమారు వో వెయ్యన్నా చిన్నచిన్న దేశాలు ఏర్పడబోతున్నాయి. అంతేకాదు. శ్రీయస్. కె. డె. పుణ్యమాని ప్రతి పంచాయతీకి ఓ రక్షణ దళం ఏర్పడబోతోంది. పంచాయతీకి ఓపిల్లకాలవా, ఒరెండు జనపడవలు ఉంటే చాలు. ఆ నౌకాదళానికి ఓ 'ఆడ్మిరల్' ఉంటాడు. హంగులలో ఉన్న ఈ పంచాయతీ ప్రభుత్వాలకు విమానదళం లేదే అన్నదే కాస్త విచారంగా వుంది. ప్రతిష్ఠగా ఏర్పడ్డ లోటును గాలిపడగల టూర్నమెంటులుపెట్టి భర్తీ చేస్తారు. ★

వదంతులను వినకండి
వదంతులను ప్రచారం చేయకండి

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4"×2", 4"×4" చిత్రాలు పత్రికలో ప్రకాశితా ఉంటాయి

కష్టించి పనిచేయండి
రక్షణకు మీ దేశం మీపైన ఆధారపడివుంది











Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



తిలకం రాజకుమారి